అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 25-1-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 24
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు వెల : 6.50

క్షేత్ర స్థాయిలో సరైన వ్యవస్థ లేదు

అన్నింటికీ మమ్మల్నే భాధ్యుల్ని చేస్తున్నారు

- ధరణి సమావేశంలో కలెక్టర్ల ఆవేదన
- మద్యంతర నివేదిక మరింత ఆలస్యం అయ్యే అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ధరణిలో ఎదురవుతున్న సమస్యలకు తమను బాధ్యుల్ని చేయడం సరికాదని కలెక్టర్లు ధరణి కమిటీ ముందు ఆవేదన వక్తం చేసినట్టు తెలిసింది. బుధవారం సచివాలయంలో సిద్దిపేట, వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లతో కమిటీ ఉదయం నుంచి సాయంత్రం వరకు సుదీర్ఘంగా సమీక్షించింది. ధరణి అందుబాటులోకి వచ్చిన తర్వాత ...5లో

పొడిగింపా.. ప్రత్యేక పాలనా?



సర్పంచుల పదవీకాలంపై ఎటూ తేల్చని రాష్ట్ర సర్కారు

- గతంలో మూడుసార్లు పొడిగింపు
- చెక్‌పవర్, కరోనా ఇబ్బందుల రీత్యా ఏడాది పొడిగించాలంటున్న సర్పంచులు

సర్పంచుల పదవీ కాలం చివరి తేదీ ఫిబ్రవరి రెండో తేదీ. సర్పంచుల పదవీ కాలం పొడిగించాలా? గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలనతో ముందుకెళ్లాలా? అనే అంశంపై ఇప్పటి వరకూ క్లారిటీ లేదు. గడువు వారం రోజులే ఉన్నా ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆదేశాలూ రాలేదని పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. గతంలో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాల్లో సర్పంచుల పదవీ కాలాన్ని పొడిగించిన సందర్భాలున్నాయనీ, తమ పాలననూ పొడిగించాలని ప్రస్తుత సర్పంచులు డిమాండ్ చేస్తున్నారు. చెక్‌పవర్, కరోనా కాలం ఇబ్బందుల రీత్యా అనేక సమస్యలు ఎదుర్కొన్నామని ప్రస్తావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటుందనే కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు.



ఎలాంటి గైడ్‌లైన్స్ రాలేదు : ఉన్నతాధికారులు..

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రస్తుత సర్పంచులు 2019 ఫిబ్రవరి రెండో తేదీన ప్రమాణస్వీకారం చేశారు. వారి ఐదేండ్ల పదవీ కాలం ఈ ఏడాది ఫిబ్రవరి రెండో తేదీతో ముగియనున్నది. వాస్తవానికి గడువులోగా సర్పంచి ఎన్నికలను నిర్వహించాలి. అసెంబ్లీ ఎన్నికలు, కొత్త ప్రభుత్వ ఏర్పాటు, ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల హడావిడి నేపథ్యంలో ప్రస్తుతం సర్పంచి ఎన్నికలకు వెళ్లేందుకు రాష్ట్ర సర్కారు సుముఖంగా లేదు. ఈ నేపథ్యంలోనే సర్పంచుల పదవీ కాలం పొడిగింపు, ప్రత్యేక అధికారుల పాలన అనే అంశాలు తెరపైకి వచ్చాయి. తాము బాధ్యతలు చేపట్టిన ఎనిమిది నెలల వరకు చెక్ పవర్ ఇవ్వలేదనీ, ఆ తర్వాత కూడా ఉపసర్పంచితో కలిపి జాయింట్ చెక్‌పవర్ ఇవ్వడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని సర్పంచులు ప్రస్తావిస్తున్నారు. కరోనా కాలంలో ఎవ్వరూ ముందుకు రాకున్నా ముందుండి గ్రామాల్లో ...13లో


ఎన్ని కేసులైనా పెట్టుకోండి...

నన్ను భయపెట్టలేరు : అసోం యాత్రలో రాహుల్



గౌహతి : తనపై ఎన్ని కేసులైనా పెట్టుకోవచ్చునని, బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ తనను భయపెట్టలేవని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారు. అసోంలోని బార్‌పేటలో ఆయన బుధవారం భారత్ జోడో న్యాయ్ యాత్రను ప్రారంభించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసులకు మధ్య మంగళవారం ఘర్షణలు చెలరేగిన నేపథ్యంలో రాహుల్, ఇతర పార్టీ నేతలపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన మండిపడుతూ కేసులతో తనను భయపెట్టలేరని అన్నారు. 'కేసుల ద్వారా నన్ను భయపెట్టవచ్చునని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఎలా అనుకుంటున్నారో నాకు తెలియదు. మరో పాతిక కేసులు పెట్టుకోండి. నేనేమీ భయపడను' అని చెప్పారు. అసోం భాష, సంస్కృతి, చరిత్రను తుడిచివేయాలని బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ అనుకుంటున్నాయని ఆరోపించారు. అసోంను నాగపూర్ నుండి నడపాలని వారు భావిస్తున్నారని, కానీ తాము అందుకు అనుమతించబోమని చెప్పారు. ప్రజల జేబులు కొల్లగొట్టడంలో బిశ్వ శర్మ అందెవేసిన చేయి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాను విద్వేషాలను రెచ్చగొడుతున్నానంటూ ముఖ్యమంత్రి చేసిన ఆరోపణను ప్రస్తావిస్తూ 'రోజుకు 24 గంటలూ ఆ పని చేస్తోంది ఆయనే. మీరు పత్రికలు, టీవీ చూస్తుంటే వాటి వెనుక ఆయనే ఉంటారు. ఆయన ఏం చెబితే అదే మీడియా మీకు చెబుతుంది. దేశంలో అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది బిశ్వ శర్మే. అసోం ముఖ్యమంత్రి రిమోట్ అమిత్ షా చేతిలో ఉంది. ఒకవేళ అమిత్ షాకు వ్యతిరేకంగా ఆయన ఏదైనా మాట్లాడితే రెండు నిమిషాలలోనే పార్టీ నుండి బయటికి గెంటేస్తారు' అని చెప్పారు. హింస, కవ్వింపు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం, పోలీసు సిబ్బందిపై ...13లో



తల ఎత్తుకొని నిలబడ్డాం

- అవినీతి రహిత రాష్ట్రమే మా లక్ష్యం : కేరళ సీఎం పినరయి విజయన్

తిరువనంతపురం : దేశంలో అవినీతి అతి తక్కువగా జరుగుతున్న రాష్ట్రంగా కేరళ నిలవడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పందించారు. ఈ రికార్డు సాధించినందుకు తాను, తన మంత్రిమండలి సహచరులు, వామపక్ష కూటమి ...13లో

ఫిబ్రవరిలో మెగా డీఎస్సీ

- మార్చిలో గ్రూప్-2
- హాజీపూర్ బాలికల కుటుంబాలకు అండగా ఉంటాం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి


వివరాలు 13లో..



ఆచి.. తూచి...

ఎంపీ అభ్యర్థుల విషయంలో బీఆర్ఎస్ వ్యూహం

- 'అసెంబ్లీ' అనుభవాలతో తొందరపాటు కూడదని నిర్ణయం
- పూర్తి స్థాయిలో చర్చించాకే అభ్యర్థుల ఖరారు
- ఎమ్మెల్సీ కవితకు ఈసారి అవకాశం లేనట్టే
- నిజామాబాద్ నుంచి సీనియర్ నేత బాజిరెడ్డికి ఛాన్స్...?





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మూణ్నెల్ల ముందే 115 మంది అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్... ఇప్పుడు లోక్‌సభ ఎలక్షన్లకు మాత్రం అలాంటి ప్రయోగాల జోలికి పోవద్దని నిర్ణయించింది. సిట్టింగులను మారిస్తే అసెంబ్లీ ఫలితాలు మరోలా ఉండేవంటూ విశ్లేషణలు, రిపోర్టులు వచ్చిన నేపథ్యంలో ఇప్పుడున్న సిట్టింగులను అలాగే ఉంచాలా..? లేక కొత్త వారిని ఖరారు చేయాలా..? అనే మీమాంసలో ఆ పార్టీ ఉన్నట్టు తెలిసింది. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో శాసనసభ ఎన్నికల్లో మాదిరిగా ఆర్భాటం, హడావుడి లేకుండా 'ఆచి.. తూచి...' వ్యవహరించాలని యోచిస్తోంది. మూడు ఎంపీ స్థానాలకు ఇప్పటికే అభ్యర్థులను ఖరారు చేసి, ప్రచారం చేసుకోవాలంటూ సూచించిన అధినేత కేసీఆర్, మిగతా వాటి విషయంలో మాత్రం 'నిదానమే ప్రధానం...' అనే సూత్రాన్ని పాటించాలని నిర్ణయించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ తమ వ్యక్తిగత పోకడలు, వ్యవహారశైలి వల్ల కేసీఆర్, కేటీఆర్‌కు అతి దగ్గరగా ఉన్న అనేక మంది యువ ఎమ్మెల్యేలు ఓటమిపాలైన సంగతి విదితమే. అందువల్ల ఎంపీ అభ్యర్థుల ఎంపికలో ...13లో

సీఎం సెక్యూరిటీలో సమూల మార్పులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సెక్యూరిటీలో సమూల మార్పులను చేస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా డిసెంబర్ ఏడో తేదీన బాధ్యతలు స్వీకరించాక కొంత కాలం పాటు ఆయనకు పాత సెక్యూరిటీని రాష్ట్ర ఇంటలిజెన్స్ సెక్యూరిటీ విభాగం అధికారులు కొనసాగించారు. భవిష్యత్తులో పాత సెక్యూరిటీ కారణంగా సమస్యలు, ఇబ్బందులు ఎదురవుతాయనే అనుమానంతో ఆయన భద్రతా విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మొదటి అడుగుగా ముఖ్యమంత్రి ప్రధాన భద్రతా అధికారి(సీఎస్‌ఓ)గా నార్కోటిక్ సెల్ విభాగం ఎస్పీ గుమ్మి చక్రవర్తిని



నియమించిన సంగతి తెలిసిందే. తాజాగా ముఖ్యమంత్రిని అనుసరించే సెక్యూరిటీ సిబ్బందిని (ఇన్‌స్పెక్టర్లు మొదలుకొని కానిస్టేబుళ్ల స్థాయి వరకు) కూడా బదిలీ చేసి వారి స్థానాల్లో కొత్తవారిని నియమించినట్టు సమాచారం. అంతేగాక, ఇంటలిజెన్స్ సెక్యూరిటీ విభాగంలో సీఎం సెక్యూరిటీని పర్యవేక్షించే మరికొందరు అధికారులను కూడా బదిలీ ...13లో

రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహం

- క్రీడాకారుల సమస్యల జాబితాను రూపొందించాలి
- అర్హతలను బట్టి ఆర్థిక సాయం
- అర్జున అవార్డు గ్రహీతలతో సీఎం రేవంత్‌రెడ్డి



వివరాలు 13లో

అక్రమాస్తులు రూ.100 కోట్లపైనే

హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ బాలకృష్ణ ఆస్తులపై ఏసీబీ మెరుపు దాడి

- తవ్వుతున్న కొద్దీ బయటపడుతున్న లక్షల రూపాయల నగదు, బంగారం, బినామీ ఆస్తులు
- నేడు కూడా కొనసాగనున్న దాడులు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో మరో భారీ అవినీతి తిమింగలం అవినీతి నిరోధక శాఖ వలకు చిక్కింది. ఒకటి కాదు..రెండు కాదు..రూ.100 కోట్లకుపైగా అక్రమాస్తులు ఏసీబీ అధికారుల దాడుల్లో ...5లో



వైద్య ఆరోగ్యశాఖపై సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి, ఇతర అధికారులు

పేదల వైద్యానికి పెద్ద పీట

ఇప్పటికే ఆరోగ్యశ్రీ సాయాన్ని పెంచాం

- వైద్య శాఖకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇస్తాం
- ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేస్తాం: వైద్యారోగ్యశాఖ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, జూనియర్ డాక్టర్లకు సరైన సమయంలో జీతాలివ్వాలి : వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్ద పీట వేస్తున్నదని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో వైద్యారోగ్య శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థలకు సంబంధించిన బడ్జెట్ అంచనాల రూపకల్పనపై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. వైద్యారోగ్యశాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆ శాఖలో చేపడుతున్న కార్యక్రమాలు, ఆ శాఖ పనితీరు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించినట్టుగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ...13లో

బట్టలిప్పి నిలబెడతాం..



రైతుభరోసా ఇవ్వనివాళ్లని ఏ చెప్పతో కొట్టాలో ప్రజలే తేల్చుకోవాలి

- కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన నిలదీస్తాం.. కొట్లాడుతాం
- కరీంనగర్ ఎంపీ ఒక్క గుడి, బడి అయినా కట్టిండా..?
- నూరు అబద్ధాలతో మోడీ ప్రధాని.. రేవంత్ సీఎం అయ్యారు
- కాంగ్రెస్‌పైనా, బీజేపీ ఎంపీపైనా కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను వదిలేది లేదు.. హామీలను అమలు చేయకపోతే నడిరోడ్డుపై బట్టలిప్పి నిలబెడుతాం. రైతుబంధు అడిగిన రైతులనే చెప్పుతో కొడతామని బెదిరిస్తున్న వాళ్లను.. రైతుభరోసా ఇవ్వకపోతే ఏ చెప్పుతో కొడతారో.. లేక ఓటుతో కొడతారో ప్రజలే తేల్చుకోవాలి. ఎప్పుడూ హిందువుల గురించి మాట్లాడే కరీంనగర్ ఎంపీ సంజయ్ ఒక్క గుడి, బడి అయినా కట్టిండా..? కనీసం ఐదు కొత్తలు కూడా తేలేదు' అంటూ కాంగ్రెస్‌పైనా, కరీంనగర్ ఎంపీ సంజయ్‌పైనా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ లోక్‌సభ పరిధిలోని బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌తో బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ...13లో

సీఎంను కలవడంలో మతలబేంటి..?

నియోజకవర్గ సమస్యల కోసమైతే పార్టీ పెద్దలకు తెలుసా

- పార్టీ మారట్లేదని ప్రకటించుకోవాల్సిన పరిస్థితి ఎందుకు
- మెదక్ టికెట్‌పై కవిత పట్టు.. అందుకే ఈ హైడ్రామానా..?
- వివాదమైన ఆ నలుగురి తీరు

బీఆర్ఎస్‌కు చెందిన ఆ నలుగురు ఎమ్మెల్యేల తీరు పార్టీలో పెద్ద వివాదానికి దారి తీసింది. పార్టీ పెద్దలకు చెప్పకుండానే ఆ నలుగురు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెల్పడం వెనకాల మతలబేంటీ అనే చర్చ మొదలైంది. తమ నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి కోసమే మర్యాద పూర్వకంగా సీఎంను కలిశామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎంత నోరు చించుకుని చెప్పినా పార్టీ మారుతున్నారనే ప్రచారాన్ని ఆపలేకపోతున్నారు. తామంతా కేసీఆర్ వెంటనే ఉంటామని స్పష్టం చేసినప్పటికీ తలెత్తిన అనుమానాలు ఇప్పట్లో సమసిపోయేలా లేవు. పార్టీలో ఇంత గందరగోళ పరిస్థితి రావడానికి ఆ నలుగురు ఎమ్మెల్యేల తీరే కారణమా..? లేక వాళ్ల వెనక ఎవరైనా ఉండి నడిపించిన హైడ్రామానా..? మెదక్ ఎంపీ టికెట్ పంచాయితీనే ఈ పరిణామాలకు దారి తీసిందా..? అసలు ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్‌లో ఏం జరుగుతుంది.!



పార్టీ మారే ప్రసక్తే లేదు..

వివరాలు 3లో

- మేం కేసీఆర్ వెంటే ఉంటాం : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకరరెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు

మెహిదీపట్నంలో స్కైవాక్

రక్షణ శాఖ భూములను అప్పగించిన కేంద్రం

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో స్పందించిన ప్రభుత్వం
- 3,380 చదరపు గజాల రక్షణ భూమిని ఇచ్చేందుకు ఒప్పందం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ మహానగరంలో మెహదీపట్నంలో స్కైవాక్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. త్వరలోనే స్కైవేను నిర్మించనున్నట్టు హెచ్ఎండీఏ ప్రకటించింది. నగరంలో పెరిగిన ట్రాఫిక్ రద్దీ కారణంగా రోడ్లపై నడిచి వెళ్లే వారి భద్రత దృష్ట్యా అక్కడ స్కైవేను నిర్మించాలనే ప్రతిపాదనలు ఎప్పటినుంచో ఉన్నాయి. రైతుబజార్ ప్రాంతంలో ఉన్న భూములను ఇచ్చేందుకు కేంద్ర రక్షణ శాఖ అంగీకరించకపోవటంతో ఇంత వరకు పీటముడి ఏర్పడింది. రక్షణ శాఖ పరిధిలోని 0.51 ఎకరాల స్థలాన్ని బదిలీ చేయాలంటూ గత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవటంతో స్కైవాక్ పనులు నిలిచిపోయాయి. దీంతో అత్యంత రద్దీ ఉండే మెహిదీపట్నం రైతుబజార్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరిగిపోయింది.

అయితే ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే నగరంలో ట్రాఫిక్ రద్దీని అధిగమించే చర్యలపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. ఈనెల ఐదో తేదీన ఢిల్లీకి వెళ్లినప్పుడు ప్రత్యేకంగా రక్షణశాఖ మంత్రిని ఆయన కలిశారు. అక్కడున్న రక్షణ శాఖ భూములను బదిలీ చేయాల్సిన అవసరాన్ని వివరించటంతో మంత్రి సానుకూలంగా స్పందించారు. అక్కడున్న రక్షణ జోన్‌కు ఇబ్బంది లేకుండా కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్పులకు అనుగుణంగా స్కైవే డిజైన్‌లో సీఎం పలు మార్పులు చేయించారు. సవరించిన కొత్త ప్రతిపాదనలను ఇటీవలే కేంద్రానికి పంపించారు. దీంతో స్కైవే నిర్మాణానికి అవసరమైన మేరకు భూములను అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం ఆమోదం తెలిపింది. మొత్తం 3,380 చదరపు గజాల స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించనుంది. బదిలీ చేసిన భూములకు బదులుగా కేంద్రం డిఫెన్స్ విభాగానికి రూ.15.15 కోట్ల విలువైన మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుంది. మరికొంత స్థలానికి పదేండ్ల పాటు లైసెన్స్ రుసుం చెల్లించాలనే నిబంధనను విధించింది. నాలుగు వారాల్లోనే ఈ భూములను అప్పగించేందుకు కేంద్ర రక్షణ శాఖ అంగీకరించింది. దీంతో మెహిదీపట్నం స్కై వాక్ పనులకున్న ప్రధాన అడ్డంకి తొలిగిపోయింది. ముంబాయి హైవేలో అత్యంత కీలకమైన రైతుబజార్ జంక్షన్‌లో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించనుంది. వీలైనంత వేగంగా ఈ స్కైవే నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

విద్యావాలంటీర్లను రెన్యూవల్ చేస్తాం

- డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఏర్పాట్లు : విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యావాలంటీర్లను వచ్చే విద్యాసంవత్సరంలో రెన్యూవల్ చేస్తామని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. మెగా డీఎస్సీ కోసం సత్వరమే చర్యలు తీసుకోవాలనీ, ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకూ విద్యావాలంటీర్లను రెన్యువల్ చేయాలంటూ టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి రియాజ్, పీసీసీ మీడియా కో-ఆర్డినేటర్ కమలాకర్, టీవీవీఎస్ వ్యవస్థాపకులు, డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మఠం శివానంద స్వామి బుధవారం హైదరాబాద్‌లో బుర్రా వెంకటేశాన్ని కలిసి విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికల్లోపు డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేయాలని కోరారు.

పర్సెంటేజ్ నిబంధనతో చాలామంది అభ్యర్థు లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, ఆ సమస్య లేకుండా నోటిఫికేషన్ ఇవ్వాలని సూచించారు. వీలైనన్ని అధిక సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ కోసం చర్యలు తీసుకుంటున్నామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. త్వరలోనే అనుబంధ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామన్నారని పేర్కొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో తొలి 3డీ రియాల్టీ గ్లాసెస్

- మోకాలి మార్పిడిలో విప్లవాత్మక టెక్నాలజీ : డాక్టర్ ఆదిత్య కపూర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలో విప్లవాత్మక టెక్నాలజీగా భావిస్తున్న 3డీ రియాల్టీ గ్లాసెస్‌ను అందుబాటులోకి తెచ్చినట్టు ఒమేగా హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ డాక్టర్ ఆదిత్య కపూర్ తెలిపారు. 60 ఏండ్ల మహిళకు విజయవంతంగా శస్త్రచికిత్స చేసి ఒక్క రోజులోనే డిశ్చార్జి చేసిన సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం సర్జరీల సమయంలో సర్జన్లు మానిటర్లను చూస్తూ సర్జరీ నిర్వహిస్తున్నారనీ, నూతన విధానంలో 3డీ గ్లాసెస్ ధరించి సర్జరీ పూర్తి చేయవచ్చని చెప్పారు. 3డీ స్మార్ట్ గ్లాసెస్‌లో పొందుపరిచిన కెమెరా ద్వారా మిల్లీమెట్రిక్ ఖచ్చితత్వంతో శస్త్రచికిత్స ప్రదేశాన్ని గుర్తించవచ్చన్నారు. ప్రత్యేక అల్గారిథంల ద్వారా సులభతరం చేసి ఇమేజ్‌లను , సర్జరీ నిర్దిష్ట మార్కర్లను గ్లాసెస్ పసిగడుతుందని తెలిపారు. క్యూఆర్ కోడ్. ద్వారా పరికరాల యొక్క 3డీ కోఆర్డినేట్లను నిశితంగా అంచనా వేయవచ్చని వివరించారు. నావిగేషన్ సమాచారంను సర్జన్ ధరించిన గ్లాసెస్‌లో ప్రదర్శిస్తారనీ, తద్వారా శస్త్రచికిత్స సులభంగా చేయవచ్చని తెలిపారు. ఈ విధానంలో అతి తక్కువ రక్తస్రావం, చిన్నగాటుతో రోగి అతి తక్కువ సమయంలో కోలుకుంటారని వివరించారు. ఈ విధానంలో చికిత్స చేయించుకున్న తొలి మహిళ ఒక్క రోజులోనే నడవగలుగుతున్నదని చెప్పారు.

పీఆర్టీయూ తెలంగాణ ఆర్థిక కార్యదర్శిగా పులి దేవేందర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిగా పులి దేవేందర్‌ను నియమించినట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశంలో ఎన్నుకున్నామని పేర్కొన్నారు. నియామక పత్రాన్ని అందజేశారు. ఈ బాధ్యతలను అప్పగించినందుకు చెన్నయ్య, బిక్షంగౌడ్‌కు దేవేందర్ ధన్యవాదాలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

పార్టీ మారే ప్రసక్తే లేదు..

- మేం కేసీఆర్ వెంటే ఉంటాం...
- మెదక్ ఎంపీ స్థానంలో పార్టీని గెలిపిస్తాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకరరెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎట్టి పరిస్థితుల్లోనూ తాము పార్టీ మారే ప్రసక్తే లేదని మెదక్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకరరెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు స్పష్టం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ వెంటే తాముంటామని వారు తెలిపారు. ఆ నలుగురూ మంగళవారం సీఎం రేవంత్‌ను కలిసిన సంగతి తెలిసిందే. రాజకీయంగా ఇది తీవ్ర చర్చనీయాంశం కావటంతో వారు బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... తన నియోజకవర్గంలో ప్రొటోకాల్ వివాదం కొనసాగుతోందని అన్నారు. ఇదే అంశంపై ఇంటిలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డిని, సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్టు తెలిపారు. ఈ క్రమంలో తాము పార్టీ మారుతున్నట్టు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారనీ, తద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమనూ, తమ పార్టీని అప్రదిష్టపాల్జేస్తున్నారని వాపోయారు. బీఆర్ఎస్ అధిష్టానానికి తమపై సంపూర్ణ విశ్వాసముందని అన్నారు. మెదక్ జిల్లా గులాబీ జెండాకు పుట్టినిల్లనీ, కేసీఆర్ సారధ్యంలో అక్కడి ఎంపీ సీటును గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. తమ మీద దుష్ప్రచారం కొనసాగించే వారిపై పరువు నష్టం దావా వేయటానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. తమకూ రాజకీయ విలువలున్నాయని అన్నారు. ప్రొటోకాల్ ఉల్లంఘనలపై ప్రభుత్వంపై పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం సీఎంను కలిస్తే తప్పేమిటని ఆమె ప్రశ్నించారు. ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించేందుకే సీఎంను కలిశామని తెలిపారు. రేవంత్ కేవలం కాంగ్రెస్‌కే ముఖ్యమంత్రి కాదుగదా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఓ ఎండ్రికాయల పార్టీ, దాంట్లో ఎవరు చేరుతారంటూ ఎద్దేవా చేశారు. ఆ పార్టీ వాళ్లే కావాలని తమపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను గతంలో ఎంపీగా ప్రధాని మోడీని కూడా కలిశాననీ, అంతమాత్రం చేత బీజేపీలో చేరినట్టా..? అని వ్యాఖ్యానించారు. తాను రాజకీయాల్లో ఉన్నన్ని రోజులు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. తమపై కొనసాగిస్తున్న దుష్ప్రచారాన్ని ఎండగడతామని హెచ్చరించారు. తన నియోజకవర్గంలో కూడా ప్రొటోకాల్ ఉల్లంఘనలు కొనసాగుతున్నాయనీ, అక్కడ మంత్రి పర్యటిస్తే కనీసం తనకు సమాచారం ఉండటం లేదని తెలిపారు. తనకు అదనపు భద్రత కూడా కావాలని అన్నారు. ఈ విషయాలన్నింటిపై మాట్లాడేందుకే సీఎంను కలిసినట్టు ఆయన వివరించారు. బీఆర్ఎస్‌ను బొందపెడతా అంటూ రేవంత్ వ్యాఖ్యానించటంపై స్పందిస్తూ... అది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ... తాను బతికున్నంత కాలం బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. మాణిక్‌రావు మాట్లాడుతూ... తన నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. ఇలాంటి చర్యలకు స్వస్తి పలకాలని చెప్పేందుకే సీఎంను కలిసినట్టు వివరించారు.

సీఎంను కలవడంలో మతలబేంటి..?

- నియోజకవర్గ సమస్యల కోసమైతే.. పార్టీ పెద్దలకు తెల్సా
- పార్టీ మారట్లేదని ప్రకటించుకోవాల్సిన పరిస్థితి ఎందుకు
- మెదక్ టికెట్‌పై కవిత పట్టు..అందుకే ఈ హైడ్రామానా..?
- వివాదమైన..ఆ నలుగురి తీరు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్‌కు చెందిన ఆ నలుగురు ఎమ్మెల్యేల తీరు పార్టీలో పెద్ద వివాదానాకి దారి తీసింది. పార్టీ పెద్దలకు చెప్పకుండానే ఆ నలుగురు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెల్పడం వెనకాల మతలబేంటీ అనే చర్చ మొదలైంది. తమ నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి కోసమే మర్యాద పూర్వకంగా సీఎంను కలిశామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎంత నోరు చించుకుని చెప్పినా పార్టీ మారుతున్నారనే ప్రచారాన్ని ఆపలేకపోతున్నారు. తామంతా కేసీఆర్ వెంటనే ఉంటామని స్పష్టం చేసినప్పటికీ తలెత్తిన అనుమానాలు ఇప్పట్లో సమసిపోయేలా లేవు. పార్టీలో ఇంత గందరగోళ పరిస్థితి రావడానికి ఆ నలుగురు ఎమ్మెల్యేల తీరే కారణమా..? లేక వాళ్ల వెనక ఎవరైనా ఉండి నడిపించిన హైడ్రామానా..? మెదక్ ఎంపీ టికెట్ పంచాయితీనే ఈ పరిణామాలకు దారి తీసిందా..? అసలు ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్‌లో ఏం జరుగుతుంది..!

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ తన పట్టు నిలుపుకుంది. రాష్ట్రంలో అధికారం కోల్పోయినప్పటికీ అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు గెలిచిన జిల్లాలో ఉమ్మడి మెదక్ జిల్లా ముందుంది. ప్రజాప్రతినిధులు, పార్టీ బలంగా ఉన్న ఉమ్మడి జిల్లాలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, మాణిక్యరావు, చింత ప్రభాకర్ ఎమ్మెల్యేలుగా గెలిచారు. మిగతా మూడు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు కొద్ది తేడాతోనే ఓటమి పాలయ్యారు. అధికారం పోయినా ఎమ్మెల్యేల సంఖ్యా బలముందిలే అని ధీమాగా ఉన్న గులాబీ శ్రేణుల్ని గెలిచిన ఆ నలుగురు ఎమ్మెల్యే తీరు గందరగోళానికి గురి చేస్తోంది. ఓటమి నుంచి కోలుకోకముందే తమ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీ మారుతున్నారనే ప్రచారం జరుగుతుండటంతో గులాబీ శిబిరంలో ఆందోళన నెలకొంది. ఏప్రిల్‌లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎంపీ నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశాలు ఇటీవలే ముగిశాయి. పార్టీ ఓటమిపై సమీక్షించడమే కాకుండా రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని కేటీఆర్.. పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇంతలోనే కేసీఆర్ సొంత జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం. పార్టీ ఎమ్మెల్యేలు చేజారిపోతారా.. అనే అనుమానాలకు తావిచ్చింది. ఇది యాదృచ్ఛికమా.. లేక మరో రకమైన ఏజెండా ఏదైనా ఉందా.. అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మెదక్ ఎంపీ టికెట్ విషయంలో కల్వకుంట్ల కుటుంబంలో ఏకాభిప్రాయం కుదరని కారణంగానే ఈ వ్యవహారాలు చోటు చేసుకొని ఉండొచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి.

వివాదమైన ఆ నలుగురి తీరు

కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతిపై విచారణ జరుపుతామని, కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా జైళ్లకు పోతారంటూ కాంగ్రెస్ మంత్రులు రోజూ ప్రకటనలు చేస్తున్నారు. ఇలాంటి సంకట పరిస్థితుల్లో ఎమ్మెల్యేలు ప్రభాకర్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి, మాణిక్యరావు సీఎం రేవంత్‌రెడ్డిని ఎలా కలుస్తారనే చర్చ ఆ పార్టీలో జరుగుతోంది. పార్టీ పెద్ద కేసీఆర్ పట్ల అంత విశ్వాసం, నమ్మకం ఉన్న ఎమ్మెల్యేలైతే మాట వరసకైనా పెద్దాయనకు చెప్పి రేవంత్‌ను కలిశారా..? పార్టీలో మరో పెద్దాయన అనుమతితోనే సీఎంను కలిశారా..? లాంటి అనుమానాలతో పాటు పార్టీ మారుతున్నారనే ప్రచారమూ సాగింది. సోషల్‌మీడియాలోనే కాదు బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ ఈ రకమైన అనుమానాలు తలెత్తాయి. ముఖ్యమైన ఎమ్మెల్యేలు ప్రత్యర్థి పార్టీకి చెందిన సీఎంను కలవడం వల్ల తప్పుడు సంకేతాలు వెళ్తాయంటూ పార్టీ అధినేత కేసీఆర్ వారిని కోప్పడినట్టు చెబుతున్నారు. దాంతో ఆ నలుగురు ఎమ్మెల్యేలు మీడియా ముందుకొచ్చి.. తాము మర్యాదపూర్వకంగానే సీఎంను కలిశామని, మరో ఉద్దేశమేమీ లేదంటూ చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఉన్నంత వరకు తాము కేసీఆర్ వెంటే నడుస్తామని ప్రకటించారు. సీఎంను కలవడం తప్పేమీ కాదని, సీఎం కూడా ప్రధానిని కలిశారని, మేమూ అలాగే నియోజకవర్గాల్లో అభివృద్ధి కోసం కలిశామని వివరణ ఇచ్చుకుంటున్నారు.

అసలు పంచాయితీ మెదక్ టికెట్..?

బీఆర్ఎస్‌లో గుమ్మనంగా జరుగుతున్న అసలు పంచాయితీ మెదక్ టికెట్ కోసమేనని తెలుస్తోంది. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను ఆరు చోట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలున్నారు. మెదక్‌లో మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచారు. ఏడు నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్లను పరిశీలిస్తే కాంగ్రెస్ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల కంటే బీఆర్ఎస్‌కు 2 లక్షల ఓట్లు ఎక్కువ వచ్చాయి. అంటే బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ ఉంది. దాంతో మెదక్ ఎంపీ టికెట్ కోసం ఆ పార్టీలో డిమాండ్ పెరిగింది. ఇప్పటికే చాలా మంది టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. వంటేరు ప్రతాపరెడ్డి, గాలి అనిల్‌కుమార్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డితో పాటు తెలంగాణ ఉద్యమకారులు ఆర్. సత్యనారాయణ, జీరయ్య యాదవ్ ఎంపీ టికెట్ కోరుతున్నారు. వీరందరి పేర్లను పక్కన పెట్టి ఎమ్మెల్సీ కవిత మెదక్ టికెట్ కావాలని పట్టుపడుతున్నట్టు తెలుస్తోంది. కవితకు టికెట్ ఇవ్వడమనేది జిల్లాలోని ఒక ముఖ్యనేత ఇష్టపడట్లేదనే చర్చనడుస్తోంది. అందుకే పార్టీలో ఓ హైడ్రామా నడుపుతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఆ నేత అండతోనే వారు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఉంటారని బీఆర్ఎస్ శ్రేణుల్లో చర్చ నడుస్తోంది. ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చినా మెదక్ ఎంపీ టికెట్ వివాదం ఇంతటితో చల్లారుతుందా..? లేక మరింత ముదిరి ఆ పార్టీలో పెను తుఫాన్‌కు దారి తీస్తుందా చూడాలి.

మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

వ్యవసాయ, పర్యాటక, సాఫ్ట్‌వేర్ రంగాలతో ఎస్‌హెచ్‌జీలను అనుసంధానం చేయాలి

- రోగుల సహాయకులకు భోజనం, వసతి కల్పించాలి
- పిల్లలతో యాచించే వారిని గుర్తించి నిరోధించాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వ్యవసాయ ఆధారిత కుటీర పరిశ్రమల ఏర్పాటు, పర్యాటక, సాఫ్ట్‌వేర్ రంగాలతో స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జీ)ను అనుసంధానం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తద్వారా మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలకు సంబంధించిన బడ్జెట్ అంచనాల రూపకల్పనపై ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 4,37,899 స్వయం సహాయక బృందాల్లో ఉన్న 46,68,284 మహిళా సభ్యుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించాలనీ, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని కోరారు. మహిళా సంఘాలకు అందించే రుణాలతో గ్రామీణ, వ్యవసాయరంగ ఆధారిత వాణిజ్యం చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేయించాలని వివరించారు. ప్రస్తుత మార్కెట్‌లో ఆర్గానిక్ పంటల ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్నందున, ఎస్‌హెచ్‌జీలను ఆర్గానిక్ ఫార్మింగ్‌వైపు మళ్లించాలని సూచించారు. రాష్ట్రంలోని పలు గ్రామాల్లో గతంలోనే పటిష్టమైన మంచినీటి సరఫరా కల్పనకు పైప్‌లైన్లు, నీటి వనరులున్నప్పటికీ వాటిని మూసేసి దూరం నుంచి భగీరథ పేరుతో పైప్‌లైన్లు వేశారని చెప్పారు. ఏ గ్రామంలోనైనా నీటి సరఫరా ఆగిపోతే, వాటిని నియమిత కాలంలో పునరుద్ధరించడానికి టైం లైన్లను పెట్టుకోవాలని కోరారు.

చిన్న పిల్లలు రాష్ట్ర సంపద

చిన్న పిల్లలు రాష్ట్ర సంపదలా భావించాలనీ, నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద పిల్లలను చూపిస్తూ యాచించే వారిని గుర్తించి తగు చర్యలు చేపట్టాలని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ, పోలీస్, మహిళ, శిశు సంక్షేమ శాఖలు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పదో తరగతి తర్వాత విద్యకు దూరమవుతున్న బాలికలను గుర్తించి వారు భవిష్యత్తులో స్థిరపడేలా వివిధ రంగాల్లో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. జంట నగరాల్లోని ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగుల సహాయకులు, ముఖ్యంగా మహిళలకు కావాల్సిన షెల్టర్లు, ఆహారం అందించేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లోని పిల్లల్లో పోషకాహార లోపం అధికంగా ఉన్నాయన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఆదిలాబాద్ జిల్లాతో సహా, ఏజెన్సీ ప్రాంతాలు, అచ్చంపేటలో గిరిజన బాలబాలికల్లో ఎక్కువగా ఈ సమస్య ఉందన్నారు. దీని నివారణకు వైద్య, ఆరోగ్య శాఖతో కలిసి మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలని సూచించారు. శిశు కేంద్రాల్లో ఉన్న విద్యార్థులను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వంటి పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి : సీతక్క

రానున్న వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలకు గతంలోకన్నా అధిక నిధులను కేటాయించాలని ఉపముఖ్యమంత్రిని ఆమె కోరారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, రాష్ట్ర ఆర్థిక శాఖ కమిషన్ కార్యదర్శి స్మితా సబర్వాల్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి హరిత, ఉప ముఖ్యమంత్రి కార్యదర్శి కృష్ణభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్ఎస్ఎమ్ఈలకు చేయూత

- ఇండస్ట్రియల్ క్లస్టర్లను పెంచుతాం
- యువ పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం
- సంపద సృష్టించే రంగాల్లో అందరిని భాగస్వాములు చేస్తాం : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సూక్ష్మ, మధ్య, చిన్నతరహా పరిశ్రమల (ఎమ్ఎస్ఎమ్ఈ) ప్రోత్సాహానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజెస్ డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ ఆధ్వర్యంలో బుధవారం టూరిజం ప్లాజాలో ఏర్పాటుచేసిన ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. అనంతరం భట్టి మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థలకు ఊతమిచ్చేలా ఉత్పత్తి రంగమైన వ్యవసాయం నుంచి మొదలుకొని పారిశ్రామిక రంగం వరకు గత ప్రభుత్వాలు ప్రణాళికలు రచించాయని గుర్తు చేశారు. నాడు వేసిన బలమైన పునాదులపై నేడు దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తున్నదని చెప్పారు. ఉత్పత్తి రంగం, పంచవర్ష ప్రణాళికలు, మిశ్రమ ఆర్థిక వ్యవస్థలే సువిశాలమైన భారతదేశ ఆర్థిక పురోగతిలో కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఆర్థిక సరళీకరణ, ప్రపంచీకరణ నేపథ్యంలో దేశంలోకి అడుగుపెట్టిన బహుళ జాతి సంస్థలు చిన్న తరహా పరిశ్రమలను మింగేశాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంపద మొత్తం ఒకేచోట పోగవ్వడం ప్రజాస్వామ్యానికి, సమాజానికి మంచిది కాదని తెలిపారు. ఉద్యోగ, ఉపాధి కల్పన, సమానత్వం, సామాజిక న్యాయం, వృద్ధిరేటు పెరగడానికి ఈ రంగంలో విరివిగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మల్టీ నేషనల్ కంపెనీల వల్ల సామాజిక న్యాయం, సమానత్వం, ఉద్యోగ-ఉపాధి కల్పన భూతద్దం పెట్టి వెతికినా కనిపించవన్నారు. ఈ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఇండస్ట్రియల్ క్లస్టర్లను పెంచడంతో పాటు, ప్రభుత్వ పరంగా పారిశ్రామికవేత్తలకు ఆర్థికంగా, మేథోపరంగా సహకారం అందిస్తామ ని హామీ ఇచ్చారు. సంపద సృష్టించే రంగాల్లో అందరిని భాగస్వాములు చేయడంతోనే సమసమాజ స్థాపన జరుగుతుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ యువ పారిశ్రామికవేత్తలకు, ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు మరిన్ని రాయితీలు, అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డెవలప్ మెంట్ కమిషనర్ డి. చంద్రశేఖర్, ఎఫ్ఈటి ఎస్ఐఏ అధ్యక్షులు ఎ. భాస్కర్‌రెడ్డి, పార్థసారథి పాల్గొన్నారు.

బీజేపీ పుట్టిన తర్వాత దేవుడు పుట్టాడా?

- టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'దేవుడు పుట్టిన తర్వాత బీజేపీ పుట్టిందా? బీజేపీ పుట్టిన తర్వాత దేవుడు పుట్టాడా? మీరు చెప్పితినే మొక్కాలా? దాన్ని కూడా ఆదేశిస్తారా?' అంటూ టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి బీజేపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీజేపీ పుట్టి 40 ఏండ్లు అయిందనీ, రామాయణం పుట్టి నాలుగు యుగాలైందని గుర్తు చేశారు. ఇన్నాళ్లూ బతుకమ్మ లేదన్నట్టు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బతుకమ్మ పేరుతో సినిమా చూపించారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు రామాలయం పేరుతో మోడీ సినిమా చూపిస్తున్నారని విమర్శించారు. ఇవన్నీ కొద్దీ రోజులే ఉంటాయని హెచ్చరించారు. బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉంటుందనుకోవడం మోడీ భ్రమ అన్నారు. బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ త్యాగాన్ని గుర్తించని బీజేపీ నేతలు కాంగ్రెస్ నేతల త్యాగాన్ని గుర్తిస్తుందా? అని ప్రశ్నించారు. అస్సాంలో రాహుల్ గాంధీని అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. అస్సాం ప్రభుత్వమే కావాలంటూ అక్కడ లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టిస్తుందని ఆరోపించారు. అస్సాం సీఎం అనుమతి అవసరమా?మోడీ మెప్పు కోసం అస్సాం సీఎం ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఓసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2024 సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని ఆయన కార్యాలయంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు రామకృష్ణారెడ్డి, షేక్ ఇమ్రాన్, నవీన్‌రెడ్డి, హరీష్, వెంకన్న, సర్వోత్తం తదితరులు పాల్గొన్నారు.

పేట్రేగిన మతోన్మాదులు

ఐదు రాష్ట్రాల్లో హింసాత్మక ఘటనలు

ప్రాణ ప్రతిష్ట తర్వాత అల్లరి మూకల విధ్వంసకాండ

న్యూఢిల్లీ : దుండగులు మతపరమైన నినాదాలు కూడా చేశారని, మసీదులోని వారిని బెదిరించారని జహీరుద్దీన్ చెప్పారు. వారు ఇతర మతాలకు వ్యతిరేకంగా అభ్యంతరకరమైన భాషను ఉపయోగించారని అన్నారు. నగరంలో నెలకొన్న ప్రశాంత వాతావరణాన్ని కలుషితం చేసే ఉద్దేశంతోనే దుండగులు ఈ చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. కాగా మసీదులో బీభత్సం సృష్టించిన వారిపై ఐపీసీలోని 147, 148, 452, 505 (2) సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇప్పటి వరకూ 11 మందిని అరెస్ట్ చేశామని, మిగిలిన వారి కోసం గాలింపు జరుగుతోందని ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. విచారణ కొనసాగుతోందని, అరెస్టయిన వారికి ఏ సంస్థతోనూ సంబంధం లేదని ఆయన చెప్పారు. ఆగ్రాలోని దివాన్‌జీ బేగం సమాధి, మసీదు... ఈ రెండూ పురావస్తు శాఖ స్మారక కట్టడాల జాబితాలో ఉన్నాయి. ఈ మసీదును 1677లో నిర్మించారు. అయితే ఇప్పుడు అక్కడ దివాజ్‌జీ బేగం సమాధి ఆనవాళ్లు కన్పించడం లేదు. పునాది గోడ మాత్రమే ఉంది. బీహార్‌లోని దర్భాంగా జిల్లా ఖిర్మా గ్రామంలో ముస్లింలకు సంబంధించిన స్మశానవాటికలోకి అల్లరిమూకలు ప్రవేశించి దానికి నిప్పంటించారు. ఢిల్లీలోని జైత్‌పూర్ ప్రాంతంలో దుండగులు అభ్యంతరకరమైన నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ముస్లింలు నివసించే కాలనీలో విధ్వంసం సృష్టించారు. పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని చక్కదిద్దారు. అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట జరగడానికి ఒక రోజు ముందు మధ్యప్రదేశ్‌లోని జబువా జిల్లాలో కొందరు వ్యక్తులు ఓ చర్చి పైకి ఎక్కి కాషాయ జెండాను ఎగరేశారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. మధ్యాహ్న ప్రార్థనల అనంతరం పాతిక మంది వ్యక్తులు హఠాత్తుగా చర్చిలోకి ప్రవేశించి బిగ్గరగా నినాదాలు చేశారు. అనంతరం పైకి ఎక్కి కాషాయ పతాకాన్ని ఎగరేశారు. అయితే ఈ ఘటనకు సంబంధించి ఇప్పటి వరకూ ఎఫ్‌ఐఆర్ నమోదు చేయలేదు.

ముంబయిలోని మిరా రోడ్డులో జరిగిన హింసాకాండలో ఇప్పటి వరకూ 13 మందిని అరెస్ట్ చేశారు. మిరా రోడ్డు, పాన్వెల్, నాగపూర్ సహా మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో మతపరమైన ఘటనలు జరిగాయని వార్తలు అందాయి. అల్లరిమూకలు వీధుల్లో తిరుగుతూ నినాదాలు చేయడం, పోస్టర్లను చించేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. గుజరాత్‌లోని మెహసానా జిల్లాలో నిర్వహించిన శోభాయాత్ర ర్యాలీ హింసకు దారితీసింది. ర్యాలీలో పాల్గొన్న వారు రాళ్లు రువ్వారు. చెవులు చిల్లులు పడేలా డీజే సంగీతం వినిపిస్తూ, బాణసంచా కాల్చారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు కనీసం మూడు రౌండ్ల కాల్పులు జరిపారు.

అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట జరిగిన రోజు సాయంత్రం మహారాష్ట్రలోని మిరా రోడ్డులో హింసాత్మక ఘటనలు జరిగాయి. నయా నగర్, భయందర్‌లో కూడా హింస చెలరేగినట్లు వార్తలు వచ్చాయి. ఘర్షణలు జరిగే అవకాశం ఉండడంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఉగ్రవాద నిరోధక దళానికి చెందిన కమాండోలను మోహరించారు. ఈ నెల 21, 22 తేదీల్లో పాన్వెల్‌లో కూడా కొన్ని ఘటనలు చోటుచేసుకున్నాయి. ముంబయిలో హిందూత్వ గ్రూపులు నిర్వహించిన ఓ ర్యాలీలో ముస్లిం వ్యక్తి చేత బలవంతంగా జై శ్రీరామ్ అనిపించారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అయింది.

తెలంగాణలోని నల్గొండ జిల్లాలో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ సంస్థలకు చెందిన 200-250 మంది ఓ మసీదు పక్కనే ఉన్న బహిరంగ ప్రదేశంలో గుమిగూడారు. అక్కడ హనుమాన్ దేవాలయాన్ని నిర్మించాలని డిమాండ్ చేస్తూ పూజలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసు అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపుచేశారు. హత్నూర్ మండలంలోని దౌలతాబాద్ నుండి ర్యాలీ తీసిన హిందూత్వ వాదులు ఓ ముస్లిం వ్యాపారి దుకాణానికి నిప్పు పెట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆగ్రా మసీదుపై కాషాయ జెండాలు

అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి చేసిన వెంటనే ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో మతోన్మాదులు వీరంగం సృష్టించారు. శోభాయాత్ర నిర్వహిస్తూ మొఘలుల కాలం నాటి పురాతన మసీదుపై కాషాయ జెండాలు ఎగరేసి నినాదాలు చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటి వరకూ తాజ్‌గంజ్ పోలీసులు 11 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సాయంత్రం మూడున్నర గంటల ప్రాంతంలో 1,000-1,500 మంది వ్యక్తులు లాఠీలు, కర్రలు పట్టుకొని బలవంతంగా మసీదులోకి ప్రవేశించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో దివాన్‌జీ కీ బేగం షాహీ మసీదు సంరక్షకుడు జహీరుద్దీన్ తెలిపారు. వారంతా మసీదులో గందరగోళం సృష్టించారని, మినార్లు, గోడల పైన, మసీదు ప్రాంగణంలో కాషాయ జెండాలు ఎగరేశారని ఆయన వివరించారు.



అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట జరిగిన తర్వాత మహారాష్ట్ర, తెలంగాణ, బీహార్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాల్లో మతపరమైన ఘటనలు చోటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల అల్లరిమూకలు చెలరేగిపోయి భయోత్పాతాన్ని సృష్టించారు. హింసకు తెగబడ్డారు. మతోన్మాదులు రెచ్చిపోయి మైనారిటీలను భయభ్రాంతులకు గురిచేశారు. అయోధ్యలో కార్యక్రమం ముగిసిన తర్వాత వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ సంస్థలకు అనుబంధంగా ఉన్న గ్రూపులు విజయగర్వంతో పెట్రేగిపోయాయి. దీంతో అనేక ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మైనారిటీలు బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు.

బీఆర్ఎస్ సోషల్ వారియర్స్..

- సామాజిక మాధ్యమాలపై గులాబీ పార్టీ గురి...
- పార్లమెంటు నియోజకవర్గాల వారీగా బృందాల ఏర్పాటు
- కరీంనగర్ నుంచి ప్రారంభమైన సమావేశాలు
- లోక్‌సభ ఎన్నికల్లో సోషల్ మీడియాను విరివిగా వాడేందుకు వ్యూహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'సోషల్ మీడియాలో మాపై జరిగిన దుష్ప్రచారాన్ని అదే సోషల్ మీడియా వేదికగా తిప్పికొట్టలేకపోయాం. గత పదేండ్లుగా మేం చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకోవటంలో వెనుకబడిపోయాం. ఇదే మాకు తీరని నష్టాన్ని చేకూర్చింది...' ఇటీవల నిర్వహించిన పార్లమెంటు సన్నాహక సమావేశాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదనగా చెప్పిన అంశాలివి. 'కేసీఆర్ రాష్ట్రంలో 32 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారు. అలాగాకుండా 32 యూట్యూబ్ ఛానళ్లను ఏర్పాటు చేసి ఉంటే మేం గెలిచేవాళ్లం...' ఇది కూడా ఆయన చేసిన కామెంటే. దీన్నిబట్టి అసెంబ్లీ ఎన్నికల్లో సోషల్ మీడియా వల్ల బీఆర్ఎస్ ఎంతగా నష్టపోయిందో విదితమవుతున్నది. ఈ విషయాన్ని గుర్తించిన ఆ పార్టీ...రానున్న లోక్‌సభ ఎన్నికల్లో సామాజిక మాధ్యమాలను సాధ్యమైనంత ఎక్కువగా వాడుకోవాలని నిర్ణయించింది. ఇందుకోసం సంబంధిత టీమ్‌లను ఏర్పాటు చేసి, రంగంలోకి దింపాలని అధినేత కేసీఆర్ ఆదేశించారు. ఇందుకోసం ఇప్పటికే కార్యచరణ రూపొందించారు. తొలుత బుధవారం కరీంనగర్ పార్లమెంటు పరిధిలో కేటీఆర్ ఈ బృందాలతో భేటీ అయ్యారు. ఎంపీ ఎలక్షన్లలో 'సోషల్ మీడియా' వేదికగా అనుసరించాల్సిన వ్యూహాన్ని ఖరారు చేశారు. అందుకనుగుణంగా పని చేయాలంటూ ఆయా బృంద సభ్యులకు ఆయన దిశా నిర్దేశం చేశారు.ముఖ్యంగా అధికార కాంగ్రెస్, బీజేపీ... బీఆర్ఎస్‌పై చేస్తున్న విమర్శలను ఏ విధంగా తిప్పికొట్టాలి..? అందుకోసం ఎలాంటి రకమైన పోస్టులను తయారు చేయాలి...? వాటిలో వేటిని ఎప్పుడెప్పుడు పోస్టు చేయాలి..? ఒకే అంశాన్ని ఎన్ని రకాలుగా పోస్టు చేయాలనే అంశాలపై బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధులు లోతైన కసరత్తు చేస్తున్నారు. వాటిని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ ఉన్న సభ్యులకు వారు వివరించనున్నారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల సమయంలో సోషల్ మీడియాను వాడుకోవటంలో జరిగిన లోటుపాట్లు, లోపాలను పునరావృతం కాకుండా చూడాలంటూ వారు సూచించారు. కిందిస్థాయి కార్యకర్తల్లో సోషల్ మీడియాలో చురుగ్గా ఉన్న వారిని గుర్తించి, వారికి ప్రత్యేక శిక్షణనిచ్చి, బృందాలుగా ఏర్పాటు చేశారు. వారికి లోక్‌సభ ఎన్నికల్లో 'సోషల్ మీడియా' బాధ్యతను అప్పగించనున్నారు.

ఆ ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చే నాటికే కాంగ్రెస్, బీజేపీపై వదలాల్సిన పోస్టులు, కంటెంట్‌ను సిద్ధం చేయాలని బీఆర్ఎస్ అధిష్టానం సోషల్ మీడియాను టీమ్‌లను ఆదేశించింది. గత పదేండ్ల తమ పరిపాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమంతోపాటు కేంద్రంలోని బీజేపీ పదేండ్ల వైఫల్యాలు, ఇక్కడి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, వాటి అమలుకు కావాల్సిన నిధులు, ఎన్నికల కోడ్‌ను బూచిగా చూపి వాటిని ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నించేందుకు ఉన్న అవకాశాలు, శ్వేతపత్రాలు, మేడిగడ్డ తదితరాంశాలపై ఫోకస్ చేసే విధంగా పోస్టులు, వీడియోలు, కంటెంట్‌కు ఈసారి పెద్దపీట వేయాలని, సోషల్ మీడియా వేదికగా వాటిని విస్తృత ప్రచారం చేయాలని సూచించింది. వీటన్నింటినీ ప్రజలకు సులభంగా అర్థమయ్యే యాస, భాషలతో రూపొందించాలని కేసీఆర్ ఆదేశించినట్టు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

సంపాదకీయం

భూసమస్యలు



భూమితో మానవుడికున్న అవినాభావ సంబంధం ఈనాటిది కాదు. తెలంగాణ సాయుధ పోరాటానికి మూలమే భూమి. రైతులు, భూయజమానులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పాత బీఆర్ఎస్ సర్కార్ 'ధరణి' పోర్టల్‌ను తీసుకొచ్చింది. దీనితో కొన్ని పరిష్కారమైనా, ఆవెంటే కొత్తవీ పుట్టుకొచ్చాయి. అందుకే ధరణిని రద్దుచేస్తామని ఎన్నికల్లోనే కాంగ్రెస్ ప్రకటించింది. ఆమేరకే రాజకీయ, రైతు ప్రతినిధులు, రెవెన్యూతో పాటు మాజీ ఐఏఎస్ అధికారులతో నియమించిన ప్రత్యేక కమిటీ కసరత్తుకు శ్రీకారం చుట్టింది. కొత్తకొత్త సంస్కరణలు ఎన్ని తెచ్చినా, గత పాలకపార్టీలు సంపూర్ణ విజయాన్ని సాధించలేక పోయాయి. సామాన్య రైతులు, భూయజమానుల కష్టాలు తీరలేదు. నష్టాలకు తెరపడలేదు.

కాంగ్రెస్ సర్కారు ధరణిని రద్దుచేసి 'భూమాత' పోర్టల్ ద్వారా మౌళిక ఇబ్బందులకు చరమగీతం పాడతానంటుంటే, బీఆర్ఎస్ మాత్రం పేరు మార్చడం మినహా కాంగ్రెస్ మరేమీ చేయ లేదని రాజకీయ వేడిని రగిలిస్తున్నది. విధానాలు ఎలా ఉన్నా, భూయజ మానులు, రైతుల కోణంలోనే ఆలోచించి నూతన సంస్కరణలు తేవడం రేవంత్ సర్కారు ప్రథమ కర్తవ్యం కావాలి. గతంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ పరిధిలోనే అన్నీ దస్తావేజులు జరిగేవి. ధరణి రాకతో ప్లాట్లు, ఫ్లాట్లు, ఇండ్లు, ఇతరాలకు స్టాంపుల శాఖ, వ్యవసాయ భూములను తహసీల్దార్ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. అది కాగానే దస్తావేజు ఇచ్చేస్తున్నారు. ముటేషన్ సైతం ఆవెంటనే జరిగిపోతున్నది. వారం, పది రోజుల్లో పాసుబుక్కు వస్తున్నది. దీనిమూలంగా రైతుబంధు, ఇతర పథకాలు, రాయి తీలు అర్హులకు అందుతున్నాయి. కాగా కొందరికి రావడం లేదు. ఇదొక పార్శ్వం. మరో కోణమూ ఉంది. ధరణిలో చోటుచేసుకున్న తప్పులతో నష్టాలు సైతం తీవ్రంగానే ఉండటం గమనార్హం. రాష్ట్రంలో భూసమస్యలు లేని గ్రామాలే లేవు. రియల్ ఎస్టేట్ ఊపం దుకున్న తరుణంలో ఇవి మరింత పెరిగాయి. పోలీస్‌స్టేషన్లు, తహసీల్దార్లు, కలెక్టరేట్లు, సీసీఎల్ఏ, కోర్టుల్లో కుప్పలు, తెప్పలుగా కేసులు నమోదవ ుతుండటం ఎవరికి తెలియనిది. ఇవి శాంతిభద్రతలకు సవాల్‌గా నిలుస్తున్న మాట నిజం కాదా? ధరణి లోపాలను అడ్డం పెట్టుకుని రియాల్టీ ఏజెంట్లు, భూస్వామ ులు అధికారులతో కుమ్మక్కయి నానాగడ్డికరుస్తున్న తీరు జుగుప్సాకరం.

చిన్న, చిన్న తప్పుల సవరణకు రాష్ట్రస్థాయి దాకా వెళ్లాల్సిన పరిస్థితే ధరణికి పెద్ద మైనస్. ఇది హక్కులను ప్రశ్నార్థకం చేస్తున్న తీరు ఆందోళనకరం. పొరపాటున ఒకరి భూమి మరోకరి పేర నమోదైతే, ఆ పాసుబుక్కును రద్దుచేసే అధికారం ఏ అధికారికి లేకపోవడం విచిత్రం. బాధితుడు కోర్టుగడప తొక్కకపోతే ఆ భూమిపై ఆశలు వదులుకోవాల్సిందే. ఇలాంటి తప్పిదాలపై తక్షణ చర్యలు తీసుకోకపోతే కొత్త సర్కారుపై సంబంధీకులకు విశ్వాసం పాదుకోదు. పాసుపుస్తకాల చట్టం-1971లోని సెక్షన్ 26ను మార్పుచేస్తూ 2020 సెప్టెంబరు తొమ్మిదిన అసెంబ్లీ ద్వారా ధరణి చట్టమైంది. ఒక్క సవరణతో సాదాబైనామా సమస్యను కొలిక్కి తేవచ్చని నిపుణుల సలహా. ఈతరహా దరఖాస్తులు సర్కారులో 9.5లక్షలు పెండింగ్‌లో ఉండటమే బాధితుల ఆగ్రహానికి సాక్ష్యం. డిజిటల్ సంతకాల కోసం 1.8 లక్షల ఎకరాలకు చెందిన ఫైళ్లు, అలాగే సాంకేతికా ంశాలతో 2.31 లక్షల వినతులూ ఇంకా మూలనే ఉన్నాయి. రెవెన్యూ రికార్డుల సవరణలో సర్కారు చేసిన తప్పులకు తామెందుకు రుసుం చెల్లించాలని రైతులు, భూ యజమానులు ప్రశ్నించడం తప్పెలా అవుతుంది ? వాటి సవరణకు బీఆర్ఎస్ సర్కారు వేసిన కమిషన్, ఎందుకూ గొరకాలేదు. ఆదాయం కోసం వారసత్వ ఆస్తులకు రిజిస్ట్రేషన్, ముటేషన్ ఫీజులు ధరణితో తెచ్చి చిచ్చుపెట్టారు.దీన్ని రద్దుచేయాలనే డిమాండ్ న్యాయమైందే.

స్వాతంత్ర్యానికి మునుపు 1940లో రాష్ట్రంలో భూసర్వే జరిగింది. మళ్లీ ఆ ఊసే లేదు. అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా సర్వే చేస్తే భూ సమస్యలు శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించవచ్చనే భూ, వ్యవసాయ నిపుణుల సూచన లను రేవంత్ సర్కారు నియ మించిన ప్రత్యేక కమిటీ పరిగణనలోకి తీసుకోవాలి. కోనేరు రంగా రావు కమిటీ సిఫారసులను అమలుచేస్తే ప్రభుత్వ, సీలింగ్, బంజరు భూములను పేదలకు పంచే అవకాశమూ దొరుకుతుంది. అదీ చేయాలి. రాజకీయ పక్షాలను సంప్రదిస్తామన్న మాటనూ నిలబెట్టుకోవాలి. కౌలు రైతులకు కొత్తపోర్టల్‌లో అవకాశముండాలి. లోపాలన్నింటిని సవరించి సరి కొత్తగా తెచ్చే భూమాత పోర్టల్‌కు అప్పుడే సార్థకత. ప్రజలకూ మేలు.

స్వాతంత్ర్యానికి మునుపు 1940లో రాష్ట్రంలో భూసర్వే జరిగింది. మళ్లీ ఆ ఊసే లేదు. అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా సర్వే చేస్తే భూ సమస్యలు శాశ్వత ప్రాతిపదికన పరిష్కరిం చవచ్చునే భూ, వ్యవసాయ నిపుణుల సూచన లను రేవంత్ సర్కారు నియమించిన ప్రత్యేక కమిటీ పరిగణనలోకి తీసుకోవాలి. కోనేరు రంగా రావు కమిటీ సిఫారసులను అమలుచేస్తే ప్రభుత్వ, సీలింగ్, బంజరు భూములను పేదలకు పంచే అవకాశమూ దొరుకుతుంది. అదీ చేయాలి. రాజ కీయ పక్షాలను సంప్రదిస్తామన్న మాటనూ నిలబెట్టుకోవాలి.

కనీవినీ ఎరుగని అసమానతల ప్రపంచం!



ఎం కోటేశ్వరరావు
8331013288

"ఇక్కడ తిరుగులేని ఆర్థిక వాస్తవం ఉంది. దాన్ని మనం తప్పనిసరిగా ఎదుర్కోవాల్సిందే. ఇంత ఆదాయ, సంపద అసమానతను, సంపదల కేంద్రీకణను చరిత్ర చూడలేదు " అమెరికా డెమొక్రటిక్ సోషలిస్టు బెర్నీ శాండర్స్ ఆక్స్‌ఫామ్ 2024 అసమానతల నివేదికకు రాసిన ముందుమాటలో చెప్పిన మాటలివి. దవోస్ ప్రపంచ ఆర్థికవేదిక 54వ వార్షిక సమావేశాల సందర్భంగా దీన్ని విడుదల చేశారు. దీనిలో పేర్కొన్న వివరాలు కొందరికి నమ్మశక్యం కానంతగా ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. అమెరికా సమాజంలో దిగువన ఉన్న సగంమంది కంటే ముగ్గురు ఎక్కువ సంపదలను కలిగి ఉన్నారు. అరవైశాతం మంది కార్మికులు చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం కారణంగా కార్మికుల ఉత్పాదకత భారీఎత్తున పెరిగినప్పటికీ యాభై ఏండ్ల నాటి కంటే అమెరికా కార్మికుల సగటు వేతనాలు నేడు తక్కువగా ఉన్నాయని శాండర్స్ పేర్కొన్నాడు. ఆక్స్‌ఫామ్ చెప్పినట్లు ఇది ఒక్క అమెరికా సమస్య మాత్రమే కాదు అన్నాడు. 2020 తరువాత ఐదు వందల కోట్ల మంది జనం పేదలుగా మారితే ఐదుగురు కుబేరుల సంపద రెండు రెట్లు పెరిగింది. ఇది ప్రపంచానికి చెడువార్త అన్నాడు. రాబడి, సంపదల అసమానతల తీవ్రతకు ఒక మచ్చుతునక అమెజాన్ సంస్థ అధిపతి జెఫ్ బెజోస్ ఉదంతం. అతగాడు ప్రపంచ కుబేరుల్లో ఒకడు. సంపద విలువ 167.4 బిలియన్ డాలర్లు.దీనిలో 2020 తరువాత పెరిగిన మొత్తమే 32.7బి.డాలర్లు ఉంది.అందుకే దాన్ని ఏం చేయాలో తోచక 550 కోట్ల డాలర్లు ఖర్చుచేసి తన కంపెనీ తయారు చేసిన రాకెట్లో ఆకాశపు అంచులదాకా వెళ్లి వచ్చాడు. ఆహా ఎంత అదృష్టం అనుకున్నాం తప్ప ఆ సొమ్ముతో ఎంతోమంది పేదలకు విద్య,

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) జరిపిన పరిశోధనలో కార్పొరేట్ శక్తుల గుత్తాధిపత్యం పెరగటం వలన అమెరికాలోని వస్తు ఉత్పాదక రంగంలో 76శాతం మంది కార్మికుల ఆదాయాలు తగ్గాయని తేలింది. ఈ సంస్థలు, కార్మికుల వేతనాలనే కాదు మార్కెట్లను అదుపు చేస్తాయి. అవసరమైన వస్తువులు, సేవలను అందుబాటులో లేకుండా చేస్తాయి. నవకల్పనలు, కొత్త సంస్థలను ఎదగనివ్వకుండా చూస్తాయి. తమ లాభాల కోసం ప్రభుత్వ సేవలను ప్రయివేటీకరించేట్లు చూస్తాయి. తమ లాభాలకు ముప్పురాకుండా ధరలను కూడా పెంచుతాయి. వీటికి ప్రభుత్వాలు ఎల్లవేళలా మద్దతు ఇస్తాయి. అందుకే కొన్ని కార్పొరేట్లు దేశాల జిడిపి కంటే ఎక్కువ సంపదలను కలిగి ఉన్నాయి.

వైద్య సౌకర్యాలు కల్పించవచ్చని ఆలోచించలేకపోయాం. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వీలు కల్పిస్తున్న ప్రభుత్వాలను విమర్శించే వారు అమెజాన్ అధిపతి పది నిమిషాల పది సెకండ్ల పాటు అంతరిక్షంలో విహరించటానికి అతగాడు చేసిన నలభై అయిదు వేల కోట్ల రూపాయలతో ఒక ఏడాది పాటు దేశమంతటా మహిళలకు ఆర్టీసీల్లో ఉచిత ప్రయాణం కల్పించవచ్చు. తన కంపెనీలో యూనియన్ ఏర్పాటు చేసుకోవటాన్ని అడుగడుగునా అడ్డుకుంటున్న ఆ ధన మదాంధుడిని ఎప్పుడైనా నిరసించారా? తమ కంపెనీ హోల్ ఫుడ్స్ ద్వారా విక్రయించే రొయ్యలను శుద్ధి చేసే అతగాడి ఫ్యాక్టరీలో పనిచేసే మహిళలను విశ్రాంతికి, చివరికి పానీయం కూడా తాగేందుకు సమయం ఇవ్వని పెద్ద మనిషని ఎంతమందికి తెలుసు?

ఈ ప్రపంచం కొద్ది మందికి భూతల స్వర్గం అయితే అత్యధికులకు భూతాల నిలయం.2020 నాటికి ఉన్న సంపదతో పోలిస్తే బిలియనీర్లు మూడేండ్లలో 34శాతం లేదా 3.3లక్షల కోట్ల డాలర్ల మేర పెంచుకున్నారు. ద్రవ్యోల్బణం వీరికి మూడు రెట్ల సంపదను పెంచింది. దీన్ని మరోవిధంగా చెప్పాలంటే ఆ మేరకు సామాన్యుల జేబుల నుంచి మా యమైంది. సంపదంతా జనాభాలో కేవలం 21శాతం మంది ఉండే ధనికదేశాల్లోనే కేంద్రీకృతమైంది. ప్రయివేటు సంపదల్లో 69శాతం, ప్రపంచ బిలియనీర్లలో 74 శాతం మంది ఇక్కడే ఉన్నారు. ద్రవ్య సంబంధ ఆస్తులలో ప్రపంచంలోని ఒకశాతం మంది వద్ద 43శాతం, ఐరోపాలో 47, ఆసియాలో 50శాతం ఉన్నాయి. 1995-2015 మధ్య కాలంలో 60 ఫార్మా కంపెనీలు పదిగా మారాయి. కేవలం రెండు అంతర్జాతీయ కంపెనీలు ప్రపంచ విత్తన మార్కెట్‌లో 40 శాతం వాటా కలిగి ఉన్నాయి. నాలుగు కంపెనీలు ప్రపంచ పురుగుమందుల మార్కెట్‌లో 62 శాతం వాటా కలిగి ఉన్నాయి. ఆన్‌లైన్ ప్రకటనల్లో మూడొంతుల ఖర్చు ఫేస్‌బుక్, ఆల్ఫాబెట్, అమెజాన్ కంపెనీలకే పోతోంది. వెతుకులాటలో 90శాతం గూగుల్ ద్వారానే జరుగుతోంది. ఎకౌంటింగ్ మార్కెట్‌లో 74శాతం నాలుగు కంపెనీలదే. గుత్తాధిపత్యం పెరుగుతున్నదని, అది అసమానతలకు దారితీస్తున్నదని ఐఎంఎఫ్ వంటి సంస్థలు అంగీకరించినా నివారణకు ఎలాంటి చర్యలూ తీసుకోవటం లేదు. ప్రపంచంలో నిజ వేతనాలు తగ్గుతున్నట్లు, దీంతో అసమానతలు పెరుగుతున్నట్లు ప్రపంచ కార్మిక సంస్థ(ఐఎల్ఓ) పేర్కొన్నది. ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలు పెరగని కారణంగా గడిచిన రెండేండ్లలో 79.1 కోట్ల మంది కార్మికులు 1.5లక్షల కోట్ల డాలర్లు నష్టపోయినట్లు పేర్కొన్నది. ఉమ్మడి రాష్ట్రంలో సవరించటం తప్ప తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రెండుగా విడివడిన పదేండ్లలో ఒక్కసారి కూడా కనీస వేతనాలను సవరించకపోవటం లేదా ముసాయిదా పేరుతో అడ్డుకోవటం తెలిసిందే. ప్రపంచమంతటా ఇదే వైఖరి.

విద్య, వైద్యం వంటి సేవలను వస్తువులుగా మార్చి వాటిని ప్రభుత్వం రంగం నుంచి తప్పించి ప్రయివేటు కార్పొరేట్‌లు స్వంతం చేసుకొని లాభాలు దండుకోవటం కూడా అసమానతలకు దారితీస్తున్నది. కాలుష్యాల నిరోధ చర్యలు తీసు కోకుండా గతంలో లబ్దిపొందిన కార్పొరేట్లే ఇప్పుడు వాటి నివారణ పేరుతో ప్రభుత్వాల నుంచి పెద్దఎత్తున రాయితీలు, సబ్సిడీలు పొందు తున్నాయి. పేద, మధ్య తరగతి దేశాలు రుణభారంతో సతమతం కావటంతో పాటు తీవ్ర అసమానతలు పెరుగుతున్నాయి. ప్రపంచ మొత్తం పేదల్లో 57 శాతం (240 కోట్లు) మంది పేద దేశాల్లో ఉన్నారు. జీవన పరిస్థితి దిగజారటంతో ప్రపంచమంతటా సమ్మెలు, ఆందోళనలు పెరుగుతున్నాయి. అమెజాన్ కంపెనీలో పని చేస్తున్నవారు 30దేశాల్లో 2022లో ఆందోళనలు చేశారు. జీవన వ్యయాల పెరుగుదలకు నిరసనగా 2023లో 122 దేశాల్లో ఆందోళనలు జరిగాయి. కరోనా తరువాత కోట్లాది మంది పౌరుల పరిస్థితి పూర్వపు స్థితికి చేరుకోలేదు. 2017-2020తో పోలిస్తే ప్రపంచ అతి పెద్ద కార్పొరేట్ సంస్థలు 2021, 2022లో 89శాతం లాభాలను పెంచుకున్నాయి. 2023 తొలి ఆరునెలల వివరాలను పరిశీలిస్తే గత రికార్డు లాభాల చరిత్రను బద్దలు కొడు తున్నట్లు కనిపిస్తున్నది. చమురు, విలాసవస్తువులు, విత్త సంబంధ కంపెనీలకు లాభాలు విపరీతంగా పెరిగాయి. ప్రపంచంలోని 0.001శాతం కార్పొరేట్లు అన్ని కార్పొరేట్ల లాభాల్లో మూడోవంతు పొందాయంటే సంపదల కేంద్రీకరణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అమెరికా కంపెనీల్లో 89శాతం వాటాలు తెల్లవారి చేతుల్లో ఉండగా ఆఫ్రికన్లకు 1.1, హిస్పానిక్‌లకు 0.5శాతం ఉన్నాయి. పదకొండు శాతం మంది ప్రపంచ బిలియనీర్లు అధికారంలో లేదా రాజకీయ నేతలుగా ఉన్నారు.గడచిన నాలుగు దశాబ్దాల కాలంలో 30 ఐరోపా దేశాలలో మూడు వేల విధానపరమైన ప్రతిపాదనలను పరిశీలించగా ధనికులు మద్దతిచ్చిన వాటినే అమలు జరిపారు తప్ప పేదల వాటిని పట్టించుకోలేదు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) జరిపిన పరిశోధనలో కార్పొరేట్ శక్తుల గుత్తాధిపత్యం పెరగటం వలన అమెరికాలోని వస్తు ఉత్పాదక రంగంలో 76శాతం మంది కార్మికుల ఆదాయాలు తగ్గాయని తేలింది. ఈ సంస్థలు, కార్మికుల వేతనాలనే కాదు మార్కెట్లను అదుపు చేస్తాయి. అవసరమైన వస్తువులు, సేవలను అందుబాటులో లేకుండా చేస్తాయి. నవకల్పనలు, కొత్త సంస్థలను ఎదగనివ్వకుండా చూస్తాయి. తమ లాభాల కోసం ప్రభుత్వ సేవలను ప్రయివేటీకరించేట్లు చూస్తాయి. తమ లాభాలకు ముప్పురాకుండా ధరలను కూడా పెంచుతాయి. వీటికి ప్రభుత్వాలు ఎల్లవేళలా మద్దతు ఇస్తాయి. అందుకే కొన్ని కార్పొరేట్లు దేశాల జిడిపి కంటే ఎక్కువ సంపదలను కలిగి ఉన్నాయి. ఉదాహరణకు యాపిల్ కంపెనీ విలువ మూడు లక్షల కోట్ల డాలర్ల



నుకుంటే 2023లో మన దేశ జిడిపి 3.7లక్షల కోట్లని అంచనా. ప్రపంచంలోని ఇలాంటి ఐదు పెద్ద కంపెనీల సంపదలు మొత్తం ఆఫ్రికా, లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల మొత్తం జిడిపి కంటే ఎక్కువ. మొత్తం బహుళజాతి కంపెనీల లాభాల్లో 1975లో పెద్ద కంపెనీల వాటా నాలుగుశాతం కాగా 2019నాటికి పద్దెనిమిది శాతానికి పెరిగింది.

ఇప్పుడు ప్రపంచాన్ని ఏలుతున్నది ద్రవ్య పెట్టుబడి అన్న సంగతి తెలిసిందే.2009 నుంచి ఈ రంగంలో ఉన్న కొన్ని కంపెనీలు ప్రస్తుతం 5.8లక్షల కోట్ల డాలర్ల ప్రయివేటు పెట్టుబడిదారుల ఆస్తులను నిర్వహిస్తున్నాయి. ఇవిగాక బ్లాక్ రాక్, స్టేట్ స్ట్రీట్, వాన్‌గార్డ్ అనే ఫండ్స్ సంస్థలు 20లక్షల కోట్ల డాలర్ల మేర ద్రవ్య ఆస్తులను నిర్వహిస్తున్నాయి. ఇంత పెద్ద సంస్థలు ప్రభుత్వ విధానాలను, దేశాధినేతలను శాసించటంలో ఆశ్చర్యం ఏముంది. గుత్త సంస్థలు ప్రపంచానికి కొత్త కాదు. ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ ప్రారంభమైన 1,600 సంవత్సరం నుంచి ఎన్నిదేశాలను ఆక్రమించుకొని దోచుకున్నదీ ఎరిగిందే. వర్తమానంలో రాక్‌ఫెల్లర్ కంపెనీ ప్రపంచ చమురు సామ్రాజ్యం, సిసిల్ రోడెస్ ప్రపంచ వజ్రాల మార్కెట్‌ను శాసిస్తున్న సంగతీ తెలిసిందే. ఒక దశను దాటిన తరువాత ప్రజాస్వామిక రాజ్యం కంటే ప్రయివేటు

కరోనా తరువాత కోట్లాది మంది పౌరుల పరిస్థితి పూర్వపు స్థితికి చేరుకోలేదు. 2017-2020తో పోలిస్తే ప్రపంచ అతి పెద్ద కార్పొరేట్ సంస్థలు 2021, 2022లో 89శాతం లాభాలను పెంచుకున్నాయి. 2023 తొలి ఆరునెలల వివరాలను పరిశీలిస్తే గత రికార్డు లాభాల చరిత్రను బద్దలు కొడుతున్నట్లు కనిపిస్తున్నది. చమురు, విలాసవస్తువులు, విత్త సంబంధ కంపెనీలకు లాభాలు విపరీతంగా పెరిగాయి. ప్రపంచంలోని 0.001శాతం కార్పొరేట్లు అన్ని కార్పొరేట్ల లాభాల్లో మూడోవంతు పొందాయంటే సంపదల కేంద్రీకరణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

అధికారం పెరిగితే స్వేచ్ఛకు హామీ ఉండదని అమెరికా మాజీ అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి రూజ్‌వెల్ట్ చెప్పాడు. గుత్త సంస్థలను అడ్డుకున్నందుకే అవి కుట్రచేసి మిలిటరీ తిరుగుబాటు ద్వారా చిలీ కమ్యూనిస్టు నేత సాల్వెడార్ అలెండీని అధికారం నుంచి కూల్చివేసిన సంగతి తెలిసిందే. పదహారు వందల బడా కంపెనీల మీద ఒక సర్వే నిర్వహించగా కేవలం 0.4శాతం మాత్రమే కార్మికులకు జీవన వ్యయ వేతనం ఇస్తున్నట్లు అంగీకరించాయి.కార్మిక సంఘాలను ఏర్పాటు కానివ్వకుండా అడ్డుకోవటం, అణచివేతల కారణంగా యూనియన్లలో చేరుతున్న వారి సంఖ్య తగ్గుతోంది.ఓయిసిడి దేశాలలో 1985లో 30శాతం మంది చేరగా 2017 నాటికి 17శాతానికి పడిపోయింది.

మహిళలకు జరుగుతున్న అన్యాయం, వేతనాల చెల్లింపు కూడా దారుణంగా ఉంది. మధ్య ప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికాలో ఒక పురుషుడు ఎలాంటి చెల్లింపులు లేని సంరక్షణ పనిలో వారానికి ఒకటి నుంచి ఐదు గంటల వరకు ఉంటుండగా అదే మహిళలు 17 నుంచి 34గంటలు పని చేస్తున్నారు. ప్రపంచమంతటా వీరి పని విలువను నగదు రూపంలో లెక్కిస్తే ఏటా 10.8 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అధికవేతనాలు ఉన్నాయని అనుకుంటున్న ప్రపంచ టెక్నాలజీ కంపెనీల్లో చెల్లిస్తున్నదాని కంటే ఇది మూడు రెట్లు ఎక్కువ.ఐరోపా సూపర్ మార్కెట్లకు సరఫరా చేసే పండ్లు, ద్రాక్ష క్షేత్రాల్లో పని చేసే కోస్టారికా, దక్షిణాఫ్రికా మహిళలకు ఒక సీసా వైన్ విక్రయించే ధరలో కేవలం 1.2శాతమే వేతనాల రూపంలో లభిస్తుండగా సూపర్ మార్కెట్లకు 50శాతం పైగా దక్కుతున్నది. సంపదలు కార్పొరేట్ల వద్ద పేరుకు పోవటానికి, అసమానతలు పెరగటానికి పన్నుల తగ్గింపు కూడా ఒక ప్రధాన కారణం. ఓయిసిడి దేశాలలో 1980లో కార్పొరేట్ ఆదాయపన్ను 48శాతం ఉండగా 2022నాటికి 23.1శాతానికి తగ్గింది. ప్రపంచవ్యాపితంగా ఇదే ధోరణి.నూటనలభై ఒక్క దేశాలలో 111 చోట్ల 2020-2023 కాలంలో తగ్గాయి. ప్రపంచమంతటినీ చూస్తే 23 నుంచి 17శాతానికి పడిపోయాయి. విదేశాల్లో పొందిన లాభాల్లో 35శాతం ఎలాంటి పన్నులు లేని ప్రాంతాలకు చేరాయి. పన్ను విధానాలపై కార్పొరేట్ల ప్రభావానికి ఇది నిదర్శనం. ఈ మేరకు ప్రభుత్వాలకు రాబడి తగ్గటంతో సంక్షేమ కార్యక్రమాలకు కోత విధిస్తున్న కారణంగా ప్రపంచమంతటా అశాంతి పెరుగుతున్నది.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

ఓటు తలరాతని మారుస్తుంది. మన ప్రజాస్వామ్యంలో ఓటుకున్న విలువ చాలా గొప్పది. కానీ ఓటర్లు ఆయా రాజకీయ నాయకులు, పార్టీల ప్రలోభాలకు లోనై ఓటును అమ్ముకునే దుస్థితికి చేరుకున్నారు.ఓటుకి నోటు, నోటుకు కోటు అనే విధంగా రాజకీయ పార్టీలు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేస్తూ ఓటర్లను కొంటూ ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో మాత్రమే భావస్వేచ్ఛకు అవకాశం ఉంటుంది. ముఖ్యంగా విద్యార్థులు,యువత, విద్యాధికులు ఓటు హక్కును వినియోగించుకోవాలి. అధికశాతం గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని, పట్టణ ప్రాంత ప్రజలు, యువత ఓటు హక్కును వినియోగించుకోవడం లేదు. ఎప్పుడెన్నికలు జరిగినా పట్టణ ప్రాంతాల్లో ఓటర్ల ఓటు శాతం తగ్గుతూ వుంది. మేధావులు దూరంగా ఉంటున్నారు. మనదేశంలో ఓటు వేయని వారు 40 శాతం ఉన్నారని, అది సున్నాకు రావాల్సిన అవసరం ఉంది. న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థల కంటే శక్తివంతమైన పాత్ర శాసనాలు తయారు చేసే పార్లమెంట్, అసెంబ్లీలది. ఉన్నత విలువలతో కూడిన ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సినది రాజకీయ నేతలే. అలాంటి నేతలను ఎన్నుకొనేది ఓటర్లే. అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ ప్రజాస్వామ్యం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రజాస్వామ్యం అంటే 'ప్రజల కొరకు, ప్రజల చేత, ప్రజలే ఎన్నుకొనే విధానం' అన్నారు. ప్రజాస్వామ్యం అనేది ఒక రాజకీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియ. ఇందులో ప్రజలు లేదా ఓటర్లు వేసే ఓటు వల్ల ఆ ప్రభుత్వాన్ని నిర్ణయిస్తారు.1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం ఏర్పాటైంది. కేంద్ర ఎన్నికల సంఘం తొలిసారి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని 2011 జనవరి 25వ తేదీ నుండి నిర్వహిస్తోంది. 18 ఏళ్లు నిండిన యువతకు కొత్త ఓటు కల్పించడం, ఓటు సవరణ, ఓటు విలువ తెలియ చేయడం, ఓటు ప్రాముఖ్యతను చెప్పేలా ఎన్నికల సంఘం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది.

2011 జనవరి 25రోజున అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ అధ్యక్షతన జరిగిన భారత కేంద్రమంత్రి మండలి సమావేశంలో ఈ చట్టం అమలుకు ఆమోదం లభించింది.ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చే'స్తుంది. కేంద్రప్రభుత్వం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రకటించింది. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే బేధం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటుహక్కును కల్పిస్తున్నది. ఓట్లు వేసే అభ్యర్థులను ఓటర్లు అని పిలుస్తారు. దేశ అభివృద్ధికోసం నాయకులను ఎన్నుకోవడానికి ఓటు అనేది ఒక వజ్రా యుధం. భారత పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కు పాలకులను ఎన్నుకోవడమే ఓటు ముఖ్య ఉద్దేశం. ఓటు హక్కును సుమారు 20 నుంచి 30 శాతం ప్రజలు ప్రతి ఎన్నికల్లోనూ సద్వినియోగం చేసుకోవడం లేదు. ప్రధాన కారణం ఓటు ప్రాము ఖ్యత, విలువ తెలియకపోవడం.సరైన అవగాహన లేకపోవడం, నూరుశాతం పోలింగ్ సాధించే దిశగా ఎన్నికల సంఘం ఓటు ప్రాముఖ్యత, నమోదుపై ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఓటుపై చైతన్యం తీసుకురావడం, యువతను ఓటు నమోదుకు ప్రోత్సహించేందుకు ప్రయత్నం చేస్తోంది. మంచి పాలకులను ఎన్ను కోవడానికి ఓటు అనేది ప్రజలకు అస్త్రం. ఎన్నికైన ప్రజాప్రతినిధులపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని దేశాభివృద్ధికి సేవాభావం ఉన్న ప్రజాప్రతినిధులను స్వేచ్ఛగా, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు ద్వారా ఎన్నుకోవాలన్నది ఎన్నికల సంఘం ముఖ్యఉద్దేశం.

ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం, గౌరవం ఉన్నాయి.ప్రజాస్వామ్యం ఎన్నికలపైనే ఆధారపడి ఉంటుంది. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎన్నికల సంఘం కీలకపాత్ర పోషిస్తున్నది. ఏ రాజకీయ పార్టీకి తలవంచక స్వతంత్రంగా తన విధులను నిర్వర్తిస్తుంది. కేంద్రస్థాయిలో భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ఎన్నికల సంఘాలు విధులను సమర్థంగా నిర్వహిస్తున్నాయి. ప్రజాస్వామ్యం మనుగడ ఓటరుపై ఆధారపడి ఉన్నందున ఓటర్‌కు ప్రాధాన్యత పెరిగింది. రాజకీయ వ్యవస్థ పారదర్శకంగా ఉండాలనే లక్ష్యంతో యువతను భాగస్వాములు చేయాలని ఓటు ప్రాముఖ్యతను వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలని నిర ్ణయించింది. కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి గుర్తింపు కార్డులు అందిస్తుంది. ఓటు ప్రాముఖ్యత, కొత్త ఓటు నమోదు, చేర్పులు, మార్పులకు అవకాశం కల్పిస్తూ ఎన్నికల సంఘం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తూ, అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుతోనే వార్డు సభ్యుల నుంచి రాష్ట్రపతి వరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది. ఓటు హక్కు మన జన్మ హక్కు కావాలి.ఓటు వేయడం మన బాధ్యత.ఓటు హక్కుని వినియోగించుకుందాం.ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం.

- కామిడి సతీష్‌రెడ్డి, 9848445134.

'సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్' పచ్చి అబద్ధం



నాదేండ్ల శ్రీనివాస్
9676407140

భారతదేశ చరిత్రలో జనవరి 26, 1950వ సంవత్సరం భారతీయులందరం గుర్తు పెట్టుకో వాల్సిన అతి ముఖ్యమైన రోజు. 200 సంవత్సరాల పాటు బ్రిటీష్‌వారి పరిపాలనలో మగ్గిన మనదేశానికి ఆగస్టు 15,1947న స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటివరకూ మనదేశ పరిపాలనా విధానం పూర్తిగా బ్రిటీష్ రాజ్యాంగం ప్రకారం జరిగేది.వారిని మనదేశం నుంచి వెళ్లగొట్టిన తరువాత మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సి వచ్చింది. అలా 1950, జనవరి 26న రాజ్యాంగం నిర్మించబడి, డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ మొట్టమొదటి రాష్ట్రపతిగా, భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యింది. ఆ రోజు నుంచి భారతదేశం పూర్తిగా ప్రజా ప్రభుత్వంగా రూపుదిద్దుకుంది.గణతంత్ర రాజ్యం అంటే ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలు అని అర్థం.కాగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు ఎంతోమంది మేధావులు,ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించారు.ఎన్నోరకాల అంశాలతో చాలాకాలం పాటు రాజ్యాంగ ఏర్పాటుకు కృషిచేసి రూపొందించారు. రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు.1947 ఆగస్టు 29న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఛైర్మన్‌గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటయ్యింది.అనేక సవరణల అనంతరం 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. రెండు సంవత్సరాల,11 నెలల,18 రోజుల కాలంలో పూర్తి చేసిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు పొందింది. ఇంతవరకూ బాగానే ఉన్నా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని ప్రవేశపెడుతూ.. 'రాజ్యాంగం ఎంత మంచిదైనప్పటికీ దాన్ని అమలుచేసే పాలకులు మంచివారు కాకపోతే ఆ రాజ్యాంగం చెడ్డదిగా నిరూపించబడుతుంది. నేటి నుంచి మనం వైరుధ్యభరిత జీవితంలోకి ప్రవేశించబోతున్నాం.

స్వాతంత్రోద్యమం ముందుకు తెచ్చిన లౌకికతత్వం, ఫెడరలిజం, సామాజిక న్యాయం వంటి ఉన్నత విలువలకు చెల్లుచీటీ ఇచ్చి రాజ్యాంగాన్ని హిందుత్వం ఆధారంగా నడిపించే దేశంగా మారుస్తున్నారు.1998లో బిజెపి నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినపుడు రాజ్యాంగాన్ని సమీక్షించడానికి వెంకట్రామయ్య కమిషన్‌ను నియమించింది. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ పీఠికలో ఉన్న లౌకిక, సోషలిస్టు అనే పదాలు లేకుండా 2015 రిపబ్లిక్‌డే నాడు ప్రభుత్వ వాణిజ్య ప్రకటన వెలువడింది. 2019లో మోడీ రెండవసారి అధికారం చేపట్టిన తర్వాత ఇప్పుడు రాజ్యాంగంపై మరింత తీవ్రమైన దాడి జరుగుతున్నది.రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వం మత స్వేచ్ఛకు సంబంధించిన అధికరణ 25,మైనారిటీలకు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకోవడం గురించి ఉన్న అధికరణం 30 లాంటి ముఖ్యమైన వాటిని కూడా సవరించి రద్దుచేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది.దేశానికి అధ్యక్ష తరహా పాలన కావాలనే తన భావనను ముందుకు తీసుకొచ్చి ఇప్పుడు ఏక సమయంలో పార్లమెంట్,కొన్ని అసెంబ్లీలకు కలిపి జమిలి ఎన్నికలు జరపాలనే తన ప్రతిపాదనకు మద్దతు సమీకరించుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ఇకపోతే న్యాయవ్యవస్థ,ఎన్నికల కమిషన్,సీబీఐ, ఈడీ, ఆర్‌బీఐ మొదలైన రాజ్యాంగ అధికార వ్యవస్థలు కూడా హిందుత్వ ఎజెండాకు అనుగుణంగా వ్యవహరించాలన్న ఒత్తిడికి గురవు తున్నాయి. ప్రజాస్వామ్యానికి ఆక్సిజన్ పౌర స్వేచ్ఛ.భావప్రకటనా స్వేచ్ఛ రాజ్యాంగంలో 19వ అధికరణంలో వాక్,సభా సంఘ, నివాస,సంచార, వృత్తి ఎంపిక స్వేచ్ఛలు కల్పించబడ్డాయి.పౌరుల మధ్య ఎలాంటి వివక్షా చూపించ కూడదని 15వ అధికరణంలో పేర్కొన్నారు.

మనదేశంలో ఏ వ్యక్తి అయినా చట్టం ముందు సమానమే.అందరికీ ఒకే రక్షణ ఉండాలని 14వ అధికరణంలో చెప్పారు.అయితే,మోడీ హయాంలో పెరిగిన అసహన దాడులు భావప్రకటనా స్వేచ్ఛకు ప్రధాన ప్రతి బంధకాలయ్యాయి. ఈ నేపథ్యంలో నాలుగో స్థంభంగా పేర్కొనే మీడియాపై ఉక్కుపాదం మోపింది.తనను ప్రశ్నించే వ్యక్తులపై,శక్తులపైనే కాకుండా మీడియాపైనా కుట్రపూరిత కేసులు బనాయిస్తోంది. విశ్వవిద్యాలయాల్లోనూ విద్వేష వాతావరణం వెల్లువెత్తింది.చివరికి సామాజిక మాధ్యమాల్లో తమతో విభేదించే,ప్రశ్నించే వారెవరైనా, వ్యతిరేకత తెలిపేవారైనా దేశద్రోహులుగా ముద్ర వేసి జైలులో కుక్కుతోంది. దేశ పౌరులు ఏం తినాలో,ఎలాంటి దుస్తులు ధరించాలో, ఏ



సినిమా తీయాలో,ఏ చిత్రం వేయాలో నేడు సంఘ్ పరివారం నిర్దేశిస్తోంది. అత్యాచార కేసుల్లో బాధితుల పక్షాన కాకుండా.. నేరస్తులకు దన్నుగా నిలుస్తున్నదనడానికి మహిళా రెజ్లర్ల పోరాటం ఇందుకొక తిరుగు లేని ఉదాహరణ.గుజరాత్ అల్లర్లలో అత్యంత పాశవికంగా జరిగిన బిల్కిస్ బానో ఉదంతంలో నేరస్తులను నిస్సిగ్గుగా విడుదల చేసి,పూలదండలు వేసి మరీ ఊరేగించింది.

ఈ 75ఏండ్ల గణతంత్ర భారతం గతంలో ఎప్పుడూ చూడలేదు.భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలకు ఇవన్నీ భిన్నం. అందుకే ఒక పథకం ప్రకారం రాజ్యాంగాన్ని నిర్వీర్యపర్చి హిందూత్వ రాజ్యాంగం తీసుకురావడానికి పెద్ద కుట్ర జరుగుతున్నది. నరేంద్ర మోడీ నేతత్వంలోని బీజేపీ చెప్పే 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' అన్న నినాదమే పచ్చి అబద్ధం.కాబట్టి ప్రగతిశీల, ప్రజాస్వామిక శక్తులన్నీ ఈ కుట్రలను తిప్పికొట్టాలి.ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, లౌకికతత్వం, సామాజిక న్యాయం, భిన్నత్వంలో ఏకత్వం వంటి రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలి.

దీనిపై ఇటీవల సుప్రీం సంచలనాత్మక తీర్పు చెప్పింది. నేరస్తులను తిరిగి జైలుకు పంపాలని ఆదేశించడం ఆహ్వానించాల్సిన విషయమే.

సంఘ్‌పరివార్ మెజారిటీవాదాన్నే ప్రజాస్వామ్యంగా పరిగణిస్తుంది.నాయకుడి ప్రాతిపదికన నియంతత్వ ప్రభుత్వం ఉండాలని అది కోరుకుంటుంది. బీజేపీ విధానాలను ఏ మాత్రం విమర్శించినా వారిని జాతి వ్యతిరేకులుగా, పాకిస్తాన్,చైనా అనుకూల శక్తులు గాను ముద్రవేస్తున్నారు.భిన్నాభిప్రాయాన్ని వ్యక్తంచేసే వారిపై రాజద్రోహ నేరాన్ని మోపడం ఇప్పుడు సాధారణమై పోయింది.ఇది ఒక్క రాజకీయ రంగంలోనే కాకుండా సామాజిక, సాంస్కృతిక రంగాలలో కూడా నియంతృత్వానికి రంగం సిద్ధం చేస్తున్నది.బీజేపీ సమాజంలోని పేద ప్రజానీకం మూఢత్వాన్ని పెంచి మత ఘర్షణలను సృష్టిస్తుంది. ఇంత బహిరంగ పక్షపాతాన్నీ, మతతత్వ ప్రభుత్వాలను ఈ 75ఏండ్ల గణతంత్ర భారతం గతంలో ఎప్పుడూ చూడలేదు.భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలకు ఇవన్నీ భిన్నం. అందుకే ఒక పథకం ప్రకారం రాజ్యాంగాన్ని నిర్వీర్యపర్చి హిందూత్వ రాజ్యాంగం తీసుకురావడానికి పెద్ద కుట్ర జరుగుతున్నది. నరేంద్ర మోడీ నేతత్వంలోని బీజేపీ చెప్పే 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' అన్న నినాదమే పచ్చి అబద్ధం.కాబట్టి ప్రగతిశీల, ప్రజాస్వామిక శక్తులన్నీ ఈ కుట్రలను తిప్పికొట్టాలి.ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, లౌకికతత్వం, సామాజిక న్యాయం, భిన్నత్వంలో ఏకత్వం వంటి రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలి.

కాళేశ్వరంపై వీడుతున్న భ్రమలు

బీఆర్ఎస్‌పై ముప్పేట దాడి

- విజిలెన్స్ ఒకవైపు, కేంద్రం మరోవైపు
- రాజీవ్‌రతన్ రిపోర్టు రాగానే క్యాబినెట్‌లో చర్చ ?



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

బీఆర్ఎస్ సర్కారు హయాంలో చేపట్టిన కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టుపై ఒక్కొక్కటిగా భ్రమలు వీడుతున్నాయి. ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన పథకంగా చెప్పుకున్న పాత కేసీఆర్ సర్కారు, ఇప్పుడు డిఫెన్స్‌లో పడింది. దీనిపై గత మూడు నెలలుగా చర్చ జరుగుతున్నా మాజీ ముఖ్యమంత్రి నోరుమెదపకపోవడం గమనార్హం. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు ఖండిస్తున్నా, వాస్తవాలు వేరేగా ఉన్నాయనే వ్యాఖ్యానాలు వస్తున్నాయి. ఇప్పటికే పలుమార్లు కేంద్ర ప్రభుత్వ సంస్థలు వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్ల కుంగుబాటును పరిశీలించి వెళ్లిన సంగతి తెలిసిందే. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించిన నేపథ్యంలో ఒక్కొక్కటిగా నిజాలు బయటకొస్తున్నట్టు సమాచారం. మొత్తం పిల్లర్లల్లో 11 పనికిరావనీ, వాటిని కూల్చేసి మళ్లీ నిర్మించాల్సిందేనని విజిలెన్స్ విచారణ సందర్భంగా సాగునీటి శాఖ ఇంజినీర్లు చెప్పినట్టు తెలిసింది. మొత్తం కాళేశ్వరం వ్యవహారంపై సాగునీటి శాఖ ఉన్నతాధికారులు 'వెయిట్ అండ్ సీ' అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారు.

ఒకరిద్దరు అధికారులు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసే యోచనలో ఉన్నట్టు జలసౌధలో చర్చోపచర్చలు జరుగుతున్నాయి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్ఏ) ఒకవైపు పదే పదే ప్రాజెక్టును పరిశీలిస్తుండగా, విజిలెన్స్ అధికారులు మరోవైపు విచారణ చేస్తున్నారు. దీంతో సాగునీటి శాఖ అధికారుల్లో అసహనం పెరుగుతున్నది. తమ తప్పు ఏమీ లేదనీ, గత ప్రభుత్వం చెప్పిన మేరకే డిజైన్లు ఇచ్చామని అంటూ తప్పించుకునే పనిలో ఉన్నట్టు సమాచారం. కాళేశ్వరంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం లోపభూయిష్టంగా ఉందనే సంగతిని ఇప్పటికే రాజీవ్‌రతన్ నేతృత్వంలోని విజిలెన్స్ బృందం నిర్ధారించినట్టు తెలిసింది. రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నివేదికపై సీఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో మరోసారి చర్చించి తదుపరి చర్యలకు పూనుకునే అవకాశమున్నట్టు కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సైతం కాళేశ్వరంపై సమగ్ర, సుదీర్ఘ సమీక్షలు చేస్తున్నారు. ఈ విషయమై నిరంతరం నిపుణులతో సంప్రదింపులు చేస్తున్నట్టు తెలిసింది. అలాగే విజిలెన్స్ విచారణ సందర్భంగా కొందరు సాగునీటి శాఖ సీనియర్ ఇంజినీర్లు కీలక సమాచారాన్ని వెల్లడించారనే ప్రచారం జరుగుతున్నది. ఇదిలావుండగా సాగునీటి శాఖ సలహాదారు పెంటారెడ్డి అప్రూవర్‌గా మారినట్టు సాగునీటి శాఖ వర్గాల్లో ప్రచారమైంది. విజిలెన్స్‌కు పూర్తిస్థాయిలో సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. దీనిపై పెంటారెడ్డిని 'నవతెలంగాణ' వివరణ కోరగా 'కాళేశ్వరం సివిల్ పనులతో నాకు సంబంధం లేదు..నాది పంపులకు సంబంధించిన బాధ్యత మాత్రమే..నేను అప్రూవర్‌గా మారినట్టు వస్తున్న వార్తలు పుకార్లే..వాస్తవం కాదని' చెప్పారు.

నాపై ఎలాంటి అరోపణలు లేవు, నేనెందుకు అప్రూవర్‌గా మారతాను అంటూ వివరణ ఇచ్చారు. కేంద్ర జలశక్తి శాఖ సలహాదారుగా ఉన్న శ్రీరామ్ వెదిరే సైతం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. మేడిగడ్డకు సంబంధించి నిర్మాణ వైఫల్యాలను దాచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. డ్యామ్ సేఫ్టీ చట్టం ప్రకారం చర్యలు తప్పవని అంటున్నారు. కేంద్ర జలశక్తి శాఖ, ఎన్‌డీఎస్ఏ పదే పదే హెచ్చరిస్తున్నా పాత బీఆర్ఎస్ సర్కారు పట్టించుకోలేదని మీడియాతో వ్యాఖ్యానించడం గమనార్హం. లక్ష కోట్ల ప్రాజెక్టులో రూ. 3200 కోట్ల మేర అవకతవకలు, అవినీతి జరిగినట్టు విజిలెన్స్ తేల్చిందనే ప్రచారం ఊపందుకుంది. అయితే దీనిపై విజిలెన్స్ శాఖ ప్రభుత్వానికి నివేదిక సమర్పించలేదని తెలిసింది. విజిలెన్స్ డీజీ రాజీవ్‌రతన్ నివేదిక ప్రభుత్వానికి అందిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలకు బాధ్యులెవరనే విషయమై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వం సైతం వేగంగా చర్యలు తీసుకోవడానికి మార్గం సుగమమం కానుందని సమాచారం.

పూణెలో ఎఫ్‌టీఐఐ విద్యార్థులపై దాడికి ఖండన

- నేడు దేశవ్యాప్త నిరసనలకు ఎస్ఎఫ్ఐ పిలుపు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పూణెలోని ఎఫ్‌టీఐఐలో విద్యార్థులపై జరిగిన ఫాసిస్టు దాడిని ఖండిస్తూ నేడు (గురువారం) దేశవ్యాప్త నిరసనలకు ఎస్ఎఫ్ఐ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ పిలుపునిచ్చింది. విద్యార్థులపై హిందూ జన్ జాగరణ్ సంస్థ సభ్యులు చేసిన దాడిని పిరికిపంద చర్యగా ఎస్ఎఫ్ఐ ఖండించింది. ఈ మేరకు బుధవారం ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూఖ్ బిస్వాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'పూణెలోని ఎఫ్‌టీఐఐ క్యాంపస్‌లోకి చొరబడిన సాయుధులైన వ్యక్తుల బృందం విద్యార్థులపై దాడి చేసింది. ఆర్ఎస్ఎస్, బాబ్రీ మసీదు కూల్చివేత మత రాజకీయాలను వ్యతిరేకించే ఎఫ్‌టీఐఐఎస్ఏ బ్యానర్‌ను కూడా వారు దహనం చేశారు' అని పేర్కొన్నారు. 'ఆనంద్ పట్వర్ధన్‌కు చెందిన 'రామ్ కే నామ్' డాక్యుమెంటరీని ఎఫ్‌టీఐఐ విద్యార్థులు ఈ నెల 21 నుంచి ప్రదర్శిస్తున్నారు. దీంతో ఆగ్రహించిన హిందూత్వశక్తులు దాడికి తెగబడ్డాయి.

విద్యా సంస్థల్లో లౌకిక స్వరూపాన్ని, మత సామరస్యాన్ని ధ్వంసం చేసే ఆర్ఎస్ఎస్, బీజేపీ మతతత్వ వ్యూహాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడుతున్న విద్యార్థి లోకానికి ఎస్ఎఫ్ఐ విప్లవ శుభాకాంక్షలు తెలియజేస్తోంది. సాయుధ సమూహాల దాడికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి ప్రజాస్వామ్య సంస్కృతిని కాపాడిన విద్యార్థులను అభినందిస్తున్నాం. ఎఫ్‌టీఐఐ విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ సంఘీభావం తెలియజేస్తోంది. ఈ ఫాసిస్ట్ దాడిని ఖండిస్తూ నేడు (గురువారం) దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిస్తున్నాం' అని పేర్కొంది.

ఎన్ఈపీ ఉన్నత విద్యలో వినూత్న మార్పు

- అంబేద్కర్ వర్సిటీ వీసీ సీతారామారావు
- ఔట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్‌పై ముగిసిన మూడు రోజుల సదస్సు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)-2020 దేశ ఉన్నత విద్యలో వినూత్న మార్పుఅని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వీసీ కె సీతారామారావు అన్నారు. అంబేద్కర్ విశ్వవిద్యాలయం, సెంటర్ ఫర్ ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ (సికా) ఆధ్వర్యంలో 'ఔట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్'అనే అంశంపై నిర్వహించిన మూడు రోజుల సదస్సు బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా సీతారామారావు మాట్లాడుతూ ఎన్ఈపీ విద్యార్థులకు మరింత ఉపయోగకారిగా నిలవాలనే ఉద్దేశంతో ఔట్ కం బేస్డ్ ప్రణాళికలను రూపొందించామని చెప్పారు. సమగ్రంగా ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశాలపై శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. అనంతరం కృష్ణా విశ్వవిద్యాలయం మాజీ వీసీ వి. వెంకయ్య కీలకోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ నిరంతర అధ్యయనం, ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న సరికొత్త ఆవిష్కరణలను పరిశోధకులు, అధ్యాపకులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరారు. పరిశోధకులు పరిశోధించాలనే చిత్తశుద్ధి, అన్వేషించాలనే జిజ్ఞాస అవసరమని అన్నారు. తపన లేకుంటే కొత్తవాటిని కనిపెట్టడం, సమాజానికి ఉపయోగపడే వాటిని ఆవిష్కరించడం సాధ్యం కాదన్నారు. అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధనా పత్రాలు ప్రచురితం అయినప్పుడే ఆ పరిశోధనలకు ప్రాచుర్యం వస్తుందనీ, ఆ దిశగా పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అంబేద్కర్ విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ ఈశిక్షణా సదస్సులో అధ్యాపకులకు ఔట్ కం బేస్డ్ ప్రణాళికలను రూపొందించడంపై సమగ్ర అవగాహన కల్పించామని చెప్పారు. అంబేద్కర్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఏవిఎన్ రెడ్డి మాట్లాడుతూ మారిన పరిస్థితులకు అనుగుణంగా అధ్యాపకులు ఎప్పటికప్పుడు కొత్త అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం సెంటర్ ఫర్ ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ (సికా) ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ కె శ్రీదేవితోపాటు పలు విభాగాల అధిపతులు, డైరెక్టర్లు, డీన్లు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమాస్తులు రూ.100 కోట్లపైనే

(మొదటిపేజీ తరువాయి)

బట్టబయలయ్యాయి. తవ్వుతున్న కొద్దీ లక్షల రూపాయల నగదు, అత్యంత విలువైన బంగారు నగలు, భూముల రిజిస్ట్రేషన్ల పత్రాలు, బినామీ పేరిట ఉన్న ఆస్తులు కుప్పలుతెప్పలుగా బయటపడుతున్నాయి. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్, రెరా ప్రత్యేక కార్యదర్శిగా పనిచేస్తున్న శివ బాలకృష్ణ అవినీతి అక్రమాలకు పాల్పడి కోట్లాది రూపాయల ఆస్తులను సంపాదించినట్టు ఏసీబీ అధికారులకు సమాచారం అందింది. దీంతో ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ 14 ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దించారు.

బుధవారం హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని శివ బాలకృష్ణ ఆస్తులు, కార్యాలయాలపై ప్రత్యేక బృందాలు మెరుపు దాడికి దిగాయి. ఉదయం 5 గంటలకే మణికొండలోని ఆదిత్య విల్లాలో గల బాలకృష్ణ నివాసంపై ప్రత్యేక టీమ్‌లు వెళ్లాయి. ఇంట్లో వారిని బయటకు వెళ్లనీయలేదు. వారి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని ఇంట్లో అణువణువూ సోదించాయి. శివబాలకృష్ణకు చెందిన బంధువుల నివాసాలపైనా అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. బాలకృష్ణ నివాసంలో ఇప్పటి వరకు జరిపిన సోదాల్లో దాదాపు రూ.40 లక్షల నగదుతో పాటు భారీగా ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. ఇంకోవైపు శివబాలకృష్ణతో పాటు అతని కుటుంబ సభ్యులకు చెందిన బ్యాంకు డిపాజిట్లు, లాకర్లను కూడా తెరవడానికి అధికారులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ముఖ్యంగా వారికి ఏయే బ్యాంకుల్లో అకౌంట్లున్నాయనే అంశంపై శివ బాలకృష్ణతో పాటు అతని కుటుంబ సభ్యులు అధికారులకు వివరాలు ఇవ్వకుండా భీష్మించినట్టు తెలిసింది. అయినప్పటికీ బాలకృష్ణకు చెందిన ఎస్‌బీఐ బ్యాంకు లాకర్ల తాళాలను అతిప్రయాసతో ఏసీబీ అధికారులు స్వాధీన పరుచుకున్నారు.

ఇప్పుడు లాకర్లను తెరిచే ప్రయత్నంలో ఉన్నారు. మొత్తం మీద హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్‌గా, రెరా ప్రత్యేక కార్యదర్శిగా శివ బాలకృష్ణ ఇప్పటివరకు సంపాదించిన ఆస్తులకు సంబంధించిన విలువను సమీక్షించిన అధికారులు వంద కోట్ల రూపాయలకుపైనే అక్రమాస్తుల విలువ ఉన్నట్టు తేల్చారు. అంతేగాక, ఇంకా బ్యాంకు లాకర్లలో ఏమున్నయాన్నది తేలాల్సి ఉంది. వీటితో పాటు మరికొందరు బంధువుల నివాసాల్లో కూడా అధికారులు సోదాలను నిర్వహిస్తున్నట్టు తెలిసింది. బాలకృష్ణ అక్రమ ఆదాయాలపై గురువారం కూడా దర్యాప్తు సాగుతుందనీ, వాటి మొత్తం వివరాలను దర్యాప్తు పూర్తి అయ్యాక ప్రకటిస్తామని ఏసీబీ ఉన్నతాధికారులు తెలిపారు.

క్షేత్ర స్థాయిలో సరైన వ్యవస్థ లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఉత్పన్నమవుతున్న సమస్యలు, వాటిని ఏవిధంగా పరిష్కరించవచ్చు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వారు కమిటీకి వివరించారు. కింది స్థాయిలో సరైన వ్యవస్థ లేక పోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయనే విషయాన్ని వారు తెలిపారు. గతంలో ఉన్న వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థల రద్దు తర్వాత ఈ సమస్యలు మరింత పెరిగాయని వారు చెప్పారు. ఫలితంగా లక్షలాది సమస్యలు గత కొన్నేండ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని కమిటీ ముందు కలెక్టర్లు ఆందోళన వ్యక్తం చేసినట్టు సమాచారం. తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన సమస్యలను రెండు భాగాలుగా విభజించి, చిన్న సమస్యలను తహసిల్దార్, ఆర్డీవో స్థాయి అధికారులకు, రెండవ స్థాయిలో కలెక్టర్లకు ఈ బాధ్యతలను అప్పగిస్తే కొంతవరకు సమస్యలు తగ్గుతాయని చెప్పినట్టు సమాచారం. వివిధ స్థాయిలోఉన్న విచారణలు, వారి పరిధిలో పరిష్కారం అయ్యే అంశాలు, న్యాయ సంబంధమైన వివాదాలు, గతంలో నిజామాబాద్‌లో జరిగిన భూభారతి పైలెట్ ప్రాజెక్టు తాజా పరిస్థితిపై సమావేశం చర్చించింది. అయితే సమస్యలపై కమిటీ లోతుగా అధ్యయనం చేసి ఈ నెలాఖరు వరకు మధ్యంతర నివేదిక ఇచ్చే అవకాశం ఉన్నట్టు గతంలో ప్రచారం జరిగినా పరిస్థితి చూస్తుంటే అది మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం కృషి

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం సామాజిక తరగతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బిసి మైనారిటీ వర్గాల ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో8శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సామాజిక తరగతులకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తామన్నారు.

హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	63,000	▼	50
22 క్యారెట్లు	57,750	▼	50
కిలో వెండి	76,800	▲	300



చికెన్ ధరలు హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	92
రిటైల్ (లైవ్)	రూ.	114
స్కిన్‌తో	రూ.	165
స్కిన్‌లెస్	రూ.	188

నేడు హైదరాబాద్‌కు ఖర్గే

- కాంగ్రెస్ బూత్ కన్వీనర్లతో సమావేశం

నవతెలంగాణబ్యూరో

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గురువారం హైదరాబాద్ రానున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన బూత్ కన్వీనర్లతో ఖర్గే సమావేశమవుతారు. ఎల్బీ స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు హాజరుకానున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు జరుగుతున్న సమావేశం కావడంతో ప్రాధాన్యతసంతరించుకుంది.

ఇదేనా ఫ్రెండ్లీ పోలిసింగ్?

- విద్యార్థినిపై దాడి అమానుషం
- బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న విద్యార్థినిపై పోలీసులు దాడి చేయడం అమానుషమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తీవ్రంగా ఆందోళన కలిగించే అంశమనీ, ప్రజాస్వామ్యంలో ఇలాంటివి ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఇదేనా ఫ్రెండ్లీ పోలీసింగ్?అని "ఎక్స్" వేదికగా ఆమె ప్రశ్నించారు. పోలీసులు వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ మానవ హక్కుల సంఘం ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని దాడికి పాల్పడిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

దీపాదాస్‌మున్షి, మహేష్‌కుమార్‌తో టిబెట్ ఎంపీల భేటీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి దీపాదాస్ మున్షి, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌తో టిబెట్ ఎంపీలు భేటీ అయ్యారు. దేశ పరిస్థితులను గురించి చర్చించారు. చైనా ఆక్రమించిన టిబెట్ భూభాగం విషయంలో మద్దతు ఇవ్వాలంటూ ఎంపీలు గేషే అతుక్ త్సెటెక్, దోండూఫ్, తాషి, త్సెరింగ్ యజ్జెన్ కోరారు. ఈ సందర్భంగా చైనా ఆక్రమిత ప్రాంతంలో కనీస హక్కులు, పత్రిక స్వేచ్ఛ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. మాట్లాడే హక్కు లేదన్నారు. అక్కడ తమపరిస్థితి దారుణంగా ఉందన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరీ, మన్సూర్ అలీ ఖాన్ తదితరులు ఉన్నారు.

200 కేజీల గంజాయి పట్టివేత, వ్యక్తి అరెస్టు

- జిల్లాలో ఇంత పెద్ద మొత్తంలో పట్టుబట్టడం ఇదే ప్రథమం : అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ నాగేందర్ రావు



నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్‌లో రూ.40 లక్షల విలువైన 200 కేజీల గంజాయిని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. బుధవారం తొర్రూరు ఎక్సైజ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు వివరాలు వెల్లడించారు. నెల్లికుదురు మండలంలోని లక్ష్మీపురం గ్రామం వద్ద మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బీ.కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని రంపచోడవరం నుంచి తొర్రూరు వైపు వెళుతున్న షిఫ్ట్ డిజైర్ కారు అధిక వేగంతో వెళ్లడంతో అనుమానం వచ్చిన పోలీసులు ఆ కారును వెంబడించారు. అతివేగంతో వెళ్తున్న కారు పల్టీ కొట్టింది. కారును చేజ్ చేసిన పోలీసులు వెంటనే కారును అదుపులోకి తీసుకొని తనిఖీలు చేయగా డిక్కీలో 200 కిలోల 100 ప్యాకెట్ల గంజాయిని గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకొని కారు నడుపుతున్న వ్యక్తికి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు.. ఏపీలోని నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం సిత్తాపురం గ్రామానికి చెందిన కుంచాల జయచంద్రుగా గుర్తించారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు తెలిపారు. నిందితుని ఫోన్ నెంబర్ల ఆధారంగా గంజాయి ఎక్కడికి రవాణా అవుతుంది..? ఎవరు ఆర్డర్ చేశారు..? దీని వెనుక ఎవరెవరి హస్తం ఉంది..? అన్న కోణంలో విచారణ జరుపుతున్నట్టు ఏసీపీ నాగేంద్రరావు తెలిపారు. సమావేశంలో ఏఈ ఎస్.శ్రీనివాస్ రెడ్డి, తొర్రూరు ఎక్సైజ్ సీఐ భాస్కరరావు, ఎక్సైజ్ ఎస్ఐ రవళి, జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ హరీష్, తొర్రూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ముధోల్ గురుకులంలో ఏసీబీ అధికారుల తనిఖీలు

నవతెలంగాణ-ముధోల్

ముధోల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. గురుకుల పాఠశాల నిర్వ హణ పట్ల ఆరోపణలు రావటంతో ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. బోజనశాల, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. పాఠశాల సిబ్బందిని అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట ఏసీబీ సీఐ సునీల్ గౌడ్, జాన్‌రెడ్డి సిబ్బంది ఉన్నారు.



అయోధ్యలో రామమందిరం నిర్మాణం సందర్భంగా నారాయణగూడ రాంకోటిలో శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జయప్రదంగా పూజాకార్యక్రమం.. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది

ఆహార ఉత్పత్తుల పేరుతో ఔషధాల అమ్మకం

ఆహార తయారీ లైసెన్స్‌తో నరాల వ్యాధి మందుల తయారీ

- చట్ట వ్యతిరేకంగా మార్కెట్ చేస్తున్న ఎలియన్ హెల్త్‌కేర్ ప్రయివేట్ లిమిటెడ్
- సీజ్ చేసిన ఔషధ నియంత్రణ మండలి అధికారులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారుల దాడుల పరంపర కొనసాగుతున్నది. నకిలీ మందులు, ఉచితంగా అమ్మాల్సిన మందులు బయటి మార్కెట్లో లభించడం, ఆహార ఉత్పత్తుల పేరుతో ఔషధాలు అమ్మకం తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలు ఈ దాడులు పట్టుబడుతున్నాయి. తాజాగా డ్రగ్ ఇన్ స్పెక్టర్లు చేసిన దాడిలో ఆశ్చర్యగొలిపే అంశాలు బయటపడ్డాయి. హర్యానాకు చెందిన అక్షర్ మాలిక్యులస్ ఆహార లైసెన్స్ తీసుకుని వాటి పేరుతో నరాల వ్యాధులకు ఉపయోగించి ప్రెగబలిన్, మెథిల్కొబాలమిన్ క్యాప్సుల్స్‌ను తయారు చేస్తున్నది. వీటిని సికింద్రాబాద్‌లోని తార్నాకలో ఉన్న ఎలియన్ హెల్త్‌కేర్ ప్రయివేట్ లిమిటెడ్ చట్ట వ్యతిరేకంగా మార్కెట్ చేస్తున్నట్టు గుర్తించారు. ఈ మేరకు డీసీఏ డైరెక్టర్ జనరల్ వి.బి.కమలాసన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు, ఎన్యూరాన్-పి బ్రాండ్ పేరుతో క్యాప్సుల్స్‌ను మార్కెట్ చేస్తున్నట్టు బయటపడింది. ఈ క్యాప్సుల్స్‌లో 75 ఎంజీ ప్రెగబాలిన్, 750 ఎంసీజీ మెథిత్ కోబాలమిన్ ఉన్నాయనీ, డ్రగ్స్ కాస్మోటిక్స్ యాక్ట్ ప్రకారం ఇది ఔషధం. ఇలాంటి కూర్పు కలిగిన వాటిని ఔషధాలుగా పెద్ద వయస్సు కలిగిన నరాల వ్యాధిగ్రస్తులకు (పెరిఫిరియల్ న్యూరోపతీ) చికిత్సకు ఉపయోగించవచ్చని డ్రగ్ కంట్రోలర్ జనరల్ (ఇండియా) ఆమోదించిందని తెలిపారు. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ ప్రకారం కచ్చితంగా డ్రగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాతే తయారు చేయాల్సి ఉంటుంది.

తాజాగా అధికారులు చేసిన దాడిలో 4900 క్యాప్సుల్స్ (బ్యాచ్ నెంబర్ ఎఎంఎస్ 103007 లేబుల్ కలిగినవి) సీజ్ చేశారు వీటి విలువ రూ.93 వేలు. వీటి నమూనాలను పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు. ఈ నెల 18న కరీంనగర్‌లో 30 బాక్సులను గుర్తించిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పి.కార్తీక్ భరద్వాజ్, కరీంనగర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసులుతో కలిసి సీజ్ చేశారు.

కరీంనగర్ జోన్ సికింద్రాబాద్ డీసీఏ అధికారులను అప్రమత్తం చేయడంతో మంగళవారం తార్నాకలో కార్యాలయంపై దాడి చేసి నిల్వ ఉన్న స్టాక్‌ను సీజ్ చేశారు. అయితే ఆ ఔషధంపై వారు చెబుతున్న కూర్పుకు సంబంధించినవి లేవని కార్తీక్ భరద్వాజ్ ప్రకటించారు. డ్రగ్ లైసెన్స్ లేకుండా ఔషధాలను తయారు చేసే వారికి డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ ప్రకారం అమ్మే వారికి గరిష్టంగా ఐదేండ్ల వరకు జైలు శిక్ష పడుతుందని కమలాసన్ రెడ్డి హెచ్చరించారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే..

గుడిసెవాసులపై అక్రమ కేసులు ఎత్తేయాలి : ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

జైల్లో వారిని కలిసిన ఐద్వా బృందం



నవతెలంగాణ-కరీంనగర్

పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ అన్నారు. జగిత్యాల జిల్లాలో ఇండ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకున్న పేదలపై అక్రమ కేసులు పెట్టి, తొమ్మిది మందిని కరీంనగర్ జైల్లో రిమాండ్ చేయగా.. వారిని బుధవారం ఐద్వా ప్రతినిధులతో కలిసి మల్లు లక్ష్మి పరామర్శించారు. అనంతరం ముకుందలాల్ మిశ్రాభవన్‌లో విలేకరుల సమావేశంలో లక్ష్మి మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో అధికారం చేపట్టి పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ పేదలకు డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామని ఊరించి, ఉసూరుమనిపించిందని విమర్శించారు. బీఆర్ఎస్ తీరును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే.. ఇంటి స్థలం కోసం గుడిసెలు వేసుకున్న పేదలపై ఉక్కపాదం మోపి, అక్రమ కేసులు పెట్టి, జైలులో పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నా పట్టించుకోని పాలకులు, కేవలం 60 గజాల్లో ఇంటి స్థలం కోసం గుడిసెలు వేసుకుంటే అమాయకులపై 307లాంటి అక్రమ కేసులు పెట్టడం పోలీసుల పాశవిక తీరును స్పష్టం చేస్తోందన్నారు. రాష్ట్రంలోని 69 ప్రాంతాల్లో పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్నారని, వెంటనే ఇండ్ల పట్టాలు అందజేసి, ఇండ్ల నిర్మాణాలకు రూ.5లక్షల ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదలపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఎత్తేయాలని, అరెస్టు చేసిన తొమ్మిది మందిని సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా సంఘాల మద్దతతో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ఆర్.అరుణజ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.ఆశాలత, కరీంనగర్, జగిత్యాల జిల్లాల కార్యదర్శు లు కె.నాగరాణి, పద్మ, నాయకులు ఉప్పులేటి లక్ష్మి ఉన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు.. బౌన్సర్ మృతి

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

అతివేగంగా వచ్చిన కారు ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బౌన్సర్ మృతిచెందారు. మరొకరికి గాయాలైన ఘటన హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. జూబ్లీహిల్స్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన లింగాల తారకరామ్(30) హైటెక్ సిటీ నోవాటెల్ హెూటల్‌లో బౌన్సర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం తెల్లవారు జామున పని ముగించుకుని మరో వ్యక్తి రాజుతో కలిసి బైక్‌పై ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ రోడ్ నెం.36 పెద్దమ్మతల్లి గుడి సమీపంలో తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో బైక్‌ను ఓ కారు ఢీకొట్టింది. దాంతో తారకరామ్ అక్కడికక్కడే మృతిచెందాడు. రాజుకు గాయాలయ్యాయి. ఢీకొట్టిన కారును ఆపకుండా డ్రైవర్ వెళ్లిపోయారు. రాజును స్థానికులు జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రిలో చేర్పించారు. జూబ్లీ హిల్స్ పోలీసులు ఘటనా స్థలా నికి చేరుకుని తారకరామ్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసు లు కేసు నమోదు చేసి, సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

ఉద్యోగ నియామకాలు నిలిపేయండి

- ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యాకే నోటిఫికేషన్లు ఇవ్వాలి
- చట్టసభల్లో మాదిగల ప్రాధాన్యత తగ్గించేలా కుట్రలు
- సీఎం 'రెడ్డితత్వం' విడనాడాలి :ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యేవరకు రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల ప్రక్రియ నిలిపేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. వర్గీకరణ అంశం ఢిల్లీలో కీలకదశలో ఉన్నదనీ, ప్రధాని నరేంద్రమోడీ వర్గీకరణకు అనుకూలంగా కేబినెట్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఐదు శాఖల ప్రతినిధులతో కమిటీని నియమించారని తెలిపారు. మరోవైపు ఏడుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎదుట ఈ కేసు లిస్ట్ కూడా అయ్యిందనీ, త్వరలో విచారణకు వస్తుందని చెప్పారు. ఇలాంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి, మరోసారి మాదిగ ఉపకులాలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. బుధవారంనాడిక్కడి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2011లో కేంద్రంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన ఎస్సీ కమిషన్ చైర్మెన్ పునియా వర్గీకరణపై రాజకీయపార్టీలు కూడా లేఖలు ఇవ్వాలని కోరారనీ, కానీ కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు వర్గీకరణకు అనుకూలంగా లేఖ ఇవ్వలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమిలో వర్గీకరణను వ్యతిరేకిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ వంటి రాజకీయపార్టీలు కూడా ఉన్నాయనీ, వాటిని ఎలా ఒప్పిస్తారో స్పష్టం చేయాలన్నారు. రాష్ట్రానికి వస్తున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి వర్గీకరణకు అనుకూలంగా ప్రధానికి లేఖ ఇప్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర చట్టసభల్లో మాదిగలకు ప్రాతినిధ్యం తగ్గించేలా సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఢిల్లీలో కొప్పుల రాజు, ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆసరా పెన్షన్ల పెంపును డిసెంబర్ నుంచే అమల్లోకి తేవాలనీ, ప్రయివేటు విద్యాసంస్థలు, కంపెనీల్లో రిజర్వేషన్లు వర్తింపచేయాలనీ, బీఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న ఎస్సీ, ఎస్టీ అసైన్డ్ భూముల్ని వారికే అప్పగించాలనీ, ఎస్సీ, ఎస్టీ ఉపకులాలు, తెగలవారీగా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని కోరారు.

ఆర్టీసీకి మహాలక్ష్మి సొమ్ము పూర్తిగా చెల్లించండి

- ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయండి
- రవాణామంత్రికి టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ బృందం వినతి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీకి 'మహాలక్ష్మి' స్కీం సొమ్మును పూర్తిగా చెల్లించాలని టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) బృందం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేసింది. బుధవారం ఫెడరేషన్ అధ్యక్షులు వీరాంజనేయులు నేతృత్వంలో ఉపాధ్యక్షులు సత్తరి కృష్ణ, కార్యదర్శి జీ రవీందర్‌రెడ్డి తదితరులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రుల్ని కలిసి వినతిపత్రాలు సమర్పించారు. 2024-25 వార్షిక బడ్జెట్‌లో ఆర్టీసీ అభివృద్ధి, కార్మిక సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. 'మహాలక్ష్మి' మహిళలకు ఉచిత ప్రయాణం సొమ్మును మూడు నెలల ముందే ఆర్టీసీలో జమ చేయాలని సూచించారు. ఆర్టీసీని లాభనష్టాల కోణంలో కాకుండా ప్రజారవాణా సంస్థగా పరిగణించాలని కోరారు. మహాలక్ష్మి (మహిళలు ఉచిత ప్రయాణం) పథకం అమలు వల్ల నెలకు దాదాపు రూ.450 కోట్ల ఆదాయాన్ని ఆర్టీసీ భౌతికంగా కోల్పోతున్నదనీ, ఈ సొమ్ము సంవత్సరానికి దాదాపు రూ.5,400 కోట్లు అవుతుందని తెలిపారు. ఈ మొత్తం సొమ్మును రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించి, ప్రతి నెలా 5వ తేదీ నాటికి రీయింబర్స్‌మెంట్ చేయాలని కోరారు. అన్ని గ్రామాలకు బస్సులు నడిపేందుకు వీలుగా మూడువేల బస్సుల కొనుగోలుకు నిధులు కేటాయించాలనీ, ఫిట్‌నెస్ గడువు ముగిసిన బస్సుల స్థానంలో కొత్త బస్సుల కొనుగోలు కోసం దాదాపు రూ. 1,775 కోట్లు అవసరమనీ, ఆ సొమ్మును బడ్జెట్‌లో కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ అభివృద్ధికి వార్షిక బడ్జెట్లో మరో రెండు శాతం నిధులు కేటాయించాలనీ, గతంలో బడ్జెట్లో కేటాయించిన సొమ్ము మొత్తాన్ని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీపై విధిస్తున్న అన్ని పన్నులు రద్దు చేయాలనీ, సంస్థ అప్పుల్ని ప్రభుత్వ ఈక్విటీగా మార్పు చేయాలని కోరారు. 2013లో జరిగిన వేతన ఒప్పంద బకాయిలను 8.75 శాతం వడ్డీతో ఇప్పటి వరకు లెక్కించి చెల్లించాలనీ, కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోలో ప్రస్తావించినట్టు 2017, 2021 సంవత్సరాల వేతన ఒప్పందాలు చేసి, బకాయిలతో వాటిని నగదుగా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఉద్యోగులకు సంస్థ బకాయిపడిన 173 నెలల కరువు భత్యం చెల్లించాలనీ, క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీకి ఇవ్వాల్సిన దాదాపు రూ.1,200 కోట్లు ఇవ్వాలనీ, యాజమాన్యం వాడుకున్న పీఎఫ్ ట్రస్ట్ నిధులు రూ.1,400 కోట్లు సొమ్మును జమ చేయాలని కోరారు. ఎస్ఆర్‌బీఎస్. ఎస్‌బీటీ నిధులను ఆయా ట్రస్టులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.



గవర్నర్ తమిళిసైను మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

కొత్తూరు ప్రమోద్ కుమార్‌కు ఓయూ డాక్టరేట్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉస్మానియా యూనివర్సిటీ సమాజశాస్త్ర విభాగం నుంచి కొత్తూరు ప్రమోద్ కుమార్ డాక్టరేట్ అందుకున్నారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పరాంకుశం వెంకట రమణ పర్యవేక్షణలో "షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల అభివృద్ధిలో విద్యా పథకాల ప్రభావం" (స్పెషల్ రిఫరెన్స్ వరంగల్) అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథానికిగానూ ప్రమోద్ కుమార్‌కు యూనివర్సిటీ ఈ పట్టాను ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

వికారాబాద్‌లో నేవీ రాడార్ స్టేషన్

- దామగూడెం ఫారెస్ట్‌లో 1,174 హెక్టార్ల భూములు బదిలీ
- సీఎంతో తూర్పు నావికా దళం అధికారుల భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వికారాబాద్ జిల్లాలో భారత నావికా దళం వీఎల్ఎఫ్ కమ్యూనికేషన్ స్టేషన్‌ను నెలకొల్పనున్నట్టు తూర్పు నావికాదళం అధికారులు తెలిపారు. దేశంలోనే ఇది రెండో రాడార్‌గా నిలుస్తుందనీ, నౌకలు, జలాంతర్గాములతో సంభాషించేందుకు నావికాదళం వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్ స్టేషన్‌ను ఉపయోగిస్తుందని వివరించారు. వికారాబాద్ మండలం పూడూరు సమీపంలోని దామగూడెం అటవీ ప్రాంతంలో ఈ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. తమిళనాడులోని తిరునెల్వేలిలోని ఐఎన్ఎస్ కట్టబొమ్మన్ రాడార్ స్టేషన్ దేశంలోనే మొదటిదనీ, 1990 నుంచి అది నావికా దళానికి సేవలందిస్తున్నదని పేర్కొన్నారు. రెండో రాడార్ స్టేషన్ ఏర్పాటుకు తెలంగాణ అనువైన ప్రాంతంగా విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ గుర్తించిందనీ, 2010 నుంచి నావికా దళం ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నదని వివరించారు. బుధవారం కమాండర్ కార్తీక్ శంకర్, సర్కిల్ డీఈవో రోహిత్ భూపతి, కెప్టెన్ సందీప్ దాస్ ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డిని కలిశారు. వికారాబాద్ డీఎఫ్‌వో, నావల్ కమాండ్ ఏజెన్సీ అధికారులు అటవీ భూముల బదిలీ ఒప్పందంపై సంతకాలు చేశారు. దామగూడెం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని 1,174 హెక్టార్ల అటవీ భూమిని నేవీకి అప్పగించారు. ప్రతిపాదించిన అటవీ ప్రాంతంలో ఒక ఆలయం ఉంది. దీనికి ఇబ్బంది తలెత్తకుండా, ఇతరులను అనుమతించేందుకు నేవీ అంగీకరించింది. ఇక్కడ నేవీ స్టేషన్‌తో పాటు ఏర్పడే టౌన్‌షిప్‌లో స్కూళ్లు, ఆస్పత్రులు, బ్యాంకులు, మార్కెట్లు ఉంటాయి. ఈ నేవీ యూనిట్‌లో దాదాపు 600 మంది నావికాదళంతో పాటు ఇతర సాధారణ పౌరులుంటారు. దాదాపు 2,500 నుంచి 3 వేల మంది ఈ టౌన్‌షిప్‌లో నివసిస్తారు. విస్తృతంగా మొక్కలు నాటి పెంచడం ద్వారా ఈ ప్రాంతంలో జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు తగిన చర్యలు చేపడుతారు. ఈ ప్రాజెక్టులో భాగంగానే దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ చుట్టూ దాదాపు 27 కి.మీ రోడ్డు నిర్మిస్తారు. 2027లో ఈ కొత్త వీఎల్ఎఫ్ సెంటర్ పూర్తవుతుందని నేవీ అధికారులు తెలిపారు.

ట్రాక్టర్ కవాతు, గ్రామీణ బంద్‌కు మద్దతివ్వండి

- రైతు, కార్మిక వేదిక పిలుపు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జనవరి 26 ట్రాక్టర్, వాహన కవాతు, ఫిబ్రవరి 16న కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌కు మద్దతివ్వాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం), కేంద్ర కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక పౌర సమాజాన్ని కోరాయి. ఈ మేరకు ఎస్‌కేఎం, కార్మిక సంఘాలు బుధవారం ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశాయి.జీవనోపాధి సమస్యలను జాతీయ ఎజెండాలోకి తీసుకురావడానికి మద్దతునివ్వాలని విద్యార్థులు, యువత, మహిళలు, చిరు వ్యాపారులు, జర్నలిస్టులు, సాంస్కృతిక కార్యకర్తలు తదితర అన్ని వర్గాలకు ఎస్‌కేఎం, కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేశాయి. కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక, దేశ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్, జనవరి 26న జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, వాహన కవాతుకు ఎస్‌కేఎం ఇచ్చిన పిలుపుకు కేంద్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్‌లు, అసోసియేషన్‌లు మద్దతునిచ్చాయి.

'మోడీ ప్రభుత్వంలో ప్రజలపై కార్పొరేట్, మతతత్వ, నిరంకుశ దాడి పెరుగుతున్న సందర్భంలో రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, లౌకికవాదం, సోషలిజం వంటి ప్రాథమిక సూత్రాలను కాపాడటానికి ప్రజల విస్తృత ఐక్యత అనివార్యం. కాబట్టి, కార్పొరేట్ దోపిడీని అంతం చేసి రిపబ్లిక్ ఆఫ్ ఇండియా సెక్యులర్ డెమోక్రటిక్ క్యారెక్టర్‌ను కాపాడటానికి ఈ పోరాటానికి మద్దతునివ్వాలని అన్ని లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను అభ్యర్థిస్తున్నాం. విద్యార్థులు, యువత, మహిళలు, ఉపాధ్యాయులు, వైద్యులు, న్యాయవాదులు, నిపుణులు, చిన్న వ్యాపారులు, ట్రక్ ఆపరేటర్లు, చిన్న, మధ్యతరహా వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, పెన్షనర్లు, సామాజిక ఉద్యమాలు, కళ, సంస్కృతి, సాహిత్య రంగాల్లోని అన్ని విభాగాల వారు మద్దతుగా నిలవాలని అభ్యర్థిస్తున్నాం' అని పేర్కొన్నాయి. 'మోడీ ప్రభుత్వం అన్ని పంటలకు సీ2 ప్లస్ 50శాతం కూడిన కనీస మద్దతు ధర హామీతో కూడిన సేకరణ చేయాలి. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను తొలగించి, ఆయనపై కేసు నమోదు చేయాలి. చిన్న, మధ్యస్థ వ్యవసాయ కుటుంబాలకు రుణభారం నుంచి విముక్తి కోసం సమగ్ర రుణమాఫీ చేయాలి. కార్మికులకు నెలకు రూ. 26 వేలు కనీస వేతనం ఇవ్వాలి. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి. ప్రాథమిక హక్కుగా ఉపాధి హామీని అమలుచేయాలి. పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలి. రైల్వే, రక్షణ, విద్యుత్ సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. ఉద్యోగాల్లో కాంట్రాక్టీకరణ రద్దు చేయాలి. టెర్మ ఉద్యోగాలను రద్దు చేయాలి' వంటి డిమాండ్లను నెరవేర్చే వరకు ఉమ్మడి పోరాటం కొనసాగుతుందని ఎస్‌కేఎం, కేంద్ర కార్మిక సంఘాలు తెలిపాయి.

బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలి

అశ్రీత ఎన్ గో ఫౌండేషన్



నవతెలంగాణ-హాయత్ నగర్

సమాజంలో బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కూడా కృషి చేస్తేనే బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తారని అశ్రీత ఎన్ గో ఫౌండేషన్ సామాజిక కార్యకర్త పద్మ సూచించారు. బుధ వారం బాలికల జాతీయ దినోత్సవం సందర్భంగా హాయత్‌నగర్‌లో ఉన్న వివేకానంద స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఒకప్పుడు మహిళాలు ఇంటికే పరిమితం అయ్యేవారని, ప్రస్తుత పరిస్థితుల్లో పురుషులకు ధీటుగా స్త్రీలు రాణించడం, విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాలలో ముందున్నారన్నారు. ఇక బాల్య వివాహాలు రూపుమాపేందుకు కూడా నడుం బిగించాలని కోరారు. హేమలత, సరిత, శివ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల హామీలను డోర్ టు డోర్ ప్రచారం చేయాలి

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపదాస్ మున్షీ



నవతెలంగాణ-హాయత్ నగర్

రాష్ట్రంలో 14,500 అత్యధిక సభ్యత్వాలను నమోదు చేసి మొదటి స్థానంలో నిలిచిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కిడి శివ చరణ్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీ దీపదాస్ మున్షీ, రాజ్యసభ ఎంపీ, సీ.డబ్ల్యూ.సీ మెంబర్ సయ్యద్ నజీర్ హుస్సేన్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధు యాష్కి , సీనియర్ నాయకులు జగ్గా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి గాంధీ భవన్‌లో శివచరణ్ రెడ్డి బుధవారం సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ కరెన్సీ పేరుతో మోసం చేస్తున్న

విదేశీ ముఠా అరెస్ట్..

- 25లక్షల నకిలీ కరెన్సీ, 3ఫోన్‌లు, రసాయన పదార్థాలు స్వాధీనం..

నవతెలంగాణ-హాయత్‌నగర్

వాట్సాప్ చాటింగ్ ద్వారా నకిలీ కరెన్సీ నోట్లు 1:5నిష్పత్తిలో బహిరంగ మార్కెట్‌లో చలామణి చేస్తున్న విదేశీ ముఠా గుట్టును రాచ కొండ మల్కాజిగిరి పోలీసులు, మల్కాజిగిరి ఎస్‌ఓటీ పోలీసులు సంయుక్తంగా కలిసి రట్టు చేశారు. బుధవారం ఎల్ బి నగర్‌లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మీడియాకు వివరాలు వెల్లడించారు. విదేశాలకు చెందిన డేవిడ్ ఒక వెరిఫైడ్ క్లోన్ క్రెడిట్ కార్డ్ గ్రూపు నుండి మేడిపల్లికి చెందిన జోమాటో డెలివరీ బాయ్‌కి వాట్సప్ మెసేజ్ రావడంతో ఆ గ్రూపులోఉన్న కామెరూన్ దేశానికి చెందిన కొంబీ ఫ్రాంక్ సెడ్రిక్ ఇతను 2020 నుంచి ఢిల్లీలో ఉంటున్నాడు. మాలి దేశానికి చెందిన గోయింటా సౌంగా ఇతను ప్రస్తుతం బెంగుళూరులో ఉంటున్నాడు. రోలెక్స్, జోసెఫ్‌లు గ్రూపు లో ఉన్నారు. ఫిర్యాదుదారుడు ఆ గ్రూపులో డేవిడ్‌తో చాటింగ్ చేయడం ప్రారంభించాడు. తన వద్ద రూ.500ల నకిలీ కరెన్సీ నోట్లు ఉన్నాయని ఒరిజినల్ రూ.500ల నోట్లు ఇస్తే 1:5నిష్పత్తిలో తన వద్ద ఉన్న రూ.25లక్షల రూ.500ల నోట్లు ఇస్తామని డేవిడ్ ఫిర్యాదుదారుడికి చెబుతాడు. రసాయన ద్రావణంలో ముంచి నప్పుడు నల్ల కరెన్సీ ఒరిజినల్ కరెన్సీగా మారే ప్రక్రియ గురుంచి రోలెక్స్ వచ్చి డెమో ఇస్తాడని డేవిడ్ ఫిర్యాదు దారుడికి చెప్పాడు.



29-12-2023న మెహిదీపట్నంలో డెమో ఇచ్చేందుకు కెమికల్స్, బ్లాక్ కలర్ నోట్లు తెచ్చి ఆ కెమికల్స్ తో సొల్యూషన్స్ తయారు చేసి ఆ లిక్విడ్ ద్రావనంలో ఒరిజినల్ రూ.500ల నోటును బ్లాక్ కలర్ నోటుగా మర్చి ఒరిజినల్ నోటుగా మారినట్లు చూపాడు. దానిని నమ్మిన బాధితుడు ఈనెల 5న తన స్నేహితులైన సురేష్, జనార్ధన్ లతో కలిసి రూ.5లక్షల అసలు నోట్లకు బదులుగా రూ.25లక్షల నకిలీ నోట్లతో పాటు, రసాయన పదార్థాలను ఇంటికి వచ్చి నేరస్తులు ఇచ్చిన వాటిని డెమో చేయగా అవి ఒరిజినల్ నోట్లుగా మారకపోవడంతో మోసపోయామని భావించి పోలీసులను ఆశ్రయించగా బుధవారం మల్కాజిగిరి లోని ఆనంద్ బాగ్ వద్ద కొంబీ ఫ్రాంక్ సెడ్రిక్, గోయింటా సౌంగాలను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో పోలీసులు విచారణ చేపట్ట గా నిందితుల వద్ద నుండి రూ.25లక్షల నకిలీ నల్ల కాగితాలు, రసాయన పదార్థాలు, 3సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఆయన వెంట మల్కాజిగిరి ఎస్‌ఓటీ డీసీపీ గిరిధర్, ఎల్ బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, మల్కాజిగిరి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ ఓటీ ఇన్‌స్పెక్టర్ రాములు, టాస్క్‌ఫోర్స్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ నోట్లను మార్చే విధానం..

మొదటగా ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేసి అందులో కొందరు అమాయకులను గ్రూప్ లో యాడ్ చేస్తారు. బాధితులు ఒరిజినల్ నోట్లు ఇస్తే వాటికి 1:5నిష్పత్తిలో నకిలీ నోట్లు ఇస్తామంటారు. మత్తు పదార్థాన్ని కొంత ఒక గిన్నెలో తీసుకుని ముందుగా ఒరిజినల్ నోట్లకు ఆ రసాయన పదార్థాలు పూసి, వారి ముందే ఆ నోటును కడిగితే ఒరిజినల్ నోటుగా మారుతుందని బాధితులను నమ్మిస్తారు. అలా నమ్మబలికి ఒరిజినల్ నోట్లు తీసుకుని అక్కడి నుంచి పరారవుతారు. ఈ నేరస్తులపై ఇతర దేశాల్లో కూడా కేసులు నమోదైయిన్నట్లు సమాచారం.

కార్మికులపై కుట్రలు బీజేపీకి తగదు



- ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె, పారిశ్రామిక బంద్‌ను జయప్రదం చేయండి
- సౌత్ కమిటీ కార్యదర్శి శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-ధూల్‌పేట్

కార్మికులపై కుట్రపూరితంగా వ్యవహరిస్తూ మోసం చేయడం బీజేపీకి తగదనీ సీఐటీయు సౌత్ కమిటీ కార్య దర్శి శ్రావణ్ కుమార్ అన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెను, పారిశ్రామిక బంద్‌ను జయప్రదం చేయాలని కార్వాన్ జోన్ లంగర్ హౌస్ లేబర్ అడ్డా వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారులకు వచ్చి పది ఏళ్ల పూర్తయినా రైతాంగం, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. భారత్ వెలిగిపోతుందని అచ్చేదిన్ అయేగా అంటూ ప్రజలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వ గురు.. ఆత్మనిర్భర్ భారత్ మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఒరిగేదేమీలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైయి వేట్ పరం చేస్తూ నిర్దాక్షిణ్యంగా కుట్రలు పనిందన్నారు. దీంతో ఉద్యోగ కల్పన పడిపోయి, నిరుద్యోగం గతం 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందన్నారు. నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సమస్యలకు లాభాలు పెరిగాయనీ, వారికి కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు మాఫీ చేసిందన్నారు. కార్మికులకు, ఉద్యోగాలకు కనీస వేతనాలు అమలు చేయక పోవడం ఇందుకు నిదర్శనమన్నారు. ప్రశ్నించే మీడియాను లొంగ తీసుకొని అణచివేస్తుందన్నారు. కార్మికులు, రైతులు, కూలీలు, సాధారణ ప్రజానీకం అర్థం చేసుకోవాలని కోరారు. సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయకుండా ప్రజలను దారి మళ్ళించి, ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నాలు మానుకోవాలని లేని యెడల రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కృషి పై చేపట్టిన సమ్మెను కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. .ఈ కార్యక్రమంలో సీఐటీయు హైదరాబాద్ సౌత్ కమిటీ అధ్యక్షురాలు ఎం .మీనా, నగర నాయకులు జి.విఠల్, కార్వాన్ జోన్ కన్వీనర్ కళ్యాణ్, పి ఎస్ ఎం కార్మికులు నరసింహ, కాశి తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపు వాయిస్ సందేశాలు పంపిన వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-హాయత్ నగర్

వాట్సాప్ ద్వారా మహిళను వేధించిన వ్యక్తిని రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వాట్సాప్ సోషల్ మీడియా ద్వారా అసభ్యకరమైన, బెదిరింపు వాయిస్ సందేశాలు పంపడం ద్వారా ఒక మహి ళను వేధించిన అపర్సన్‌ను సైబర్ క్రైమ్స్ సెల్ రాచకొండ అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కాజీపేట, వరంగల్ కు చెందిన తోట పవన్ ప్రయివేటు ఉద్యోగి వాట్సాప్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తుల నుంచి అసభ్యకరమైన, బెదిరింపు వాయిస్ సందేశాలు వస్తున్నాయని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. నంబర్‌ను బ్లాక్ చేసిన తర్వాత కూడా ఆమెకు వేర్వేరు వాట్సాప్ నంబర్‌ల ద్వారా ఒకే రకమైన వాయిస్ మెసేజ్‌లు వస్తున్నాయి. ఇలా ఫిర్యాదుదారుని వేధించాడు. ఫిర్యాదు ఆధారంగా, దర్యాప్తు చేపట్టిననిందితుడు తోట పవన్ 2013 సంవత్సరంలో బాధితురాలి కుమారుడిని పాఠశాలలో దింపుతున్నప్పుడు ఫిర్యాదుదారుని కలిశాడని వెల్లడైంది. తర్వాత ఆమె కాంటాక్ట్ నంబర్ తీసుకుని ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. తన ప్రేమను అంగీ కరించాలని బాధితురాలికి పలుమార్లు ప్రతిపాదనలు చేసి నా ఆమె వివాహిత కావడంతో నిరాకరించింది. నిందితుడు చాలా కాలం నుండి తిరస్కరించబ డటంతో, అతను ఆమెపై పగ పెంచుకుని వివిధ వాట్సాప్ నంబర్ల ద్వారా అసభ్యకరమైన బెదిరింపు వాయిస్ సందేశాలను పంపడం ప్రారంభించాడు. పిర్యాదురాలి తల్లిదండ్రులతో మాట్లాడేం దుకు సానుభూతి పొంది సాధారణ ప్రజల నుండి వేర్వేరు వాట్సాప్ నంబర్‌లను సేకరించారు. వివిధ వాట్సాప్ రిజిస్ట్రేషన్‌ల కోసం వారి నుండి ఓ టీ పీలను సేకరించారు. దర్యాప్తు సమయంలో అన్ని సాంకేతిక సాక్ష్యాలను సేకరిం చి, డేటాను విశ్లేషించి, బుధవారం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు.

ఐటీ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు శుభాకాంక్షలు

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్ పేట్

రాష్ట్ర ఐటీ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబును బుధ వారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కలసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి తమ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,కార్పొరేటర్ పి.సుదర్శన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు బాబు,నాయకులు ఎర్ర జైహింద్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

108 ఈఎంఆర్‌ఐలో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-హాయత్ నగర్

108 ఈఎంఆర్‌ఐ-హెచ్ ఈఆర్‌ఎఫ్‌లో ఆపరేటర్ ఎస్క్యూటర్ గా పని చేయుటకు అభ్యర్థుల నుండి నేరుగా దరఖాస్తులు కోరుతున్నట్లు రంగారెడ్డి జిల్లా ప్రోగ్రాం అధికారి వసంత్ తెలిపారు. ఏదైనా బీటెక్ ఒక సంవత్సరం అనుభవం కల్గి ఉండాలి. ఆపరేషన్స్ ఎస్క్యూటర్స్ ఈనెల 22 నుండి 25వరకు ఇంటర్వ్యూలను ఈఎంఆర్‌ఐ కార్యాలయం గుండ్ల పోచం పల్లి, మేడ్చల్ మల్కాజిగిరిలో నిర్వహిస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం4గంటలకు వరకు ఎంపికైన అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేస్తామని వెల్లడించారు.

థియేటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ధూల్ పేట్

తెలంగాణ సినిమా థియేటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం నూతన క్యాలెండర్‌ను ఈశ్వర్ థియేటర్‌లో థియేటర్ యజమాన్యం, కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సినిమా థియేటర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు మారన్న, పుల్లారావు, అరుణ్, సుధాకర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముఖ్య సలహాదారుడుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని బుధవారం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రభుత్వ స్థలంలో నిర్మాణం ఆపాలని కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-హాయత్ నగర్

గత ప్రభుత్వంలో విచ్చల విడిగా సర్కారు భూములను కబ్జా చేసిన కూడా రెవిన్యూ అధికారులు వారికి వత్తాసు పలుకుతూ వచ్చారని కొత్త ప్రభుత్వంలో నైనా కబ్జాల నుండి సర్కారు భూములను కాపాడాల ని బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్‌కు పాతూరి శ్రీధర్ గౌడ్ ఫిర్యాదు చేశారు. సరూర్ నగర్ మండలంలోని నాగోల్ డివిజన్ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 5లో చంద్రకళ రెడ్డి అనే మహిళ తప్పుడు నివేదికలతో తప్పుడు పట్టాలను చూపుతూ ఆమె బంధు వులకు 200గజాల స్థలంలో నిర్మాణం చేస్తున్నారని పలు మార్లు స్థానిక రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన ఉప యోగం లేదని, ఉన్నతాధికారులు స్పందించి అట్టి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని వినతిలో పేర్కొన్నారు.

ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ పాత్ర కీలకం



నవతెలంగాణ-హాయత్‌నగర్

ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చడంలో డ్రైవర్‌ల కీలకమైనదని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బాలు చౌహాన్ అన్నారు. బుధ వారం డ్రైవర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ 1,2 డిపోల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ బాలుచౌహాన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు డ్రైవర్ ఆర్టీసీ సంస్థకు ప్రయాణికులకు వారధి లాంటి వారన్నారు. రోడ్లపై బస్సులు నడపడం కత్తి మీద సాము లాంటిదని, ఆర్టీసీ సంస్థలో అందరి ఉద్యోగాల కన్నా డ్రైవర్ ఉద్యోగం కష్టసాధ్యమైందన్నారు. ఎండా వాన చలిని సైతం లెక్కచేయకుండా విధినిర్వహణలో ముందుకు సాగుతూ డ్రైవర్లు తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తారన్నారు. మహాలక్ష్మి స్కీం నేపథ్యంలో నిత్యం 50 లక్షల మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేంవేస్తున్న డ్రైవర్ సోదరులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తమ తమ సర్వీస్‌లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విధులు నిర్వహించిన ఉత్తమ డ్రైవర్‌లు హాయత్ నగర్ 1 డిపో శంకరయ్య, వీ ఎం. రెడ్డి, హాయత్ నగర్ 2 డిపో డ్రైవర్లు,వెంకట రెడ్డి, మోహన్ రెడ్డికి శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్‌లు విజయ్, శ్రీనివాస్, సహాయ మేనేజర్ లు విజయ కుమారి, రమాదేవి, శ్రీనివాస్, శ్యామ్ సుందర్, మైస. నరేష్, వీర స్వామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తల్లి జ్ఞాపకార్థం సామాజిక సేవా కార్యక్రమాలు

స్వంత నిధులతో 10 రామిడి కళావతి స్మారక భవనాల నిర్మాణాలు



నవతెలంగాణ, బడంగ్ పేట్

రామిడి రాంరెడ్డి తన తల్లి జ్ఞాపకార్థం పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు 10 రామిడి కళావతి స్మారక భవనాలను లక్షలాది రూపాయలతో నిర్మాణాలను పూర్తి చేయటం జరిగిందని అల్మాస్ గూడ మాజీ సర్పంచ్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి తెలిపారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడ 26వ డివిజన్ పరిధిలో తిరుమల నగర్ కాలనీలో తల్లి రామిడి కళావతి వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థం నిర్మాణం పూర్తి చేసిన నూతనంగా నిర్మాణం చేసిన రామిడి కళావతి స్మారక భవనాన్ని స్థానిక కార్పొరేటర్ రామిడి కవిత రాంరెడ్డితో కలిసి భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిపై ఉన్న అభిమానం, ప్రేమకు గుర్తుగా తన జీవితాంతం పేదల కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే అనేక సామాజిక సేవా, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. అల్మాస్ గూడలో పరిధిలో ఉన్న అన్ని కాలనీలలో స్మారక భవనాలను, స్మశాన వాటికలో షెడ్లను, పేద విద్యార్థులకు చదువు కోసం ఆర్థిక సహాయం తదితర అనేక సేవా కార్యక్రమాలను చేయటం జరిగిందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామిడి ప్రతాప్ రెడ్డి, కుటుంబ సభ్యులు, తిరుమల నగర్ కాలనీ అధ్యక్షులు పుల్లారెడ్డి, వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీని కలిసిన షేక్ అక్బర్



నవతెలంగాణ-ఎల్బీనగర్ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు షబ్బీర్ అలీని మంగళవారం గాంధీ భవన్‌లో మలక్‌పేట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ షేక్ అక్బర్ కలిసి అభినందనలు తెలిపారు. బడుగు, బల హీన వర్గాల అభివృద్ధి కి షబ్బీర్ అలీ సేవలు ఎంతో అవసరం అన్నారు.

ఘనంగా శ్రీరాముని దివ్య మంగళనీరాజనం



నవతెలంగాణ-హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని డి.ఆర్.డి.ఎల్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అయోధ్య లో రామ చంద్రుని విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవ శుభ సందర్భంగా శ్రీరామునికి దివ్య మంగళ నీరాజనం అనే భక్తిపూర్వక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాలనీ ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామునికి సామూహిక మంగళ హారతి సమర్పించారు. చిన్నారులు అక్షయ, మనస్విని చేసిన నృత్య ప్రదర్శన, అనంతరం కాలనీ సభ్యులచేత నిర్వహించిన భజన అందరినీ ఆకట్టుకున్నాయి. కాలనీ అధ్యక్షులు రాంప్రసాద్ రావ్, సెక్రటరీ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన అన్ని ఉత్సవాలను కాలనీలో నిర్వహిస్తున్నామని, ప్రత్యేకంగా సర్వ మానవాళి శ్రేయస్సు కోరి అయోధ్యలో జరుగుతున్న ఉత్సవానికి ప్రతిరూపంగా తాము కూడా తమ కాలనీలో శ్రీరాముని ఆగమన ఉత్సవం నిర్వహించామన్నారు. ఇందులో పాల్గొన్న కాలనీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ ఉత్సవానికి రాజు గుప్త, రవీందర్ గుప్త ప్రసాదం సమర్పించగా, దెంది రామ చంద్రా రెడ్డి కాషాయ జెండాలు పంపిణీ చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతాం

కాంగ్రెస్ ఇన్‌చార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-చైతన్యపురి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పద్మావతి కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిలుగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, పీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజాపాలనలో భాగంగా అభయ హస్తం పథకాలు ప్రజలకు అందేవిధంగా చూడాలని కాలనీల అభివృద్ధి, సంక్షేమం పథకాలు పేద ప్రజలకు అందేవిధంగా చూడాలని 25న మధ్యాహ్నం ఎల్‌బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ ఇన్‌చార్జీల సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా వస్తున్నందున బూత్ ఇన్‌ఛార్జి లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి కొరకు జెండాను మోసిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పున్న నిర్మలా, డివిజన్ మహిళా అధ్యక్షురాలు చిలుకూరి లక్ష్మీ రామాచారి, హరిపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ గుప్త, తల్లాటి రమేష్ నేత, శివ, పున్న రమేష్, జెల్ల జగన్నాథం, నగేష్, నాయకులు, మహిళలు,బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మోకాలి మార్పిడిలో విప్లవాత్మక టెక్నాలజీ

- '3డీ ఆగ్మెంటెడ్ రియాలిటీ గ్లాసెస్'
- ఈ ప్రక్రియ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి శస్త్రచికిత్సను నిర్వహించిన ఒమేగా హాస్పిటల్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మోకాలి మార్పిడిలో విప్లవాత్మక టెక్నాలజీ 3డీ ఆగ్మెంటెడ్ రియాలిటీ గ్లాసెస్ ప్రక్రియ ద్వారా మొట్ట మొదటి శస్త్రచికిత్సను ఒమేగా హాస్పిటల్స్ విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ ఆదిత్య కపూర్ విలేకరులతో మాట్లాడారు. ఆర్థరైటిస్ సమస్యలతో బాధపడే వారి సంఖ్య నానాటికి పెరిగిపోతోం దని, అందులోను ఇది భారతీయులలో మరింతగా కనిపిస్తోందన్నారు. కొన్ని సందర్భాలలో తమ దైనందిన కార్యక్రమాలు కూడా చేసుకోలేని పరిస్థితి తలెత్తుతోందని పేర్కొన్నారు. మెడికల్ రంగం వేగంగా అభివద్ధి చెందుతున్న తరుణంలో అందుబాటులోకి వస్తున్న అత్యాధునిక టెక్నాలజీల ద్వారా శస్త్ర చికిత్సలు చేయడం కూడా సులభ తరమయ్యాయన్నారు. శస్త్రచికిత్సలు పెరగడంతో కొత్త యూజర్ ఫ్రెండ్లీ టెక్నాలజీలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఇక మోకాలి మార్పిడి అనేది ఆధునిక వైద్య చరిత్రలో అత్యంత సాధారణమైన, ఖచ్చితత్వంతో విజయ వంతంగా నిర్వహించగలుగుతున్నామన్నారు. మోకాళ్ళ మార్పిడికి ప్రస్తుతం ఫ్రాన్స్ దేశంలో అందుబాటులో ఉన్న అత్యాధునిక "3డి ఆగ్మెంటేడ్ రియాలిటీ- గ్లాస్సెస్" టెక్నాల జీని ఒమేగా హాస్పిటల్స్ లో అందుబాటులోకి తెచ్చామని డాక్టర్ ఆదిత్య కపూర్ తెలిపారు. ఈ టెక్నాలజీ ద్వారా తానూ ఓ 60 సంవత్సరాల మహిళకు విజయవంతగా మోకాళ్ళ మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించామని, ఇది తెలుగు రాష్ట్రాల్లోనే మొట్ట మొదటిదని ఆయన తెలిపారు. మంగళవారం శస్త్ర చికిత్స నిర్వహించామని బుధవారం ఆమెను డిశ్చార్జ్ చేస్తున్నామని తెలిపారు. కేవలం ఒక్క రోజులోనే పూర్తిగా కోలుకుని నడవగలుగుతుందని ఆయన వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పద్ధతుల్లో ఆపరేషన్ థియేటర్‌లో సర్జరీల సమయంలో సర్జన్ మానిటర్లను చూస్తూ సర్జరీ నిర్వహి స్తారని.. అయితే ఈ నూతన విధానంలో కేవలం 3డి గ్లాస్సెస్‌ను ధరించి సర్జరీ పూర్తి చెయ్యవచ్చని తెలిపారు. సర్జరీ సమయంలో 3డీ స్మార్ట్ గ్లాసెస్లకు పొందుపరిచిన కెమెరా ద్వారా మిల్లీమెట్రిక్ ఖచ్చితత్వంతో శస్త్రచికిత్స ప్రదేశాన్ని గుర్తించడమే గాక ప్రత్యేక అల్గారిథమ్‌ల ద్వారా సులభతరం చేసి ఇమేజ్ లను, సర్జరీ నిర్దిష్ట మార్కర్లను క్యాప్చర్ చేస్తుందన్నారు. (క్యూ ఆర్-కోడ్) ద్వారా పరికరాల 3డీ కోఆర్డినేట్లను నిశితంగా అంచనావేసి నావిగేషన్ సమాచారాన్ని సర్జన్ ధరించిన గ్లాస్సెస్‌లో ప్రదర్శించడం జరుగుతోందన్నారు. దీని ద్వారా శస్త్రచికిత్స సులభతరంగా పూర్తిచెయ్యవచ్చన్నారు. మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న వారికి ఈ టెక్నాలజీ ఒక వరం లాంటిదని , శస్త్రచికిత్స సమయంలో అతితక్కువ రక్త స్రావం, చిన్న గాటుతో నిర్వహిస్తునందున రోగి అతి తక్కువ సమయంలోనే కోలుకుని నడవగలుగుతాడని డాక్టర్ ఆదిత్య కపూర్ వివరించారు.



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-కీసర

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అబ్దుల్ సత్తార్ అనే వ్యక్తి నాగారం సత్యనారాయణ కాలనీలో నివాసం ఉంటున్నాడు. తన ద్విచక్ర వాహనంపై కీసర నుంచి కీసరగుట్ట దారిలో వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులకు సమాచారం తెలియడంతో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు సన్మానం





నవతెలంగాణ-కీసర

రాష్ట్ర మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను కాంగ్రెస్ కీసర మండల నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మంచాల ప్రవీణ్ కుమార్, నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ పంగ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే టెర్మినల్ పనులను నాణ్యతతో చేపట్టాలి



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీ.ఎస్. బోస్

నవతెలంగాణ-కాప్రా

నూతనంగా నిర్మిస్తున్న చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులను నాణ్యతతో నిర్మించాలని, ఎంఎంటీఎస్ రైల్వే సేవలను చర్లపల్లి నుంచి యాదగిరిగుట్ట వరకు పొడిగించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీ.ఎస్. బోస్ డిమాండ్ చేశారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులను సీపీఐ బృందం సభ్యులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వీ.ఎస్. బోస్ మాట్లాడుతూ.. ప్రజా సౌకర్యం కోసం నిర్మిస్తున్న రైల్వే టెర్మినల్ పనులు వేగంగా జరుగుతున్నప్పటికీ, నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రజలు, ప్రయాణికుల సౌకర్యం కోసం మరుగుదడ్లు నిర్మించాలని పేర్కొన్నారు. టెర్మినల్‌లో ఎంఎంటీఎస్ రైల్వే ట్రాక్ పనులు పూర్తి చేసినా ఇప్పటికీ ఎంఎంటీఎస్ సేవలు ప్రజలకు అందుబాటులోకి తేలేదని విమర్శించారు. చర్లపల్లి రైల్వే ప్రధాన రోడ్డు విస్తరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్‌రెడ్డి, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐ వైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సీపీఐ నియోజకవర్గ నేతలు ఎం. నర్సింహా, భాను కుమార్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

కర్పూరీ ఠాగూర్‌కు భారతరత్న ఇవ్వడం నాయీ బ్రాహ్మణ సమాజానికి గర్వకారణం

- మేడ్చల్ జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి గడియారం రామకృష్ణ



నవతెలంగాణ-కాప్రా

బడుగు, బలహీన వర్గాలతో పాటు మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి, నాయీ బ్రాహ్మణుల ఆరాధ్య దైవం కర్పూరీ ఠాగూర్‌కు భారతరత్న ఇవ్వడం నాయీ బ్రాహ్మణ సమాజానికి గర్వ కారణమని మేడ్చల్ జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి గడియారం రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ..బీహార్ రాష్ట్రానికి రెండు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి పేదల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయనకు భారతరత్న ప్రకటించడంతో నాయీబ్రాహ్మణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.

మంచినీటి పైప్‌లైన్ పనులు పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీలోని మంచినీటి పైప్ లైన్ పనులను కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కాలనీ ప్రజలకు మంచినీటి కష్టాలు లేకుండా చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. ముస్ముందు డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులతో పాటు స్థానిక నాయకులు శేఖర్ గౌడ్, నిస్సార్, అహ్మద్ ఘోరి తదితరులు పాల్గొన్నారు.

కబ్జా స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ వంపుగూడ గ్రామంలోని సర్వే నంబర్ 102లో ఉన్న 22 గుంటల ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైంది. ఆ స్థలంలో కొన్నెండ్లుగా మొలమ్ బోంధా, నాలా ఉన్నది. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు పలువురు కబ్జాదారులు నాలాను అక్రమంగా మూసివేసి ఆ స్థలాన్ని కబ్జా చేశారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తికుమార్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగశేషు, నాయకులు తోటకూర శ్రీకాంత్ నాగరాజు, కమలాకర్, సతీష్ యాదవ్, రాజు, శివారెడ్డి, షాబుద్దీన్, ఆరీఫ్, జీవన్, అభినయ్, శ్రీధర్‌రెడ్డిలు బుధవారం కబ్జా అయిన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అధికారులు కబ్జాకు గురైన స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడేలా చూడాలన్నారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

నేడు మేడ్చల్‌లో ఎమ్మెల్యే మల్లారెడ్డి పర్యటన



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నేడు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని మండల బీఆర్ ఎస్ అధ్యక్షులు దయానందయాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని శ్రీరంగవరం, లింగాపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనల ప్రారంభోత్సవం, లింగాపూర్, బర్మాజీ గూడ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



ఎమ్మెల్సీగా ఎన్నికైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్ బుధవారం గాంధీభవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
-నవతెలంగాణ,కాప్రా

'బేటీ బచావో-బేటీ పడావో'ను

మరింత ముందుకు తీసుకెళ్లాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి
- కలెక్టరేట్‌లో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

'బేటీ బచావో-బేటీ పడావో' కార్యక్రమాన్ని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, బాలికల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమాధికారి కష్టారెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో 14వ జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించి మాట్లాడారు. బాలికలకు ఉండే హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాలపై అవగాహనా కల్పిస్తూ దేశంలో బాలికలను ముందుకు నడిపించేందుకు బాలికల సంఖ్యను పెంచేందుకు, వారికి తగిన రక్షణ, ఆరోగ్యకర వాతావరణం కల్పించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో వివరించారు. 'భేటీ బచావో-భేటీ పడావో' అనే పథకంతో దేశ వ్యాప్తంగా బాలికల రక్షణ, చదువు దిశగా ప్రయత్నిస్తుందన్నారు. బాలికల సంక్షేమం కోసం జరుగుతున్న ఈ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం బాలికలు సమాజానికి మణిహారం, బాలికలకు రక్షణ కల్పిద్దాం, వారి బంగారు భవితకు పునాది వేదం, స్వేచ్ఛాయుతమైన వాతావరణం, పోషకాహారం అందించి వారి అభివృద్ధికి తోడ్పడుదాం, బాలికలను బతకనిద్దాం, చదవనిద్దాం, 18 ఏండ్లు నిండిన తర్వాతే వివాహం చేద్దాం, మన వంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దామని అదనపు కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్ర మంలో సీడబ్ల్యూసీ కమిటీ చైర్మెన్ రాజారెడ్డి, కమిటీ సభ్యులు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ రఘు నాథ్ స్వామి, జిల్లా విద్యాశాఖ అధికారులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, రాచకొండ, సైబరాబాద్ షీ-టీమ్ అధికారులు, ఎన్జీవో, మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున సీడీపీవోలు, సూపర్‌వై జర్లు, మహిళా సాధికారత బృందం సభ్యులు, ఐసీపీఎల్, ఐసీడీఎస్ చైల్డ్ లైన్ ఉద్యోగులు, తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశా లలు, చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్స్‌లో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఓటరు నమోదుకు అనూహ్య స్పందన

- ఫారం 6, 7, 8 ద్వారా 1,91,120 దరఖాస్తులు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోందని, ఈ విషయంలో బూత్ లెవల్ అధికారుల నుంచి ప్రతి ఒక్కరూ తమ విధులు సక్రమంగా నిర్వహించారని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించినందుకుగాను రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టగా ఫారం 6కు జిల్లా వ్యాప్తంగా 1,03,688 దరఖాస్తులు, ఫారం 7కు 37,139, ఫారం 8కు 50,293 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను ఎంట్రీ చేస్తామని తెలిపారు. యువతీ, యువకులైన ఓటర్లు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నేడు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కూకట్‌పల్లి జేఎన్టీయూలో జరిగే ప్రత్యేక కార్యక్రమానికి గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎన్నికల అధికారులు పాల్గొననున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సైతం ఓటరు ప్రతిజ్ఞ, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలి

- రోడ్డు ట్రాన్స్‌ఫోర్ట్ మాజీ అధికారి విజయ్‌పాల్ రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని రోడ్డు ట్రాన్స్‌ఫోర్ట్ విశ్రాంత అధికారి విజయ్‌పాల్ రెడ్డి అన్నారు. రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై బుధవారం మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏండ్లు నిండి డ్రైవింగ్ లైసెన్స్ పొందిన వారు మాత్రమే వాహనాలను నడపాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ఎదురుగా వచ్చే వాహనాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా డ్రైవింగ్ నిర్లక్ష్యం, రూల్స్ పాటించకపోవడంతో జరుగుతున్నాయని తెలిపారు. రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ నీలం సంపత్ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడపడం ద్వారానే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు కమలాకర్ రెడ్డి, దేవరాజ్, గణేష్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి సాధించాలి'



నవతెలంగాణ-కీసర

మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి పద్మజా రాణి అన్నారు. బుధవారం కీసర రైతు వేదిక ప్రాంగణంలో ఎస్‌బీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల 'మెగా రుణ మేల' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా సంఘాలు బ్యాంకుల నుంచి తీసుకొనే రుణాలు ఉత్పత్తి రంగంలోనే కాకుండా మీ పిల్లల చదువుల కోసం కూడా వినియోగించుకోవాలని తెలిపారు. ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ మంజు శర్మ మాట్లాడుతూ మహిళలు ఉత్పత్తి రంగంలో ముందుకు వచ్చి బ్యాంకుల నుంచి రుణాలు పొందాలన్నారు. ఈ మెగా రుణ మేళలో ఎస్‌బీఐ చేర్యాల్ బ్రాంచ్ కింద 62 సంఘాలకు రూ.5 కోట్లు, కీసర బ్రాంచ్ కింద 60 సంఘాలకు రూ.5 కోట్లు, ఘట్కేసర్, కొర్రెముల బ్రాంచ్ రూ.5కోట్ల రుణాలు మంజూరు చేశారు. మొత్తం 180 సంఘాలకు రూ.15 కోట్ల రుణాలు మంజూరు చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ మంజు శర్మ , డీజీఎం జెన, రీజినల్ మేనేజర్ విజయ సారథి, కీసర మేనేజర్ వేణు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి



- ఎన్‌ఎస్‌యూఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మామిండ్ల రాహుల్ యాదవ్
- ప్రభుత్వ బాలికల వసతి గృహంలోని విద్యార్థులకు బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-మేడ్చల్

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఎన్ఎస్‌యూఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మామిండ్ల రాహుల్ అన్నారు. బుధవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలోని బాలికలకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాలికలకు సరైన విద్యా, బుద్ధులు నేర్పి ఉన్నంతగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులపై ఉందన్నారు. మగ పిల్లలతో సమానంగా బాలికలకు అన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాకేష్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీధర్, నాయకులు శేశి, విజయ్, ఆశిష్, కౌశిక్, వినయ్, రాంప్రసాద్, సుమంత్, చేతన్ పాల్గొన్నారు.

జలమండలిలో ముగిసిన జీఐఎస్ సాంకేతికతపై శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో 25 మందికి జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జీఐఎస్) గురించి మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం బుధవారం ముగిసింది. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ సుదర్శన్ రెడ్డి వారికి ధ్రువ పత్రాలు ఇచ్చారు. శిక్షణ పొందిన వారిలో ఒక జీఎం సహా.. డీజీఎంలు, మేనేజర్లు ఉన్నారు.

జీఐఎస్ సెల్ విభాగం

తమ వినియోగదారులకు మంచి సేవలు అందించడానికి ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకుంటున్న జలమండలి.. తాజాగా మరో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేందుకు సిద్ధమైంది. ఇందు కోసం గతేడాది నవంబరులో జీఐఎస్ సెల్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. దీని ద్వారా ఓ అండ్ ఎం ఆపరేషన్స్, నెట్ వర్క్ మానిటరింగ్, ప్లానింగ్, లాంటి బోర్డు కార్యక్రమాలు మరింత సమర్థంగా అమలు చేయవచ్చు.

13 ఏండ్లుగా సెంట్రల్ డిజైన్ సెల్ నిర్వహణ

దీనికంటే ముందు గత 13 ఏండ్లుగా జలమండలి సెంట్రల్ డిజైన్ సెల్ (సీడీసీ) నిర్వహిస్తూ వస్తోంది. నీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణకు సంబంధించిన జీఐఎస్ డేటాను నిర్వహించడానికి దీన్ని ఉపయోగిస్తోంది. డేటా మ్యాప్‌కు సంబంధించిన ఏదైనా సమాచారం కావాలనుకున్నప్పుడు.. అధికారులు సీడీసీకి వచ్చి ఆ సమాచారాన్ని తీసుకెళ్లి క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారం కోసం వినియోగించేవారు. కానీ తాజా జీఐఎస్ సెల్‌తో.. క్షేత్ర స్థాయిలో సెక్షన్ లెవెల్‌లోనే సంబంధిత అధికారులు ఆ సమాచారాన్ని యాక్సెస్ చేయవచ్చు. ఫలితంగా డేటా సంబంధిత అధికారులకు అందుబాటులో ఉండటంతో సమయం తగ్గి.. మెరుగైన సేవలందించవచ్చు. ఈ ముగింపు కార్యక్రమంలో రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, సీజీఎం ఐటీ టీవీ శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ కాలనీలో రూ.18లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సామాజిక భవనాలను ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకోవాలని సూచించారు. విద్య, వైద్యం విషయంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్, నెహ్రూ నగర్ చెందిన బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న బండారి

నాచారం హజరత్ చాంద్ పాషా షాహిద్ రహమతుల్లా అలయ్ దర్గా ఉర్సు ఉత్సవాలను దర్గా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మొహమ్మద్ గౌస్, కుద్దూస్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, రాగిడి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పొన్నాల దేవేందర్ రెడ్డి, మౌలాలి హెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎంకే. బద్రూద్దీన్‌లు బుధవారం హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చోటు భాయ్, యూసుఫ్, ఖదీర్, మొహమ్మద్ అరిఫుద్దీన్, మహమ్మద్ యాసిన్ ఖదీరి, అబ్దుల్ వహీద్, మొహమ్మద్ రహమతుక, మహమ్మద్ నూర్, మహమ్మద్ ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.



బండారిని కలిసిన ఏఈ కీర్తి



చర్లపల్లి డివిజన్ ఇంజనీరింగ్ విభాగంలో నూతనంగా ఏఈగా అదనపు బాధ్యతలు స్వీకరించిన కీర్తి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసిన ప్రిన్సిపాల్



కుషాయిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన బాపు రెడ్డి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌లను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



కాప్రా డివిజన్ శ్రీరామ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ కెమెరాలను ఇండ్లు, ఆఫీస్, కాలనీల్లో ఏర్పాటు చేయడంతో నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. దొంగతనాలు జరిగితే దొంగలను సులభంగా గుర్తించవచ్చని పేర్కొన్నారు. ప్రతీ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ చంద్రమౌళి, జనరల్ సెక్రటరి పెంటారెడ్డి,సీసీఎస్ ప్రెసిడెంట్ సంజీవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, రేగళ్ల సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసిన బండారి



రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అంబేద్కర్ సచివాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, మహేష్ గౌడ్ ఉన్నారు.

మొండికుంట అక్రమ నిర్మాణం కూల్చివేత



- నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మండలంలోని బౌరంపేట్ మొండికుంట సర్వే నెంబర్ 244 ఎఫ్‌టీఎల్ భూమిలో అక్రమ నిర్మాణం అని తేల్చి ఇటీవల ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు కూల్చి వేయడం జరిగింది. అదే స్థలంలో మరల అక్రమ నిర్మాణం చేపట్టడంపై మంగళవారంనవతెలంగాణ పత్రికలో వచ్చిన కథనంపై రెవెన్యూ అధికారులు, స్పందించారు. ఎట్టకేలకు దుండిగల్ తహసిల్దార్ నేతృత్వంలో కూల్చివేతలు చేపట్టారు.

నూతన కార్యవర్గాన్ని సన్మానించిన కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలా నగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణి నగర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన వసంతరావు బుధవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మనోహర్ రెడ్డి, నూతన ప్రధాన కార్యదర్శి చంద్రపాల్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన ఆటో నాయకులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌ను ఆటో యూనియన్ నాయకులు కలిసిశారు. ఐటీయూసీ అనుబంధ క్రాంతి ఆటో యూనియన్ ఐడీపీఎల్ నుంచి గండిమైసమ్మ చౌరస్తాకు నడిపే ఆటో డ్రైవర్లు కొత్తగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శి రాజకుమార్, ఎల్లస్వామి ఆధ్వర్యంలో సిఐను కలసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శి హరినాథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ఈ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సురెన్స్, పొల్యూషన్‌లకు సంబంధించిన పత్రాలను ఖచ్చితంగా వెంటనే ఉంచుకోవాలని సూచించారు. రాంగ్ రూట్‌లో వాహనాలను నడపొద్దని, నో పార్కింగ్ ఏరియాలో వాహనాలను నిలుపొద్దని, టేపు రికార్డులు వాడొద్దని, సడన్‌గా ఎలాంటి సిగ్నల్ ఇవ్వకుండా రోడ్డు పై వాహనాలను ఆపొద్దన్నారు. పీసీ నెంబర్ ఖచ్చితంగా వేయించాలని, మైనర్లకు ఆటో నడపడానికి ఇవ్వొద్దన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, మద్యం సేవించి వాహనాలను నడపొద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఫైలటింగ్ ఉండకూడదని దాన్ని వల్ల అమాయకులు ఈ రెండు రోజుల్లో ఇద్దరు మరణించారని కావున నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే ప్రయాణికులతో మంచిగా మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి రాము, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, సీనియర్ నాయకులు కేశవులు, ఆటో యూనియన్ నాయకులు జహంగీర్, బాలచందర్ పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటిద్దాం.. ప్రమాదాలు అరికడదాం

- బాలానగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్
- ఎన్ఎస్‌కెకె హైస్కూల్ లో విద్యార్థులకు, డ్రైవర్లకు, ఉపాధ్యాయులకు రోడ్డు భద్రత సమస్యలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-బాలానగర్

వాహనదారులు, పాదాచారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, తద్వారా మన గమ్యస్థానాలకు సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని బాలానగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్ అన్నారు. స్టేషన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలోని ఎన్ఎస్‌కేకే హైస్కూల్‌లో విద్యార్థులకు, డ్రైవర్లకు, ఉపాధ్యాయులకు రోడ్డు భద్రత సమస్యలపై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం సమన్వయంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలానగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత, జీబ్రా క్రాసింగ్‌ల ప్రాముఖ్యత, స్టాప్ లైన్లలో వాహనాలను ఆపడం, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ డ్రైవింగ్ వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు. ఇతర భద్రతా నియమాలు, సైబరాబాద్ అత్యుత్తమ శాంతిభద్రతలు, ట్రాఫిక్ పరిస్థితులతో గ్లోబల్ స్టాండర్డ్ సిటీగా ఈ ఇమేజ్‌కి అనుగుణంగా జీవించడానికి మనం తగినంత బాధ్యత వహించాలని ఆయన కోరారు. పిల్లలే భారతదేశ భవిష్యత్తని, సమాజం ఎదుగుదలకు బాధ్యతగా భావించాలని సూచించారు. పిల్లలు కష్టపడి పనిచేయాలి, కొత్త మైలురాళ్లను చేరుకోవాలని, ప్రతి పౌరుడు ఒక పోలీసు, విద్యార్థులు వారి తల్లిదండ్రులను అనుసరించాలని తెలిపారు. ద్విచక్రవాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించడం, కారు నడుపుతున్నప్పుడు సీటు బెల్ట్ పెట్టుకోవటం, ట్రాఫిక్ క్రమశిక్షణ పాటించడం వంటి ట్రాఫిక్ నిభందలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఇన్‌స్పెక్టర్ సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, డ్రైవర్లు, క్లీనర్లు పాఠశాల యాజమాన్యం తరపున ప్రిన్సిపాల్ ఎం. సునీత బాలానగర్ ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాగరుల కుల వృత్తిని పరిరక్షించండి



- మాల, బ్యాగరి, కాటి కాపరి సంఘం జాతీయ అధ్యక్షుడు ఎత్తేపు కేశవులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బ్యాగరి కులస్తుల వృత్తిని పరిరక్షించాలని మాల, బ్యాగరి, కాటికాపురి సంఘం జాతీయ అధ్యక్షులు ఎత్తేపు కేశవులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కను మాల, బ్యాగరి, కాటికాపర్ల సంఘం నాయకులు ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎత్తేపు కేశవులు ఉప ముఖ్యమంత్రితో తమ సమస్యలను వివరించారు. గత ప్రభుత్వం స్మశాన వాటికలను సుందరీకరణ పేరుతో ప్రయివేటు కాంట్రాక్టర్లకు ఇచ్చి మా తరతరాల కుల వృత్తిని మాకు కాకుండా చేసి, కమిషన్లకు కక్కుర్తి పడి మా కడుపులు కొట్టారని తెలిపారు. బ్యాగరి వృత్తిని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మాకు ఇప్పటి వరకు ఎలాంటి పథకాలు కూడా లభించలేదని కరోనా సమయంలో మా ప్రాణాలకు తెగించి కార్యక్రమాలు చేసినా మమ్మల్ని కనీసం గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు పూర్తిగా అన్యాయం చేసిందని పేర్కొన్నారు. కావున మా పై దృష్టి సారించి ప్రతి గ్రామంలో ఇప్పటివరకు వంశపారంపర్యంగా నిర్వహిస్తున్న బ్యాగరులకే స్మశాన వాటిక నిర్వహణ పనులను అప్పగించాలని తెలిపారు. వారి పిల్లలకు సరైన విద్యా, వైద్యం చదువుకున్న పిల్లలకు ఉద్యోగ కల్పన లాంటివి ప్రభుత్వ పరంగా మాకు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కత్తుల దుర్గయ్య, వెంకటస్వామి, సురేందర్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్

డిపిపల్లి, ఎమ్ఎల్ఆర్, ఇండో ఫ్యాబ్ 11 కె.వి ఫీడర్ మరమ్మత్తుల, విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా గురువారం మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 4.00 గంటల వరకు ఎమ్ఎల్ఆర్ కాలేజ్, అరుంధతి హాస్పిటల్, బాలాజీ వెయిట్ బ్రిడ్జి ఏరియా, పల్లవి ఆశ్రమం, 60 గజాల ప్రాంతం, సురక్ష, గాయత్రి నగర్, వివేకానంద నగర్, హెూలీ చైల్డ్ స్కూల్, ఇందిర నగర్, దుండిగల్ పోలీస్ స్టేషన్, చంద్రశేఖర్ రెడ్డి నగర్, దుండిగల్ మండల మున్సిపల్ ఆఫీస్ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు అంతరాయానికి సహకరించాలని డిపి పల్లి విద్యుత్ శాఖ ఏఈ సురేందర్ రెడ్డి తెలిపారు.

బౌరంపేట్ సబ్‌స్టేషన్ 33/11 కెవి కోకాకోలా ఫీడర్‌లో మరమ్మత్తుల విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా గురువారం ఉదయం 10.00గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు శంబీపూర్ కాలనీ, డాలర్ డ్రీమ్స్, కోకాకోలా గొడౌన్స్, గోకుల్ భువనం, గోకుల్ నందనం, నెస్ట్ విల్లాస్, కెఎల్‌ఎచ్ యూనివర్సిటీ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు అంతరాయానికి సహకరించాలని బౌరంపేట్ విద్యుత్ శాఖ ఏఈ బి.సాయి కిరణ్ తెలిపారు.

కంటైనర్ ఢీకొట్టడంతో మహిళ మృతి



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాలోకి వెళ్లితే...రోడ్డు దాటుతున్న మహిళను కంటైనర్ ఢీ కొట్టింది. పోచంపల్లికి చెందిన మాలతి ఆండాలు, భర్త పేరు: రామకృష్ణ, సమాచారం అందుకు దుండిగల్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మహిళని మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్‌కు, తరలించారు. డ్రైవర్, కంటైనర్ వదిలేసి పారిపోయాడు. కేసు నమోదు చేసుకుని దుండిగల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వృద్ధుడు అదృశ్యం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వృద్ధుడు అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. సిఐ కే.క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కడారి కిరణ్ కుమార్ కుటుంబం జగద్గిరిగుట్ట సమీపంలోని రిక్షాపుల్లర్స్ కాలనీలో గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. ఈయన తండ్రి పెరుమాళ్ బుధవారం ఉదయం బయటికి వెళ్లి వస్తానని ఇంట్లో కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్ళాడని, వృద్ధుడి వద్ద మొబైల్ ఫోన్ కూడా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన చెందిన కుటుంబ సభ్యులు, బంధువులతో వాకబు చేసిన, పరిసర ప్రాంతాలలో వెతికిన ఆచూకీ కనబడలేదు. దీంతో కుమారుడు కిరణ్ కుమార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అందరి ఆశీస్సులతోనే అఖండ విజయం



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల దీవెనలు, ఆశీస్సులతోనే ఇంతటి అఖండ విజయాన్ని సాధించానని, హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చరిత్ర సృష్టించానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. బుధవారం గాజులరామారం డివిజన్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసేందుకు స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరితో కలిసి కృతజ్ఞతాయాత్ర నిర్వహించారు. డివిజన్ పరిధి బాలయ్య నగర్, రావి నారాయణరెడ్డి నగర్ 1,2,3,4, తూర్పు, పశ్చిమ కాలనీలు, దేవేందర్ నగర్, కట్ట మైసమ్మ బస్తీ, పోచమ్మ బస్తీ, బండ నవాజ్ బస్తీ, గాలి పోచమ్మ బస్తీ, నరసింహ బస్తీ, బతుకమ్మ బండ, కైసర్ నగర్ బస్తీలలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు అందించిన ఈ విజయంతో మరింత బాధ్యత పెరిగిందని రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని రాజకీయాల కతీతంగా, ప్రజల సహాయ సహకారాలతో, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరితో కలిసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ ఎస్.కమలాకర్, రషీద్ బెగ్, యూత్ నాయకులు రావుల పృథ్వీ, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మరికొందరు మౌనిక వసతుల కల్పనపై పలు వినతి పత్రాలు అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఫోన్ ద్వారా అధికారులను ఆదేశించారు.



గౌడ శంఖారావం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ...

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద గౌడ శంఖారావం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర 2024 క్యాలెండర్‌ను హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మారెడ్డి, గౌడ శంఖారావం చీఫ్ ఎడిటర్ అమరగాని శ్రీనివాస్ గౌడ్, సబ్ ఎడిటర్ సాయి తరుణ్ గౌడ్, నాయకులు దేగల కృష్ణమూర్తి, శ్రీహరి గౌడ్, కుత్బుల్లాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు బీసు వెంకటేశం గౌడ్ పాల్గొన్నారు.



పాఠ్య పుస్తకాలలో అంబేద్కర్ చరిత్రను చేర్చాలి



- ఏఐఏవైఐఎస్ అధ్యక్షులు కర్క నాగరాజు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కర్కనాగరాజు ఆధ్వర్యంలో, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ప్రజాభవన్‌లో కలిసాడు. 6వ తరగతి నుంచి పాఠశాల విద్యార్థుల పాఠ్య పుస్తకాలలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రని వచ్చే విద్యాసంవత్సరం నుంచి పాఠ్య పుస్తకాలలో చేర్చాలని తెలిపారు. ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాలలో చేర్చిన విధంగానే ఇక్కడ కూడా ప్రవేశ పెట్టాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఏ విధంగా కష్టపడి చదివి ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారో, భావి భారత పౌరులైన విద్యార్థులకు తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం పై చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం నాయకులు శ్రీకాంత్, సదామహేష్, కర్కచిన్న సాయి, జక్కుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

- హాజరుకానున్న రాష్ట్ర గవర్నర్
- ఏర్పాట్లను పరిశీలించిన కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఈ నెల 25వ తేదీ ఉదయం 9 గంటలకు కూకట్‌పల్లి జె.ఎన్.టి.యు ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ హాజరుకానున్నారు. అలాగే ఈ కార్యక్రమం లో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సి.ఈ.ఓ) వికాస్ రాజ్, డిప్యూటీ సి.ఈ.ఓ లోకేష్ కుమార్, స్టేట్ ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొంటారు. కూకట్‌పల్లి జె.ఎన్.టి.యు ఆడిటోరియంలో నిర్వహించే ఓటరు దినోత్సవం వేడుకల కోసం ఏర్పాట్లను బుధవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. సమర్థవంత ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి నిర్దేశించిన ప్రకారంగా సిట్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆడిటోరియం సంబంధించిన మొదటి గేట్ నుండి వీవీఐపీలకు, రెండో గేట్ నుండి అధికారులకు ప్రవేశం ఉంటుందన్నారు. ఒక్కో బ్లాక్‌కు ఒక్కొక అధికారిని బాధ్యున్ని చేస్తూ జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ లకు ఆదేశాలు జారీ చేశారు.

అభివృద్ధిపై పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13, 14 వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలతో చర్చించడానికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ పెద్దలకు కాలనీవాసులు పుష్పగుచ్ఛము ఇచ్చి శాల్వాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వారి సమస్యలను నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరిత గతిన పరిష్కరించి పూర్తి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని, నాయకులకు కృతజ్ఞత తెలిపారు.



ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు బుధవారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

ట్రాఫిక్ రూల్స్ పాటించి, రోడ్డు ప్రమాదాలను నివారించాలి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించ్చు అని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి కిషన్‌తో కలిసి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల-2024 పోస్టర్, బ్యానర్‌కు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకు ఈ మాసోత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మోటారు వాహనాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయన్నారు. ప్రస్తుత వేగవంతమైన, పోటీతత్వంలోని మానవ తప్పిదాల వల్ల, అతివేగంగా వాహనాలను నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా యని, వీటిని నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు విచ్ఛిన్నం కావడంతో పాటు ఎంతో మంది క్షతగాత్రులు అవుతుండట ం ఎంతో బాధాకరమని తెలిపారు. రహదారి ప్రమాదాలతో వారిపై ఆధారపడిన కుటుంబాలు సైతం అనాధలవుతున్నా యని, దీన్ని దష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. అతివేగం ప్రమాదకరమనిచ మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని, డ్రైవింగ్ లైసెన్సులు లేని వారు వాహనాలు నడపరాదని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని ఆకాంక్షించారు.

పలు సమస్యలపై పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానంద నగర్ డివిజన్‌లోని వివేకానంద నగర్ కాలనీలో హైదాబాద్ జలమండలి డీజీఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ ప్రియాంక, జీహెచ్ఎంసీ ఏఈ ఆశలతో కలిసి, వివేకానంద నగర్ కాలనీలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు మంజూరు అయినటువంటి సివరేజ్ లైన్స్, సీసీ అండ్ బీటీ రోడ్స్ పనులను కాంట్రాక్టర్స్‌తో మాట్లాడి త్వరగా పూర్తి చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, రామచంద్ర రావు, హిమగిరి రావు, రవికుమార్, వివేకానంద నగర్ కాలనీ జీఎస్ వెంకటేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, ఎస్ఎఫ్ఎ సుదర్శన్, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గొందళి సమాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

గొందళి సమాజ్ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను, గొందలి సమాజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏక్ నాథ్ దుస్గేతో కలిసి బీసీ కమిషన్ చైర్మెన్ వకులభరణం కృష్ణమోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వకులాభరణం మాట్లాడుతూ గొందళి సమాజ్ సంఘం సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. తెలంగాణ బీసీ కమిషన్ రాష్ట్ర సభ్యులు శుభప్రద్ పటేల్, గొందళి సమాజ్ సంఘం సభ్యులు పి.సంజయ్, జి.దత్తు రావు, కె.రాజు, జి.అనిల్, జి.అంబదాస్, ఎన్.దత్తాత్రేయ, టి.గురు పాల్గొన్నారు.

నవతెలంగాణ

10

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

గురువారం | జనవరి 25, 2024 | www.navatelangana.com

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోటీలు



నవతెలంగాణ-ఓయూ

యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, సైఫాబాద్, ఉస్మానియా యూనివ ర్శిటీలో గణతంత్ర దినో త్సవ వేడుకల సందర్భంగా బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో పలు పోటీలు నిర్వహించారు. వ్యాస రచన, వక్తృత్వ, రంగోలీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రో. లక్ష్మణ్ నాయక్, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ పోటీలను సందర్శించారు. ఆయనతో పాటు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, డా. ఛాయ, ఇతర అధిపతులు, కో-ఆర్డినేటర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

జూబ్లీహిల్స్ పీఎస్ ఎదుట మృతదేహంతో ఆందోళన



నవతెలంగాణ-బంజారాహిల్స్

జూబ్లీహిల్స్ హిట్ అండ్ రన్ కేసులో బుధవారం మృతి చెందిన బౌన్సర్ తారక్ రామ్ విషయంలో అతని కుటుంబ సభ్యుల ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ న్యాయం కావాలంటూ కుటుంబ సభ్యులు మృతదేహంతో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ముందు నిరసన చేపట్టారు. ఇప్పటివరకు నిందితుడిని పట్టుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం జరిగే వరకు కదిలేది లేదన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి వద్ద అతివేగంగా వచ్చిన కారు ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఒక వ్యక్తి మృతి చెందగా మరొకరికి గాయాలైన సంగతి తెలిసింది.



ఆచార్యుల సేవలు చిరస్మరణీయం

- ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి.లక్ష్మీనారాయణ
- ఘనంగా మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ స్వర్ణోత్సవాలు

నవతెలంగాణ-ఓయూ

ఓయూ బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ స్వర్ణోత్సవాలు రెండు రోజుల నుంచి ఘనంగా జరుగుతున్నా విషయం తెల్సిందే. వేడుకల్లో రెండో రోజు రిటైర్డ్ ప్రొఫెసర్లను ఘనంగా సన్మానించారు. డిపార్ట్మెంట్ హెడ్ ప్రొ. డి. శ్రీరాములు అధ్యక్షతన వై. జహంగీర్ రిటైర్డ్ ప్రొఫెసర్లు సి. మధుసూదన్ రెడ్డి, పన్నాలాల్, ఎస్.ఎన్.శర్మ, వి.శేఖర్, పి.ఎస్.ఎన్ మూర్తి, మల్లికార్జున రెడ్డి, ఆర్.నాగేశ్వర రావును ఘనంగా ఆహ్వానించారు. రిటైర్డ్ ప్రొఫెసర్లు అంతా ఓయూతో వారి అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. వి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రొఫెసర్లు, రిటైర్డ్ ప్రొఫెసర్లు, విద్యార్థులు, పూర్వ విద్యార్థుల కృషి ఫలితంగా స్వర్ణోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయని అభినందించారు. బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ ప్రొ.డి. శ్రీరాములు ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ భవనం కూడా నిర్మాణం జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 102 గుర్తింపు పొందిన కళాశాలలతో నిర్వహించిన సెమినార్ ప్రపంచ రికార్డును సాధించడాన్ని అభినందించారు. ఇందుకోసం కృషి చేసిన డిపార్ట్మెంట్ ప్రొఫెసర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అధ్యక్ష ఉపన్యాసంలో ప్రొ.డి. శ్రీరాములు మాట్లాడుతూ.ఎంతోమంది ఆచార్యుల కృషి ఫలితంగానే బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ ఈరోజు అత్యున్నత స్థాయిలో ఉందని కొనియాడారు. ఎంబీఏ ఆలమ్ని అసోసియేషన్ సభ్యుడు దేవేందర్ కార్యక్రమంలో విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన ప్రసంగం ఇచ్చారు. ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు కల్పించే స్థాయిలో కోర్సులను అభ్యసించాలని సూచించారు. కార్యక్రమంలో 15 మంది రిటైర్డ్ ప్రొఫెసర్లు, 600 మంది గుర్తింపు పొందిన కళాశాలల అధ్యాపకులు, 500 మంది విద్యార్థులు, 200 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజినెస్ మేనేజ్మెంట్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



భారతరత్న కర్పూరి ఠాకూర్‌కు నివాళ్లు

నవతెలంగాణ-ఓయూ

ఓయూ జేఏసీ నాయకులు జంపాల రాజేష్ ఆధ్వర్యంలో భారతరత్న కర్పూరి ఠాకూర్‌కు బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట పూలమాలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో.కోదండ రామ్, ప్రో.కాసిం,ప్రో.బాగయ్య, ప్రముఖ ఇండస్ట్రియలిస్ట్ రాంబాబు దంపతులు, ఓయూ జేఏసీ నాయకులు డా. జానయ్య. బీసీ నాయకులు ధనరాజ్,ఆర్టీసీ నాయకులు అశ్వద్థామ రెడ్డి, నాయి బ్రాహ్మణ స్టూడెంట్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ తిమ్మనగరం వెంకట్, వైస్ ప్రెసిడెంట్ సతీష్ మురహరి, టీఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు వెంకట్, సోమేష్, విజయ, భారత్ పాల్గొని భావితరాలకోసం జననాయక్ ఆశయ సాధనకోసం పని చేస్తాం అన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జిని కలిసిన మాజీ కేంద్ర మంత్రి



నవతెలంగాణ-కంటోన్మెంట్

కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపదాస్ మున్షిని మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరిలను కూడా కలిసి రాజకీయాలపై చర్చించారు. సత్యనారాయణతోపాటు పలువురు నాయకులు కలిసిన వారిలో ఉన్నారు.

వాటర్ లైన్ పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

నాగులూరి నర్సింహ వీధిలో వాటర్ లైన్ పనులను బుధవారం సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. ఈ పనులు రూ. 2 లక్షల 60 వేల వ్యయంతో పనులు చేపట్టినట్టు తెలిపారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు .అనంతరం స్థాని కులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. వాటర్ వర్క్స్ మేనేజర్ అన్విత్, నాయకులు నాగు లూరి సాయిబాబా,కరాటే రాజు, శంకర్, నవీన్, రవి, జాకీర్,శైలెందర్, పాల్గొన్నారు.



రాహుల్ గాంధీపై దాడి హేయమైన చర్య

- కాంగ్రెస్ నేత వేణుగోపాలస్వామి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై అస్సాంలో దాడి హేయమైనదని దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత, సీఏ వేణుగోపాల స్వామి అన్నారు. రాహుల్ గాంధీపై జరిగిన దాడికి,పెట్టిన కేసులకు నిరసనగా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ జీవీకే వన్ అంబేద్కర్ విగ్రహం నుంచి సోమాజిగూడ రాజీవ్ గాంధీ విగ్రహం వరకు మంగళవారం సాయంత్రం శాంతియుత ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ పర్యటనలకు వస్తున్న స్పందనను చూసి ఓర్వలేని వారే ఇలాంటి కార్యక్రమాలకు పూనుకుంటున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుయుక్తులు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా దేశంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. ర్యాలీలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతి అధికారులను తొలగించాలి

- ప్రభుత్వం చొరవ చూపి న్యాయం చేయాలి
- విద్యార్థి నాయకులు
- ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థుల నిరసన



నవతెలంగాణ-ఓయూ

అవినీతికి పాల్పడిన అధికారులను తొలగించాలని బుధవారం ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఎదుట విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు ఎల్ఎస్ఓ అధ్యక్షుడు అశోక్ నాయక్, స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ నాయకులు సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో కనీస వస్తువులు లేకుండా ప్రమాణాలు లేకుండా ప్రిన్సిపాల్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఓఎస్డీ ఆదేశాల మేరకు ఇటీవల జరిగిన పార్ట్ టైం టీచర్స్ నోటిఫికేషన్ లో మెరిట్ లేకుండా మెరిట్ లిస్ట్ పెట్టకుండా ఎంపిక చేయటం సమంజసం కాద న్నారు. అర్హులైన అన్ని నిబంధనలు కలిగి ఉన్న అసలైన విద్యార్థులకు అన్యాయం చేసి వారు అన ఒకున్న వారికి పెద్దపేట వెయ్యటం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంపైనా వీసీ స్పందించాలన్నారు. మరొకవైపు ఉదయం పూట ప్రాక్టికల్ లేకుండా కళాశాలను నిర్వహించడం ఎంతవరకు సమంజసం అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి అనేక మంది విద్యార్థులు క్రీడలు పైన మక్కుతో ఓయూకు వస్తే ఇక్కడ కనీసం సౌకర్యాలు, సదుపాయాలు లేవని ఆరోపించారు. ఓయూ పరిధిలో ఉన్న 700 కళాశాలల నుంచి స్పోర్ట్స్ ఫీజును ప్రతీ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులు చెల్లిస్తారని ఇప్పటివరకు ఒక్క సంవత్సరానికి రూ. నాలుగు కోట్ల మేరకు ఈ ఫండ్ వచ్చిందన్నారు. అలా వచ్చిన నాలుగు కోట్లు అభివృద్ధికి, అభ్యున్నతికి వినియోగించకుండా వీసీ మూడు సంవత్సరాల నుంచి ఇవ్వకుండా కాలయాపన చేయడం బాధాకరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల అభ్యున్నతికి నిధులు ఇచ్చి కళాశాలకు పూర్వ వైభవాన్ని తీసుకురావాలని కోరారు. తమకు ఓయూ అధికారులపై నమ్మకం లేదని గతంలో ఎన్నోసార్లు మొరపెట్టుకున్నామని విద్యార్థులు కన్నీరు మున్నిరయ్యారు. వెంటనే ఐయుటి సెక్రటరీ ప్రొఫెసర్ సత్యనారాయణను ఆ పదవుల నుంచి తొలగించాలని, రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజ్ గౌడ్ అధికార ప్రతినిధి జక్కుల వెంకటేష్ యాదవ్ , గణేష్ నాయక్, ప్రసాద్ ,సురేష్, హరీష్ ,గోపి ,ప్రవీణ్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలి



- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కృష్ణారావు
- బేగంపేట కార్పొరేటర్‌తో కలిసి మాతాజీనగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బేగంపేట్

బేగంపేట డివిజన్‌లోని మాతాజీ నగర్‌లో గత వారం రోజులుగా డ్రయినేజీ నీరు పొంగి పొర్లటంతో స్థానికంగా ఉన్న ప్రజలు వారు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరితో కలిసి మాతాజీ నగర్‌లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాతాజీ నగర్ ఒంపులో ఉండడం వల్ల సనత్ నగర్ పై భాగంలో ఉండడం వల్ల పైనుండి వస్తున్న నీరు, డ్రయినేజీ నీళ్ళు, కింది భాగంలో నిలిచిపోతుందని, అదేవిధంగా డ్రయినేజీ సమస్యలు ఎదురవు తున్నాయని అన్నారు. వాటర్ వర్క్స్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ సగభాగం వరకు పైప్ లైన్ ఏర్పాటు చేశామని మిగిలిన భాగం నూతన పైపులను ఏర్పాటు చేసి సత్వరమే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులు సురేష్ యాదవ్, రాజయ్య స్థానికులు పాల్గొన్నారు.

సౌండ్ పొల్యూషన్ చేస్తూ వాహనాలు నడిపితే ఆరోగ్యానికి హానికరం



- డీసీపీ ఎస్.రంగారావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

సౌండ్ పొల్యూషన్ చేస్తూ వాహనాలు నడిపితే ఆరోగ్యానికి హానికరమని ట్రాఫిక్ డీసీపీ ఎస్.రంగారావు తెలిపారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర సంగతన్, తెలంగాణ యువజన వ్యవహారాలు యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల ఆధ్వర్యంలో వారి సహకారంతో సికింద్రాబాద్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏసీపీ జీ.శంకర్‌రాజుతోపాటు రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. యువకులు ట్రాఫిక్ నిబంధనలపై నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారని తెలిపారు. సిగ్నల్ జంప్ చేస్తూ నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారన్నారు. దాంతో అమాయకులు సైతం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు. వాహనాలు అతి వేగంతో నడపటం ఎప్పటికీ ప్రమాదమేన్నారు. అర్హులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలన్నారు. లైసెన్సన్ లేకుండా వాహనాలు నడుపొద్దని, నడిపిస్తే రూ.5000 చలాన్‌తోపాటు మూడు నెలల జైలు శిక్ష పడే అవకాశముందన్నారు. ఎక్కువగా హారన్స్ మోగిస్తూ సౌండ్ పొల్యూషన్ చేస్తూ రోడ్స్‌పై వాహనాలు నడుపొద్దన్నారు. ఆలా వాహనం నడిపి పోలీసులకు చిక్కితే మొదటిసారి రూ.1000 జరిమానా, రెండోసారి పట్టుబడితే రూ. 2000 ఫైన్ కట్టాలని, అదే రిపీట్ అయితే వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుంటారని తెలిపారు. యువకులు మాదక ద్రవ్యాలకు, మద్యానికి దూరంగా ఉండాలన్నారు. మద్యానికి అలవాటపడి అమూల్యమైన భవిష్యత్తును పాడుచేసుకో వద్దన్నారు. అనంతరం ప్యాట్నీ మీదుగా బేగంపేట్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 1000 మంది విద్యార్థులతోపాటు పోలీసులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అభీష్టం మేరకే అభివృద్ధి పనులు చేపట్టాలి



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్
- ఆదయ్య మెమోరియల్ హై స్కూల్‌ను అధికారులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బేగంపేట్

ప్రజల అభీష్టం మేరకే అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాంగోపాల్ పేట డివిజన్ ఓల్డ్ గ్యాస్ మండీలోని ఆదయ్య మెమోరియల్ హై స్కూల్‌ను వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు నిర్మించాలని విద్యా శాఖ అధికారులు నిర్ణయించారు. కాగా విద్యార్థులకు అనువుగా ఉన్న క్రీడా మైదానంలో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఇటీవల మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి కోరారు. దీంతో స్పందించిన ఆయన బుధవారం స్కూల్‌ను సందర్శించారు. స్కూల్‌లో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్య, తరగతి గదుల సంఖ్య గురించి స్కూల్ హెడ్మాస్టర్ నారాయణరెడ్డిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు హై స్కూల్ గ్రౌండ్ అనువుగా ఉందని, ప్రై మరీ స్కూల్ గ్రౌండ్ లో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. దీంతో ప్రై మరీ స్కూల్ గ్రౌండ్ లోనే అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఈఓ చిరంజీవులు, హెడ్మాస్టర్ నారాయణరెడ్డిలను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ సుదర్శన్, స్ట్రీట్ లైట్ ఏఈ భరత్, వాటర్ వర్క్స్ మేనేజర్ సంధ్య, ఎలెక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, అత్తిలి మల్లికార్జున్ గౌడ్ తదితరులు ఉన్నారు.

జెండా దిమ్మె కోసం ఇరు పార్టీల మధ్య ఘర్షణ

- బీఆర్ఎస్ జెండా దిమ్మెకు, పైపుకు జాతీయ జెండా రంగులు వేసిన కాంగ్రెస్ కార్యకర్తలు
- బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ వద్ద గల దళిత స్టడీ సర్కిల్ ముందు బీఆర్ఎస్ జెండా దిమ్మెకు జాతీయ జెండా రంగులు వేయడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఘర్షణకు దారి తీసింది.

వివరాల్లోకెళ్తే.. రహమత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ వద్ద గల దళిత స్టడీ సర్కిల్ ముందు, గత కొన్ని సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ అధికార పార్టీగా ఉన్నప్పుడు అక్కడ బీఆర్ఎస్ దిమ్మెవేసి, జెండా పైపు ఏర్పాటు చేసి గులాబీ రంగు వేసి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో, స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డితో కలిసి జెండా ఎగరేశారు. బీఆర్ఎస్ గుర్తుతో రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్‌గా గెలిచిన సీఎన్ రెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేను ఓడించాలని ప్రచారం చేశారు. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మాగంటి గోపీనాథ్ 16,237 ఓట్లతో విజయం సాధించారు. ఇదిలా ఉండగా డివిజన్‌లో ఉన్న బీఆర్ఎస్ జెండా దిమ్మెకు, పైప్‌కు కొందరు జాతీయ రంగులు వేయించి, ఈనెల 26వ తారీఖున జరిగే రిపబ్లిక్ డే సందర్భంగా జండా ఎగరవేయాలని రంగులు మార్పించారు. ఈ మేరకు ప్రభుత్వ యంత్రాంగం లో ఉన్న స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసే వెహికల్ ని తీసుకొని వచ్చి పెయింటర్‌ను అందులో నుంచి పైకి లేపి పొడవుగా ఉన్న పైపుకు మూడు రంగులు వేయడం జరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు వెంటనే రంగులు వేసిన కాంగ్రెస్ కార్యకర్తలు భాస్కర్, బుద్ధ, పెయింటర్లపై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్పొరేటర్‌గా గెలిచిన సీఎన్ రెడ్డి ఇదంతా చేయించాడని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు బోరబండ ఇన్‌స్పెక్టర్ విజయ్ పెయింట్ వేసిన ఇద్దరినీ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారించినట్టు తెలిసింది.

బకాయిలు చెల్లించి ఆదుకోండి



- సీఎంకు జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్ల విజ్ఞప్తి..

నవతెలంగాణ-బంజారాహిల్స్

తమకు రావాల్సిన బకాయిలు చెల్లించి తమను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లు విజ్ఞప్తి చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జి రమేష్, ఆరిఫ్, రామకృష్ణ, కళ్యాణ్ చక్రవర్తిలు మాట్లాడారు. ప్రభుత్వ టెండర్ల మేరకు పనులు చేపట్టి పూర్తిచేసి సంవత్సరాలు గడిచినా చెల్లింపులు చేయకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బడా కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం చిరు కాంట్రాక్టర్ల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నదని ఆరోపించారు. దీంతో ఈ రంగంపై ఆధారపడ్డ వందలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు. తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని పలుమార్లు ప్రభుత్వానికి, కమిషనర్‌కు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిం దని వాపోయారు.

బకాయిలు రావడంలేదని ఆవేదనకు గురైన ముగ్గురు కాంట్రాక్టర్లు ఆత్మహత్యకు పాల్పడగా ఆర్థిక భారం తట్టుకోలేక గుండెపోటుతో మరో ఇద్దరు తనువు చాలించారన్నారు. చిరు కాంట్రాక్టర్లు, వారిపై ఆధారపడ్డ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని బకాయిలను చెల్లించి తమను ఆదుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

'జీవో నెంబర్ 55ను వెనక్కు తీసుకోవాలి'



- ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిరసన

నవతెలంగాణ-ఓయూ

జీవో నంబర్ 55ను తక్షణం ప్రభుత్వ వెనక్కి తీసుకోవాలని, జయశంకర్ వ్యవసాయ, హార్టికల్చర్ యూనివర్సిటీ 100 ఎకరాల భూమిని ప్రభుత్వం తిరిగి యూనివర్సిటీకి అప్పగించాలని ఓయూ ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం వారు ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షులు, కార్యదర్శి ఆంజనేయులు, రవి నాయక్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని జయశంకర్ వ్యవసాయ, హార్టికల్చర్ విశ్వవిద్యాలయం 100 ఎకరాల భూమిని ప్రభుత్వం హైకోర్టు భవన్ నిర్మాణానికి కేటాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. జీవో నెంబర్ 55 పేరుతో ప్రభుత్వ విశ్వవిద్యాలయం భూమిని ప్రభుత్వం లాక్కోవడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో పరిశోధన పెంపొందించే రకంగా ప్రభుత్వం నుంచి ప్రోత్సహం ఉండాలన్నారు.

తెలంగాణ వ్యవసాయ,హార్టికల్చర్ విశ్వవిద్యాలయం విద్యార్థులు, ప్రొఫెసర్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గల సమాజంలో వ్యవసాయం రంగంలో నూతన విధానాలకు ప్రపంచానికి ఉపయోగపడే రకంగా పరిశోధనలను ప్రభుత్వం ప్రోత్సహిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు సాయికిరణ్, కృష్ణ, ప్రశాంత్ సహాయక కార్యదర్శి రాజు, శ్రీధర్, నిహారిక, హుస్సేన్ నాయకులు లావణ్య, కార్తీక్, రాజేంద్ర బాబు, సందీప్,యశ్వంత్,రాజ్ కుమార్, శ్రీనాథ్,పాల్గొన్నారు.

భోదనేతర ఉద్యోగుల క్రీడలకు అనూహ్య స్పందన



నవతెలంగాణ-ఓయూ

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం నుంచి ఓయూ గ్రౌండ్‌లో మూడు భోదనేతర ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ క్రీడలు ముమ్మరంగా జరుగుతున్నాయి. మంగళవారం ఇటు క్రికెట్, వాలీ బాల్ క్రీడాకారులను ఓయూ రిజిస్ట్రార్ ప్రో.పి.లక్ష్మి నారాయణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ ప్రో.వి. సత్యనారాయణ, ఓయూ ఎన్ జి ఓ ఎస్ అధ్యక్షుడు బియాని జ్ఞానేశ్వర్ లు పరిచయం చేసుకుని ప్రోత్సాహించారు. అలాగే టాస్ వేశారు. నాయకుడు బియ్యాన్ని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓయూలో పనిచేస్తున్న ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహించినట్టు తెలిపారు.

మహిళ ,పురుష ఉద్యోగులకు వేరుగా వేరుగా క్రికెట్, షటిల్, క్యారమ్స్, టెన్నికాయిట్, వాలీబాల్ పోటీలు ఓయూలో సైన్సు, టెక్నాలజీ కాలేజ్ లాలో నిర్వహించారు. మహిళలకు రంగోలి, త్రో బాల్, పురుషులకు వాలీబాల్ ,క్యారమ్స్ నిర్వహించారు. పలు క్రీడలు సెమీఫైనల్ కు చేరుకున్నాయి. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు రవి, నాగరాజ రావు, విజయ్ కుమార్, శివ శంకర్, అక్బర్ బేగ్ ,భూమయ్య, శంకర్ నాయక్, పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తక ప్రచురణ కార్యాలయంలో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-బంజారా హిల్స్

హైదరాబాద్ మింట్ కాంపౌండ్ ప్రభుత్వ పుస్తక ముద్రణా కార్యాలయంలో బుధవారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. బుధవారం ఉదయం మింట్ కాంపౌండ్ ప్రభుత్వ పుస్తక ముద్రణా కార్యాలయంలో ఒక్కసారిగా మంటలు రావడంతో ముద్రణా యంత్రాలు, పలు పుస్తకాలు కాలి బూడిదై పోయాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. వెంటనే మంటలు అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది.షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగినట్టు అగ్నిమాపక సిబ్బంది వెల్లడించారు.ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో ఉద్యోగులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

తైక్వాండో ఛాంపియన్ షిప్ బహుమతుల ప్రదానోత్సవం



నవతెలంగాణ- నాగోల్

యూసుఫ్ గూడాలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో హైదరాబాద్ డిస్ట్రిక్ట్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 37వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ తైక్వాండో ఛాంపియన్ షిప్ 2023- 24 బహుమతులు ప్రదానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, అంతర్జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారి చేతుల మీదుగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 300 మంది స్టూడెంట్స్ (అండర్ 12 బాయ్స్ అండ్ గర్ల్స్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ గౌడ్ (ప్రెసిడెంట్, కిషోర్ బాబులాల్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ జనరల్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా పదవి భాద్యతలు స్వీకరించిన కాశి విశ్వనాథ్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ను బుదవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 32వ డివిజన్, 21వ డివిజన్ కార్పొరేటర్లు గౌర శ్రీనివాస్,బంగారు ప్రభాకర్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నవతెలంగాణ-బడంగ్‌పేట్

రక్త హీనత లేని భారతావనీయే లక్ష్యం

- మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కలిసి రక్త హీనతలేని దేశాన్ని సృష్టించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం రాజ్ భవన్ ప్రభుత్వ పాఠశాలలో వైద్య ఆరోగ్యకుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఆయన రక్త పరీక్షలు చేయించుకొని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి, కార్పొరేటర్ విజయా రెడ్డిలతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కలిసి బాలికల దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అనిమియా ముగ్త్ భారత్ కార్యక్రమం ద్వారా 13 - 18 సంవత్సరాలు గల బాలికలకు రక్త,వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. జీహెచ్ఎంసీని 8 భాగాలుగా విభజించామని జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రక్త హీనత లేని భారత్‌ను నిర్మిద్దమనే నినాదంతో అనారోగ్యంగా ఉన్న ప్రతీ బాలిక వైద్య పరీక్షలు రక్త పరీక్షలు చేసుకోవడంతో పాటు ఆరోగ్య కరమైన బలమైన ఆహారం తీసుకోవాలన్నారు. ఆకు కూరలు,పళ్ళ,విటమిన్ లభించే ఆహారం తప్పకుండా తీసుకొని అవసరమైతే తప్ప బయట ఆహారం పూర్తిగా మానుకోవాలని సూచించారు. నిద్రలేమి ఇతర సమస్యలను అధిగమిస్తూ అన్ని అలవాట్లను అదుపులో ఉంచుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించగలుగుతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనిమియా ముక్త్ భారత్‌లో తెలంగాణ అగ్రస్థానంలో ఉండాలని సూచించారు. ఈ విషయంపై విద్యార్థులు బాలికలతో పాటు తల్లి దండ్రులకు అవగాహన కల్పించే విధంగా అన్ని శాఖల అధికారులు ప్రత్యేకంగా ఆరోగ్యశాఖ వారు అలాగే ప్రభుత్వం తరుపున ఈ బాధ్యత తీసుకోవాలన్నారు.

ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో ఇప్పుడు 51 వేల మంది రక్త హీనత ఉందని, దానిని వచ్చే సంవత్సరం 20 వేలకు తగ్గించాలన్నారు. ప్రభుత్వం మందులు సప్లై చేస్తున్నా భవిష్యత్‌లో ఎవరూ మందులు వాడే పరిస్థితి రాకూడదన్నారు. అందరికి జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



- తిరుమలగిరి ఆర్టీవో శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ- సిటీబ్యూరో

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తిరుమలగిరి ఆర్టీవో వి. శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం సికింద్రాబాద్-తిరుమలగిరి ఆర్టీవో పరిధిలో ప్రముఖ న్యూమరాలజిస్ట్ దైవఘ్న శర్మతో పాటు ఎంవీఐలు, ఏఎంవీఐలు, సిబ్బందితో కలిసి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనాలు నడుపుతూ హెల్మెట్ ధరించి వెళ్లే వాహనదారులు, మోటారు కార్లలో సీటు బెల్టులు ధరించి వెళ్లే వారికి, పరిమితిలోపు ప్రయాణికులను ఎక్కించే ఆటోరిక్షా డ్రైవర్లకు రోజాపూలిచ్చి వాటి ప్రాధాన్యతను వివరించారు. అనంతరం ఆర్టీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌లు ధరించాలని, మోటార్ కార్లు, ట్యాక్సీ డ్రైవర్లు సీటు బెల్టులు ధరించాలని సలహాలు ఇచ్చారు. పరిమితికి మించి ప్యాసింజర్స్‌ను తీసుకువెళ్లవద్దని ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రమాదాలకు కారణమయ్యే ట్రిపుల్ రైడింగ్ వంటివి చేయకూడదన్నారు. అలాగే తల్లిదండ్రులు వారి మైనర్ పిల్లలను వాహనాలు నడపడానికి అనుమతించవద్దని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్‌లు వాడడం.. వాటి ప్రభావం మానవ జీవితంపై పడుతుందని డ్రైవర్లకు అవగాహన కల్పించారు.



'బీజేపీ కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిద్దాం'



నవతెలంగాణ - ధూల్ పేట్

కేంద్రంలో బీజేపీ కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె, పారిశ్రామిక బంద్‌ను విజయవంతం చేయాలని హైదరాబాద్ సీఐటీయూ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో ఆల్ ట్రేడ్ యూనియన్ తో కలిసి సంతోష్ నగర్ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.శ్రవణ్ కుమార్, ఐఎఫ్ టియు నగర నాయకులు లింగం, టీఆర్ఎస్కేవి నాయకులు సత్యనారాయణ, మీనాలు మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రైతాంగ కార్మిక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, వైఫల్యాలపై చార్జ్ సీట్ ప్రకటిద్దామన్నారు. సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలి అని పిలుపు నిచ్చారు. సీఐటీయూ నాయకులు కిషన్, కృష్ణ, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసి తీరుతాం..



- ఉద్యోగుల సంక్షేమం తమ ప్రభుత్వ బాధ్యత
- రాష్ట్ర సాధనలో ఉద్యోగుల పాత్ర మరువలేనిది
- టీఎన్జీవోస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజలకు ఇచ్చిన హామీ అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదని, వారి సంక్షేమ తమ బాధ్యత అని అన్నారు. పబ్లిక్‌గార్డెన్‌లోని లలిత కళాతోరణంలో టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎం.హుస్సేని ముజీబ్ వారి కార్యవ ర్గం ఆధ్వర్యంలో 2024 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రొఫెసర్ కోదండరామ్, పీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ హాజరై సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, టీఎన్జీవోస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్, కార్యదర్శి విక్రమ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఒమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, వారి కార్యవర్గంతో కలిసి నూతన డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు కలిస్తేనే పరిపాలన, ప్రజా సంక్షేమం కొనసాగుతుందన్నారు. ప్రజల దగ్గర నుంచి తీసుకున్న అనుభవాలను మీరు స్వీకరించి ప్రభుత్వాలతో చర్చించాలన్నారు. మంత్రివర్గ ప్రమాణ స్వీకారం చేసినప్పుడే ప్రజా పాలన ప్రారంభమయ్యిందన్నారు. ప్రజలకు స్వేచ్ఛా అనే పదానికి అర్థం ఉండే విధంగా పాలన కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ అమలు చేస్తున్నామన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ఆరు గ్యారంటీ స్కీమ్స్‌కి సంబంధించి ప్రజా పాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించామని, కోటి 5 లక్షల అప్లికేషన్లు వచ్చాయన్నారు. ప్రభుత్వం ఏర్పడి 50 రోజులూ కాకముందే అసంతృప్తిగా ఉన్నారని, అప్పుడే 420 అంటున్నారన్నారు. 50 రోజులకే ప్రభుత్వంపై ఇంత అసహనం ఎందుకు అని బీఆర్ఎస్ నేతలను మంత్రి పొన్నం ప్రశ్నించారు. గతంలో ఎన్జీవో నాయకులు ప్రభుత్వానికి తాబేదారులుగా మారి ప్రభుత్వం లోపల చెంచాలుగా మారారని గుర్తుచేశారు. 40 వేల మంది ఆర్టీసీ కార్మికులు ఉచిత బస్సు కోసం శ్రమిస్తున్నారని తెలిపారు. అయితే ఆటో కార్మికులను కొందరు రెచ్చగొడుతున్నారన్నారు.

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదని.. జీవితాలను, పదవులను త్యాగం చేసి ఉద్యమంలో కీలక భూమిక పోషించారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారికి అనుకూలంగా ఉన్న ఉద్యోగ సంఘాల నాయకులను దగ్గర పెట్టుకొని... ఎదిరించి వారిని కక్ష్య సాధింపులకు పాల్పడి... ఉద్యోగుల మధ్య విభేదాలు సృష్టించి ఐక్యత లేకుండా చేశారని మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి... మంత్రి వర్గంలో చర్చించి త్వరలోనే పరిష్కరిస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఉద్యోగులూ తమ వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తూ... ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పని చేయాలని ఆమె కోరారు. అనంతరం కోదండరామ్, అద్దంకి దయాకర్ మాట్లాడారు. వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యో గులు, మహిళ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రతీ ఒక్కరు సహకరించాలి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట:
అభివృద్ధి పనులకు రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు సహకరి ంచాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం నల్లకుంట డివిజన్ పరిధిలోని రత్న నగర్ లో ఏడు లక్షల అంచనాలతో నూతనంగా నిర్మించనున్న వాటర్ పైప్‌లైన్ కు నల్లకుంట కార్పొరేటర్ వై అమృతతో కలిసి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాబోయే వేసవికాలంలో కాలంలో నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని సంకల్పంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మధుసూదన్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాద్, లక్ష్మణ్ గౌడ్, కిషోర్ కుమార్, రాము యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌కు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు పులి సందీప్ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్
మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి అభినందనలు తెలియ జేశారు. కాంగ్రెస్ నాయకులు పులి సందీప్ గౌడ్ ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జెఏసి మాజీ అధ్యక్షులు దయానందరావు, అనిల్ రాజ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఉప్పల్ టెస్ట్ మ్యాచ్‌కు భారీ భద్రత

- 1500 మంది పోలీసులతో భద్రత కట్టుదిట్టం
- రంగంలోకి అక్టోపస్, షీ టీమ్స్
- ల్యాప్‌టాప్, హెల్మెట్లు, వాటర్ బాటిళ్లపై నిషేధం
- భద్రతా ఏర్పాట్లను వివరించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో
హైదరాబాద్ ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్‌నేషనల్ స్టేడియంలో భారత్ – ఇంగ్లండ్ క్రికెట్ జట్ల మధ్య జరగనున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు రాచకొండ పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భద్రతా ఏర్పాట్లను రాచకొండ సీపీ సుధీర్ బాబు వివరించారు. ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు టెస్ట్ మ్యాచ్‌లు జరుగుతాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. అయితే 26న గణతంత్ర దినోత్సవ వేడుకలతోపాటు టెస్ట్‌మ్యాచ్ ఉండడంతో మరింత అప్రమత్తతో ప్రత్యేక బలగాలను రంగంలోకి ఉపయోగిస్తున్నామని తెలిపారు. స్టేడియం లోపల, బయట 1500 మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా 200 సెక్యూరిటీ వింగ్, 250ట్రాఫిక్, 650 లా అండ్ ఆర్డర్, ఆర్మ్‌డ్ ఫోర్సు, అక్టోపస్, ప్రత్యేక బలగాలతోపాటు ఎస్‌వోటీ, సీసీఎస్, ఇంటెలిజెన్స్, ఎస్‌బీని ఉపయోగిస్తున్నామన్నారు. ప్రతీ ఒక్కరి కదలికలను గమనించేం దుకు ప్రత్యేకంగా జాయింట్ కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. స్టేడియం పరిసరాలతో పాటు పార్కింగ్ ప్రాంతాల్లో 360 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. మ్యాచ్‌కు వచ్చేవారు సాధ్యమైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించుకోవాలని సూచించారు. పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామన్నారు. ఇరుజట్ల ఆటగాళ్లను ఉత్సాహపరిచే విధంగా వ్యవహరించాలన్నారు. హైదరాబాద్ ప్రతిష్టతను మరింత పెంచేవిధంగా డీసెంట్‌గా ఉండాలని, సెంటిమెంట్‌పై కామెంట్ చేయవద్దని కోరారు.

స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక పాస్‌లు

స్టేడియం దాదాపు 39వేల సిట్టింగ్ కెపాసిటీ ఉందని ఇప్పటికే 24వేలకుపైగా టికెట్లు విక్రయించారని సీపీ తెలిపారు. ఈ సారీ స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక పాస్‌లు జారీ చేశామని, పలు స్కూల్ విద్యార్థులకు ప్రవేశం కల్పించారని తెలిపారు. గురువారం నుంచి ఐదు రోజుల పాటు ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5గంటల వరకు మ్యాచ్ కొనసాగుతుందని, ప్రేక్షకులను ఉదయం 6గంటల నుంచే స్టేడియంలోకి అనుమతిస్తామన్నారు. ఒకసారి స్టేడియంలోకి ప్రవేశించిన తర్వాత బయటకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వరన్నారు. గాయపరిచే విధంగా ఉండే వస్తువులకు అనుమతి లేదన్నారు. ముఖ్యంగా ల్యాప్‌టాప్, కెమెరాలు, అగ్గిపెట్టెలు, బ్యానర్లు, సిగరెట్లు, హెల్మెట్లు, బ్యాటరీలు, బ్యాగ్స్, వాటర్ బాటిల్స్‌తో పాటు బయట నుంచి ఆహార పదార్థాలను స్టేడియం లోపలికి అనుమతించబడవన్నారు. సెల్‌ఫోన్లను, ఇయిర్ ఫోన్లను అనుమతిస్తామని తెలిపారు. తినుబండారులు, వాటర్ బాటిళ్ల అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని, అలాంటి వారిని గుర్తిస్తే సమీపంలోని విజిలెన్స్ బృందాలు లేదా పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

షీ టీమ్స్‌తో ప్రత్యేక నిఘా

మహిళలు, యువతుల భద్రత కోసం ప్రత్యేకంగా 100 షీ బృందాలను రంగంలోకి దించుతున్నామన్నారు. ఈ బృందాలు పోకిరీల ఆగడాలను అరికడతాయన్నారు. పోకిరీలు వేధింపులకు గురిచేస్తే షీ బృందాలకు సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు. బ్లాక్ టికెట్లపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎలాంటి సహాయసహకారాలకైనా డయాల్ 100ను ఉపయోగించుకోవాలని కోరారు. పోలీసులు సూచించిన విధంగా పార్కింగ్ స్థలాల్లో వాహనాలను పార్క్ చేయాలన్నారు. ప్రతీ ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు.

పొంగిపొరుగుతున్న డ్రయినేజీలు పట్టించుకోని అధికారులు





నవతెలంగాణ-అంబర్‌పేట
రాంనగర్ డివిజన్ పరిధిలోని బాగ్‌లింగంపల్లి మార్కెట్ రోడ్డులో గత కొంతకాలంగా డ్రయినేజీ నిండి పోయి అస్తవ్యస్థతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే జీహెచ్ఎంసీ అధికారులు, వాటర్ అధికారులు పనులు చేస్తారని చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యపై చొరవ చూపాలని ప్రజా ప్రతినిధులు పట్టించుకోవాలని సూచించారు.



ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించాలి

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్ట బబ్లూ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్
ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక అరకొర వసతులతోనే నెట్టుకొస్తున్నారు. సరైన సౌకర్యాలు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్ట బబ్లూ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థుల సమస్యలపై బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. పేద విద్యార్థులకు మౌలిక వసతులతోపాటు విద్యలో మెలకువలు పాటించి, ఉన్నతంగా రాణించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన వసతి గృహాలు నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రసులుగా మారాయన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. వీటి నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ కొరబడిందని తెలిపారు.గత ప్రభు త్వం బీసీ విద్యార్థుల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి బీసీ కమిషన్ ద్వారా విద్యార్థుల సౌకర్యాలను హాస్టల్ లో అభివృద్ధికి మెస్‌ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించిందన్నారు. బిసి విద్యార్థుల కోసం ఫీజు రీయంబర్స్మెంట్ హాస్టల్ మెస్ వార్డెన్ రిక్రూట్మెంట్ విద్యార్థుల సౌకర్యాల కోసం కోట్ల రూపాయల నిధులు కేటాయించింద న్నారు. రాష్ట్రం 2023 సార్వత్రిక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చింది అధికారం లోకి రాగానే బీసీ వసతి గృహాలు విద్యార్థులు అంధకారం లోకి వెళ్లిపోయారు సరైన సౌకర్యాలు లేక సన్న బియ్యం అందక సరైన దుప్పట్లు టైం కు భోజనం లాంటి ఎన్నో సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. కానీ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు మాత్రం బీసీలకు బీసీ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన కమిటీలు ఏర్పాటు చేస్తున్నాము ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నామని గొప్ప గొప్ప స్పీచ్ లు ఇస్తున్నారన్నారు. తక్షణమే బీసీ విద్యార్థుల కోసం వసతి గృహాల్లో తక్షణమే తాగునీటి సమస్యను తీర్చాలి గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు తాగునీటి సమస్య అనేదే బీసీ గృహాలలో లేదు కానీ కాంగ్రెస్ పార్టీ ఏర్పడి ఒక నెలలోనే తాగునీటి సమస్య అనేది ఒక దురదృష్టకరం ప్రభుత్వంపై వ్యతిరేకత రాకముందుకే తక్షణమే చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వంపై విద్యార్థులు మళ్లీ పోరాటానికి దిగుతారని హెచ్చరించారు.

'మార్చి 5న ఓబీసీల ఆత్మీయ సమ్మేళనం'

- ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్ పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి



నవతెలంగాణ-హిమాయత్ నగర్
గత 15 ఏళ్లుగా ఓబీసీల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం చేస్తున్న జాతీయ బీసీ మహిళా సమాఖ్య, ఓబీసీ సెంట్రల్ కమిటీ, ఓబీసీ ఉద్యోగ సమాఖ్య మద్దతుతో 'మార్చి 5వ తేదీన ఓబీసీల ఆత్మీయ సమ్మేళనం' రవీంద్ర భారతిలో నిర్వహించనున్నట్లు ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్ పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి తెలిపారు.ఈ మేరకు బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓబీసీల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎం.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడచిన నేటికీ ఓబీసీల హక్కులు సాధించుకోలేక పోయామని వాపోయారు. 56 బీసీ కులాలకు చైర్మెన్లు, డైరెక్టర్స్‌ను బడ్జెట్‌తో నియమించాలని, అదే విధంగా మండల్ కమిషన్ సిఫారసులు ఆమోదించే విధంగా ఉండాలని ఆమె రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న మండల్ కమిషన్ చట్టం ప్రకారం ఓబీసీల హక్కుల సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తమ హక్కులు సాధించుకోవడమే ఏకైక లక్ష్యమన్నారు.ఓబీసీల సమస్యల సాధన కోసం అన్ని నియోజక వర్గాల్లో కుల సంఘాలు, అన్ని సామాజిక వర్గాలతో సన్నాహక సమావేశాలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి నిర్వహిస్తామన్నారు. మార్చి 5న జరగబోయే ఓబీసీల ఆత్మీయ సమ్మేళనానికి కుల సంఘాలు, ఉద్యోగ, విద్యార్థి, మహిళా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో పలు ఉద్యోగ, కుల సంఘాల నేతలు, ఓబీసీ సంస్థల నేతలు దాన కర్ణ చారి, శ్రీనివాస చారి, రామరాజు, రమేష్, రవికుమార్, శ్రీనివాస్, అచ్చయ్య, జయ ప్రకాష్, మంజులత, బెల్లం మాధవి, పద్మావతి, అర్చన, సువర్ణ, లలిత, రేణుక, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

బోర్డుకు మంచిపేరు తీసుకురావాలి : ఎండీ

జలమండలిలో కారుణ్య నియామకాలు




నవతెలంగాణ-సిటీబ్యూరో
జలమండలిలో ముగ్గురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. బోర్డులో విధులు నిర్వర్తిస్తూ ఉండగానే మరణించిన ముగ్గురి ఉద్యోగుల వారసులకు వారి వారి విద్యార్హతలను బట్టి కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ సుదర్శన్ రెడ్డి ఈ నియామక పత్రాలను బుధవారం వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ కష్టపడి పని చేసి బోర్డుకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

పోలీస్ అధికారుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో
పోలీస్ అధికారుల సంఘం నూతన సంవత్సరం- 2024 క్యాలెండర్‌ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. అధికారుల సంఘం సభ్యులకు సీపీ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు నల్ల శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంను కలిసిన నిమ్స్ ఉద్యోగ సంఘాల నాయకులు



నవతెలంగాణ-సిటీబ్యూరో
జ్యోతిరావు పూలే భవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను నిమ్స్ నాన్ ఫ్యాకల్టీ ప్రెసిడెంట్ ఎ.సత్యగౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పి.రాజ్ కుమార్, నిమ్స్ తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.రాజ్ కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి లోకేష్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



భద్రాచలం రామాలయాన్ని సందర్శించిన ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ కోత్వారు అనురాధ, పూర్ణ శాంతి, ఆలయం ఈవో రమాదేవి తదితరులు

నవతెలంగాణ-అంబర్‌పేట

మత రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలి

- ఎంసీపీఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్



నవతెలంగాణ-ముషీరాబాద్
మత రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలని యంసీపీఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. బుధవారం బాగ్ లింగంపల్లి లోని ఓంకార్ భవన్‌లో కామ్రేడ్ జబ్బర్ నాయక్ అధ్యక్షతన యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ ఓంకార్ మాట్లాడుతూ ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత పరమైన రాజకీయాలకు పూనుకుందన్నారు. గత పది సంవత్సరాలుగా కార్పొరేట్, పెట్టుబడిదారి ఆర్థిక విధానాలతో పాటు మతోన్మాద విధానాలతో పాలన చేస్తూ దేశ ప్రజలపై ఆర్థిక భారాలను వేస్తూ.. మూడా విశ్వాసలతో ప్రజలను మానసిక వికాంగులను చేస్తుందని ఆరోపించారు. మతాన్ని వ్యక్తి గత విశ్వాసం నుండి మతం అంటే రాజకీయం అనే స్థాయికి బీజేపీ పార్టీ ఎదిగిందని, ఇది భారత ప్రజాస్వామ్యానికి, లౌకిక విధానానికి ప్రమాదమన్నారు. దేశ వ్యాప్తంగా తాజా రాజకీయ పరిణామలపై రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తన విధి విధానాలను చర్చించేందుకు ఫిబ్రవరి 2 నుండి 5 వరకు తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారిలో యంసిపిఐ (యు) కేంద్ర కమిటీ సమావేశాలు జరుపుతున్నామని తెలియ జేశారు. యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాద గోని రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంఘాల బలోపేతం చేయాలని, రాష్ట్రంలో వామపక్ష ఐక్యత, సామాజిక న్యాయ సాధన కోసం సమావేశం తగిన నిర్ణయాలను చేసిందన్నారు. మతోన్మాద, పాసిస్టు విధానాలపై జనవరి 30న రాష్ట్ర వ్యాపి ఆందోళన చేయాలని, ఫిబ్రవరి 14న అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతిని రాష్ట్రా వ్యాపితంగా జరుపాలని ఉమ్మడి కార్మిక సంఘాల, యస్ కెయంల ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్ కార్యక్రమానికి యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ సమావేశం నిర్ణయం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్,వస్కుల మట్టయ్య, గోనే కుమార స్వామి,పెద్దరపు రమేష్, ఏ.హంసారెడ్డి, మంద రవి, వి.తుకారాం నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.భాగ్యమ్మ, వి. సైదక్క, ఏ.పుష్ప, వి. రాగసుధా, మాస్ సావిత్రి, మైదం శెట్టి రమేష్,టీ.అనిల్ కుమార్,నర్రా ప్రతాప్, కుసుంభ బాపురావు,గుండెబోయిన చంద్రయ్య, పల్లె మురళి, పోతుగంటి కాశీ,కంచె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'కొత్తగా వచ్చిన వీఆర్‌ఏలకు వేతనాలు చెల్లించాలి'

- ఎంప్లాయిస్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్
కొత్తగా వచ్చిన వీఆర్‌ఏలకు వెంటనే జీతాలు చెల్లించి పర్మినెంట్ కు అటాచ్ చేయాలి అని తెలంగాణ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మెయింటెనెన్స్, ప్రాజెక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుల డిమాండ్ చేశారు.తెలంగాణ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మెయింటెనెన్స్, ప్రాజెక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన సంవత్సరం 2024 డైరీని బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఆవిష్కరించారు. ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.నారాయణ మాట్లాడుతూ ఎంప్లాయిస్ కు వెంటనే సరెండర్ లీవ్ ఫెస్టివల్ జీపిఎఫ్ అడ్వాన్సులు చెల్లించాలని డిమాండ్ చేశారు. హౌసింగ్ సొసైటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయిస్ కు ప్రభుత్వ స్కీమ్ లో నుంచి ఇండ్ల స్థలాలు ఇండ్లను ఇవ్వాలన్నారు. కొత్తగా వచ్చిన వీఆర్‌ఏలకు జీతాలు చెల్లించి వారిని పర్మినెంట్ కు అటాచ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కె.వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ వివి తాతాచార్యులు, అసోసియేంట్ జనరల్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, ఆర్ ఎల్ బి జనరల్ సెక్రెటరీ షేక్ మహమ్మద్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్‌పై కర్పూరి ఠాకూర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



- తెలంగాణ నాయీ బ్రాహ్మణ చైతన్య సమితి అధ్యక్షులు రాకేశ్ చేర్యాల నాయీ

నవతెలంగాణ-ముషీరాబాద్
ట్యాంక్ బండ్ పై కర్పూరి ఠాకూర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి అని తెలంగాణ నాయీ బ్రాహ్మణ చైతన్య సమితి అధ్యక్షులు రాకేశ్ చేర్యాల నాయీ అన్నారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ చౌరస్తా వద్ద గల అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ నాయీ బ్రాహ్మణ చైతన్య సమితి ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ 100వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాకేశ్ చర్యాల మాట్లాడుతూ. నాయీ బ్రాహ్మణ ముద్దుబిడ్డ భారత స్వతంత్ర సమరయోధుడు బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్య కర్పూరి ఠాకూర్ (100వ) జయంతి సందర్భంగా అత్యంత అరుదైన గౌరవం భారతరత్న అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీకి యావత్ భారతదేశం నాయి బ్రాహ్మణ సమాజం బీసీ సామాజిక వర్గం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ట్యాంక్ బండ్ పై కర్పూరి ఠాకూర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లింతల శ్రీకాంత్ నాయీ, మనోహర్ నాయీ, నరసింహ నాయీ, ప్రభు నాయీ, విజయ్ నాయీ, ప్రవీణ్ నాయీ, అవినాష్ నాయీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలల విధానాలను నియంత్రించాలి

- తెలంగాణ ప్రయివేటు జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరీ సతీష్



నవతెలంగాణ - ముషీరాబాద్
కార్పొరేట్ కళాశాలల విధివిధానాలను నియంత్రించి వెంటనే కట్టడి చేయాలని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరీ సతీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో 10 సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని ఇంటర్మీడియట్ 10% ట్యూషన్ పెంపును సాధించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం (టీపీజేఎంఏ), సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులు గౌరీ సతీష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు దశాబ్దాలుగా బహుళ అవసరాల మిక్స్‌డ్ ఆకుపెన్సి భవనాలతో కొనసాగుతున్న కళాశాలలపై ఫైర్ ఎన్ఓసీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు. ఇంటర్మీడియట్ ట్యూషన్ ఫీజు ప్రస్తుతం ధరల సూచికను బట్టి ఫిక్సేషన్‌కు కృషి చేయాలన్నారు. పెండింగ్స్ కాలర్‌షిప్ అన్నింటిని వెంటనే చెల్లించే విధంగా కృషి చేయాలని కోరారు. కార్పొరేట్ కళాశాలల విధానాలను నియంత్రించి నియమావళి ఏర్పాటు చేసి వాటిని కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చినందుకు ప్రైవేట్ జూనియర్ కళాశాలల సమస్యలను పరిష్కరించి సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు వరదారెడ్డి, జనరల్ సెక్రెటరీ గౌరు తిరుపతి రెడ్డి, కోర్ కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

'పశు వైద్య, పశు సంవర్ధక శాఖలను పునఃవ్యవస్థీకరించాలి'

- రాష్ట్ర మంత్రి సీతక్కను కలిసిన పశు వైద్యాధికారులు



నవతెలంగాణ-హిమాయత్ నగర్
పశు వైద్య, పశు సంవర్ధక శాఖలో పని చేస్తున్న పశు వైద్యాధికారులు (వీఏఎస్)లకు 25 సంవత్సరాల సర్వీసు పూర్తి అవుతున్న పదోన్నతులు లేవని కావున శాస్త్రీయ పద్ధతిలో పునఃవ్యవస్థీకరణ చేసి ప్రమోషన్ ఇప్పించాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సభ్యులు రాష్ట్ర మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు బుధవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సభ్యులు డాక్టర్ కె.రామారావు, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ నరసింహరావు, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ నాగయ్య, డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ భాను నాయక్, డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవిని కలిసి వినతి పత్రం అందజేశారు. శాస్త్రీయ పద్ధతిలో పశు వైద్య పశు సంవర్ధక శాఖలను పున:వ్యవస్థీకరణ చేస్తేనే ప్రమోషన్ త్వరగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు.జీవో నెంబర్.317 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని స్థానికతను బట్టి ఆయా జిల్లాలకు తిరిగి కేటాయించాలని వారు కోరారు.అలాగే పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.పీఆర్సిని సకాలంలో ఇవ్వాలని కోరారు.తమ సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క, మల్లు రవిలు త్వరలో తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

రుచిగా పకోడీ

కాలం ఏదైనా... సాయంసమయంలో వేడివేడిగా, కారంకారంగా ఏమైనా తినాలనిపిస్తే మొదటి ఆలోచన పకోడీల మీదకే మళ్లుతుంది. బయటి దుకాణాలలో కూడా అన్ని కాలల్లోనూ ఇవి అందుబాటులో ఉంటాయి. అయితే ఇంట్లో చేసుకుంటే ఆ రుచే వేరు. అయితే ఉల్లిగడ్డ, క్యాబేజీ లాంటివి కాకుండా కొంచెం వెరైటీగా ప్రయత్నిస్తే పిల్లలు కూడా ఇష్టంగా తింటారు. అలా కొత్తగా చేసుకోగలిగే పకోడీ రుచులే ఇవి.



ఆకుకూరలతో...

కావల్సిన పదార్థాలు : మునగాకు– కప్పు, మెంతి ఆకులు– కప్పు, తోటకూర – కప్పు, అల్లం వెల్లుల్లి మిశ్రమం– రెండు చెంచాలు, పచ్చిమిర్చి మిశ్రమం – రెండు చెంచాలు, కారం – చెంచా, ఉప్పు – తగినంత, శెనగపిండి – కప్పు, బియ్యప్పిండి – అరకప్పు, కరివేపాకు రెబ్బలు – కొన్ని, నూనె – వేయించడానికి సరిపడా, ధనియాల పొడి – రెండు చెంచాలు

తయారు చేసే విధానం : ముందుగా మునగాకు, మెంతి ఆకులూ, తోటకూర, కరివేపాకును సన్నగా తరిగి పెట్టుకోవాలి. ఇందులో నూనె తప్ప మిగిలిన పదార్థాలన్నీ వేసుకుని బాగా కలపాలి. ఒకవేళ పిండి మరీ పొడిగా ఉంటే కొద్దిగా నీళ్ల చల్లుకోవచ్చు. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసుకుని ఈ పిండిని పకోడీల్లా వేసుకోవాలి. మంట తగ్గించి ఎర్రగా వేయించుకుని తీసుకోవాలి. ఇవి రుచిగా ఉంటాయి, శరీరానికి కావాల్సిన పోషకాలనూ అందిస్తాయి.



స్వీట్ కార్న్‌తో...

కావల్సిన పదార్థాలు : స్వీట్ కార్న్ – కప్పు, సెనగపిండి – మూడు చెంచాలు, మొక్కజొన్న పిండి – రెండు చెంచాలు, సన్నగా తరిగిన అల్లం – రెండు చెంచాలు, పచ్చిమిర్చి ముక్కలు – కొన్ని (కారాన్ని బట్టి), సన్నగా తరిగిన ఉల్లిగడ్డ ముక్కలు – పావుకప్పు కన్నా కొద్దిగా తక్కువగా, పుదీనా ఆకులు – కొన్ని, నూనె – వేయించడానికి సరిపడా, గరం మసాలా – చెంచా, ఉప్పు – తగినంత

తయారు చేసే విధానం : ముందుగా స్వీట్ కార్న్‌ని మిక్సీజార్‌లో వేసి ఓ నిమిషం తిప్పితే.. కొద్దిగా నలుగుతాయి. వాటిని ఓ గిన్నెలోకి తీసుకోవాలి. అందులో సెనగపిండీ, బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి, అల్లం, పచ్చిమిర్చి ముక్కలూ, ఉల్లిగడ్డ ముక్కలూ, పుదీనా ఆకుల తరుగూ, గరంమసాలా, తగినంత ఉప్పూ వేసుకుని బాగా కలుపుకోవాలి. కావాలనుకుంటే కొన్ని నీళ్ల చల్లుకుని తడిపొడిగా కలుపుకోవచ్చు. బాణలిలో నూనె వేడిచేసి ఈ పిండిని పకోడీల్లా వేసుకోవాలి. ఎర్రగా వేగాక తీసేయాలి. వీటిని వేడివేడిగా సాస్‌తో కలిపి తింటే చాలా బాగుంటాయి.



పెసలతో..

కావల్సిన పదార్థాలు : పెసలు – ఒకటిన్నర కప్పు, ఎండుమిర్చి – ఐదు, అల్లం, పచ్చిమిర్చి పేస్టు – నాలుగు చెంచాలు, కరివేపాకు రెబ్బలు – రెండు, ఉప్పు – తగినంత, నూనె – వేయించడానికి సరిపడా, చాట్ మసాలా – చెంచా.

తయారు చేసే విధానం : పెసల్ని ఐదారుగంటల ముందు నానబెట్టుకుని మరీ మెత్తగా కాకుండా కాస్త పలుకుగా రుబ్బుకుని ఉప్పు కలిపి పెట్టుకోవాలి. కరివేపాకు, ఎండుమిర్చిని కూడా మెత్తగా చేసుకుని ఈ పిండిలో వేసుకోవాలి. అల్లం పచ్చిమిర్చి మిశ్రమాన్ని కూడా పిండిలో వేసి బాగా కలిపి పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి ఈ పిండిని పకోడీల్లా వేసుకుని ఎర్రగా వేగాక తీసేయాలి. వీటిపైన చాట్ మసాలా చల్లి వేడివేడిగా తింటే భలేరుచిగా ఉంటాయి. పెసల్ని మొలకలొచ్చాక పకోడీల్లా వేసుకుంటే మరీ మంచిది. మాంసకృత్తులూ, ఇతర పోషకాలూ పుష్కలంగా అందుతాయి.



కాజు, పల్లీలతో..

కావల్సిన పదార్థాలు : జీడిపప్పు పలుకులు – కప్పు, పల్లీలు – కప్పు, పుట్నాల పప్పు – అరకప్పు, బియ్యప్పిండి – అరకప్పు, శెనగపిండి – కప్పు, కారం, ఉప్పు– తగినంత, వాము – కొద్దిగా, పుదీనా ఆకులు – కట్ట, గరంమసాలా – రెండు చెంచాలు, ధనియాల పొడి – రెండు చెంచాలు, నూనె – వేయించడానికి సరిపడా

తయారు చేసే విధానం : పుట్నాలపప్పును మరీ మెత్తగా కాకుండా పొడి చేసుకోవాలి. అందులో మిగిలిన పదార్థాలన్నీ ఒక్కొక్కటిగా వేసుకోవాలి. తర్వాత నీళ్ల చల్లుకుంటూ గట్టి పిండిలా కలుపుకోవాలి. బాణలిలో నూనె వేడిచేసి ఈ పిండిని పకోడీల్లా చేసుకుని దోరగా వేయించుకోవాలి. వేడివేడిగా కాజు, పల్లీల పకోడీ తింటుంటే కమ్మగా ఉంటుంది.



కూరగాయలతో..

కావల్సిన పదార్థాలు : శెనగపిండి – కప్పు, వాము, సోంపు రెండూ కలిపి చెంచా , క్యాప్సికం, క్యారెట్ – ఒక్కోటి చెంచా చొప్పున, కారం – చెంచా, ఉప్పు – తగినంత, కొత్తిమీర – కట్ట, ధనియాల పొడి – చెంచా, మెంతికూర – కట్ట, నూనె – వేయించడానికి సరిపడా, బంగాళాదుంపలు– రెండు, సన్నగా తరిగిన పనీర్ ముక్కలు కొన్ని, ఉల్లిగడ్డ ముక్కలు – పావు కప్పు, పచ్చిమిర్చి – ఐదారు, నూనె – వేయించడానికి సరిపడా, అల్లం వెల్లుల్లి పేస్టు – ఒకటిన్నర చెంచా, మొక్కజొన్న పిండి – రెండున్నర చెంచాలు.

తయారు చేసే విధానం : వాము, సోంపును పొడిలా చేసుకోవాలి. కూరగాయలు సన్నగా తరిగి పెట్టుకోవాలి. ఓ గిన్నెలో నూనె తప్ప మిగిలిన పదార్థాలన్నీ తీసుకుని పకోడీ పిండిలా కలుపుకోవాలి. అవసరాన్ని బట్టి నీళ్ల చల్లుకోవచ్చు. ఈ పిండిని ఐదు నిమిషాలు నాననిచ్చి కాగుతోన్న నూనెలో పకోడీల్లా వేసుకుని, ఎర్రగా వేగాక తీసేయాలి. మంట తగ్గించి వేయించుకుంటే కూరగాయముక్కలు మాడకుండా ఉంటాయి.

నలభై దాటితే...



చాలామంది మహిళలు 40 దాటాక బరువు పెరుగుతుంటారు. నలభై తర్వాత శరీరంలో జరిగే జీవక్రియ మార్పులతో పాటు, హార్మోన్ల సమతుల్యత వంటి కారణాలు వల్ల బరువు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. అంతేకాకుండా.. లైఫ్‌స్టైల్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడమూ ఓ కారణం అని నిపుణులు అంటున్నారు. నలభై దాటిన తర్వాత.. మహిళలు హెల్తీ వెయిట్ మెయింటేన్ చేయడానికి, జీవక్రియను మెరుగుపరచడానికి సహాయపడే పద్ధతులు కొన్ని ఉన్నాయి. అవేంటో చూద్దాం...

వ్యాయామం చేయండి: మహిళల్లో వయసు పెరిగే కొద్దీ.. కండర ద్రవ్యరాశి తగ్గుతూ వస్తుంది. దీని కారణంగా వారిలో జీవక్రియ తగ్గుతూ వస్తుంది. దీన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి.. ఫిట్‌నెస్ రొటీన్‌లో రెగ్యులర్ స్ట్రెంగ్త్ ట్రైనింగ్‌ను చేర్చుకోవడం చాలా ముఖ్యం. వెయిట్ లిఫ్టింగ్.. కండర ద్రవ్యరాశిని నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది. మీ శరీర బలాన్ని, ఎముక సాంద్రతను కూడా పెంచుతుంది.

కొవ్వుని కరిగించే పంద్లు: హై ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ శరీరంలో కొవ్వును కరిగించడానికి, జీవక్రియను మెరుగుపరచడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మీ వర్కౌట్‌లను వివిధ ఫిట్‌నెస్ స్థాయిలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా మార్చవచ్చు.

ప్రశాంతంగా నిద్రపోండి: బరువు కంట్రోల్లో ఉంచడానికి ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. నిద్రలేమి హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది, ఇది క్యాలరీ రిచ్ ఫుడ్స్ కోరికలను పెంచుతుంది. దీంతో శరీర జీవక్రియ కూడా నెమ్మదిగా ఉంటుంది. శరీర జీవక్రియను మెరుగుపరచడానికి, బరువు కంట్రోల్‌లో ఉండటానికి ప్రతి రోజూ రాత్రి 7 నుంచి 9 గంటల నిద్ర చాలా అవసరం.

సమతుల్య ఆహారం తీసుకోండి: బరువు కంట్రోల్లో ఉండటానికి, శరీర జీవక్రియ సక్రమంగా జరగడానికి.. సమతుల్య ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. నలభై ఏండ్లు దాటిన తర్వాత మహిళలు.. సమతుల్య, పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. మీ డైట్‌లో ప్రొటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్స్, మినరల్స్‌తో కూడిన పోషకాహారం తీసుకోండి.

సరిపడా నీళ్లు తాగండి: శరీర బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. సరిపడా నీళ్ల తాగడం చాలా ముఖ్యం. సరిపడా నీళ్ల తాగితే.. జీవక్రియను క్రమబద్ధీకరించడానికి సహాయపడుతుంది. అతిగా తినకుండా నివారిస్తుంది. కేలరీ ఇన్‌టేక్‌ను తగ్గిస్తుంది.

కాస్త సహనంగా ఉంటే...



ప్రస్తుతం చాలా మంది జంటలు చిన్న చిన్న విషయాలకే విడిపోతున్నారు. ఓపిక తక్కువై గొడవలు పెరగుతున్నారు. దీంతో సంబంధాల్లో గొడవలు, గొడవలు ఏర్పడి జీవితాన్ని ఇబ్బందికరంగా మారుస్తున్నాయి. అయితే ఏ విషయంలోనైనా గొడవలు వచ్చినప్పుడు కాస్తా సహనంగా ఉంటే అవి సద్దుమణుగుతాయి. అలానే కొన్ని చిట్కాలు పాటించినా సమస్యలు రావు. అవేంటో తెలుసుకోండి.

చిన్న విషయాన్ని పెద్దది చేయొద్దు: కోపం రావడం సహజం. అయితే, గొడవలో కోపం వస్తే పరిస్థితి దిగజారుతుంది. కాబట్టి, అలాంటి సందర్భంలో భర్త శాంతించడమో, మౌనం వహించడమో చేస్తే కాసేపట్లోనే కోపం తగ్గుతుంది.

మాటలతో జాగ్రత్త: గొడవ పడినప్పుడు చాలా మంది మాటలు అనుకుంటారు. బూతులు తిడుతుంటారు. దీని వల్ల నష్టం జరుగుతుంది. ఎందుకంటే, మీరు మాట్లాడే మాటలు మీ పార్ట్‌నర్‌ని మరింత బాధపెట్టొచ్చు. కాబట్టి, జాగ్రత్తగా ఉండండి.

ప్రవర్తన: ఎదుటివారు కోపంగా ఉన్నప్పుడు మౌనం వహించండి. ఏం మాట్లాడకపోవడమే మంచిది. వారూ, మీరూ ఒకే విధంగా మాటలనుకుంటే ఇద్దరి మధ్య గొడవ పెరుగుతుంది. అలా కాకుండా కాస్తా సహనంగా ఉండండి.

ఓదార్చడం: కోపంలో ఎన్నో మాటలు అనడం, కంప్లైంట్స్ చేయడం వంటివి ఉంటాయి. దీంతో బాధపడతారు. లోలోపలే కుంగిపోతారు. కాబట్టి, అలా ఎప్పుడు మాటలు, చేతలు హద్దులు దాటొద్దు. ఒత్తిడిని పెంచుకోవద్దు. ఒకవేళ అలా జరిగినా తర్వాత ఓదార్చడం మంచిది. మరి ఎక్కువగా కోపంగా ఉన్నప్పుడు మాటలని దూరమయ్యే బదులు ఆ పరిస్థితిలో బయటికి వెళ్ళిపోవడం మంచిది.

ప్రశాంతంగా ఉన్నప్పుడు: అదే విధంగా, గొడవల సమయంలో మాటలనుకోవడం కాకుండా తర్వాత ఆ గొడవకి కారణమైన సమస్య గురించి ప్రశాంతంగా మాట్లాడం మంచిది. దీని వల్ల ఇద్దరూ ఏకాభిప్రాయ నిర్ణయానికొస్తారు. గొడవ తగ్గుతుంది.

ఫిబ్రవరిలో మెగా డీఎస్సీ

నవతెలంగాణ- బొమ్మలరామారం

వందరోజుల్లో అభయహస్తం గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం.. ఫిబ్రవరిలో మెగా డీఎస్సీ వేస్తాం.. మార్చిలో గ్రూప్–2 పరీక్షలు నిర్వహిస్తామని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం హజీపూర్ గ్రామంలో రూ.6 కోట్ల 31 లక్షలతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మైలారం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానా నూతన భవనాన్ని ప్రారంభించి బెడ్ల ఏర్పాటు కోసం మంత్రి సొంత డబ్బులు రూ.50 వేలు జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హజీపూర్ బ్రిడ్జిని ఆరు నెలల్లోపు పూర్తి చేస్తామని, హజీపూర్ గ్రామంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. అఘాయిత్యాలకు బలైపోయిన బాలికల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. వారి కుటుంబాలకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి అర్హులైన వారికి అవుట్‌సోర్సింగ్ కింద ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. చీకటిమామిడి–వడపర్తి, నాగినేనిపల్లి–అనంతారం, మర్యాల–చీకటిమామిడి రోడ్లకు వారం రోజుల్లో టెండర్ పిలిచి పనులు చేపడతామన్నారు. ఫిబ్రవరిలో మెగా డీఎస్సీ, మార్చిలో గ్రూప్–2 నిర్వహిస్తామని తెలిపారు.

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. హజీపూర్‌లో బ్రిడ్జి నిర్మాణంతో దూరాభారం తగ్గుతుందని, బ్రిడ్జికి నిధులు మంజూరు చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలేరు మండలంలోని రూ.17 కోట్లతో కొలనుపాక బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ సందీప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్‌చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్యానికి పెద్ద పీట

(మొదటిపేజీ తరువాయి

ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచామని గుర్తు చేశారు. రాష్ట్రంలోని పేద, సామన్య, మధ్య తరగతి ప్రజలకు ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందటానికి వైద్యారోగ్యశాఖకు బడ్జెట్‌లో అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విస్తరిస్తున్న క్యాన్సర్ మహమ్మారిని అరికట్టడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్రంలో వరంగల్‌లో ప్రస్తుతం ఒక్కటే సైన్స్ సెంటర్ ఉన్నదనీ, మరో సైన్స్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించాలని ఉప ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఆస్పత్రుల నిర్మాణానికి నిధులివ్వాలని కోరగా డిప్యూటి సీఎం అంగీకరించారు. ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, జూనియర్ డాక్టర్లకు సరైన సమయంలో జీతాలివ్వాలనీ, ప్రతి నెల బడ్జెట్ నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకష్టారావు, ప్రిన్సిపల్ సెక్రటరి వాణి ప్రసాద్, హెల్త్ సెక్రటరి క్రిస్టీనా, ఫైనాన్స్ జాయింట్ సెక్రటరి హరిత, డిప్యూటి సీఎం సెక్రటరి కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఐఏఎస్‌లకు పోస్టింగులు

నవతెలంగాణ–హైదరాబాద్ బ్యూరో

పలువురు ఐఎఎస్ అధికారులకు పోస్టింగులు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణి సీఎమ్‌డీగా పనిచేసి, అక్కడి నుంచి రిలీవ్ అయ్యి పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఎన్ శ్రీధర్‌ను ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. పోస్టింగుల కోసం ఎదురు చేస్తున్న డీ అమోయ్‌కుమార్‌ను పశుసంవర్ధక శాఖ సంయుక్త కార్యదర్శిగా, టీ వినయ్ కృష్ణారెడ్డిని వైద్యారోగ్య శాఖ సంయుక్త కార్యదర్శిగా, ఎస్ హరీష్‌ను రోడ్లు భవనాల శాఖ సంయుక్త కార్యదర్శిగా, పీ కాత్యాయనీ దేవిని తెలంగాణ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ సీఈఓగా నియమిసూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. నాన్ కేడర్ ఐఏఎస్ సుశీల్ కుమార్‌ను గనుల శాఖ డైరెక్టర్‌గా నియమించారు.

పొడిగింపా.. ప్రత్యేక పాలనా?

(మొదటిపేజీ తరువాయి)

పారిశుధ్య పనులు, ప్రజలకు అవసరమైన కార్యక్రమాలు, శానిటేషన్ పనులను దగ్గరుండి చేయించామని గుర్తుచేస్తున్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీలకు జాతీయ స్థాయిలో అవార్డులు తీసుకురావడంలో సర్పంచుల పాత్ర మరువలేనిది. 90 శాతానికిపైగా గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వం నుంచి నిధులు సకాలంలో రాకపోయినా తమ చేతుల నుంచి డబ్బులు పెట్టుకుని పనులు చేశారు. సరైన సమయంలో నిధులు అందక, ముందుగా ఖర్చు చేసిన పనులకు ఇంకా బిల్లులు రాక, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన నిధులు అందక ప్రస్తుత సర్పంచులు నిస్సహాయ స్థితిలోకి నెట్టబడ్డారు. ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో ఏడాదిగానీ, లేనిపక్షంలో ఎన్నికలు నిర్వహించే వరకైనా తమ పదవీ కాలాన్ని పెంచాలని సర్పంచులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే అధికారిక విధులతో సతమతం అవుతున్న ఎంపీడీఓలు, పంచాయతీరాజ్ అధికారులు, గ్రామ కార్యదర్శులకు ఇన్‌చార్జి పాలన అప్పగిస్తే గ్రామాల అభివృద్ధి కుంటుపడుతున్నదనే విషయాన్ని సర్పంచులు ఎత్తిచూపుతున్నారు. రానున్న వేసవిలో గ్రామాల్లో తాగునీటి, డ్రెయినేజీ సమస్యలు కూడా తీవ్రతరం అయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలోనే తమ పదవీ కాలాన్ని పెంచాలని సర్పంచులు కోరుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాలి.

గతంలో పెంపు ఇలా..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూడు సార్లు సర్పంచుల పదవీ కాలం ముగిసాక వారిని పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించారు. 1981 నుంచి 1986 వరకు సర్పంచుల పదవీ కాలం ముగిశాక ఎన్నికల నిర్వహణ సాధ్యం కాలేదు. ఆ సమయంలో ఎన్టీఆర్ ప్రభుత్వం ఏడాది 9 నెలల 19 రోజుల సమయాన్ని పొడిగించింది. 1988లో ఎన్నికలు నిర్వహించారు. ఆ సర్పంచుల పదవీ కాలం ముగిశాక కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఎన్నికలు నిర్వహించలేదు.

అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచుల పదవీ కాలాన్ని 2 సంవత్సరాల 6 నెలల 22 రోజుల పాటు పొడిగించింది. వారిని పర్సన్ ఇన్‌చార్జులుగా కొనసాగించింది. 1995లో ఎన్నికలు నిర్వహించారు. ఆ సర్పంచులు 21 అక్టోబర్ 2000 వరకు పదవీ కాలంలో ఉన్నారు. అప్పటి టీడీపీ ప్రభుత్వం కూడా సర్పంచ్ ఎన్నికలను జరుపలేదు. ఆ సమయంలో సర్పంచులను ఇన్‌చార్జులుగా 10 నెలల రెండు రోజుల పాటు నియమించారు. అయితే, ఆ సందర్భాల్లో సర్పంచులకు పూర్తిగా చెక్‌పవర్ మాత్రం ఇవ్వలేదు. ఎంపీడీఓ, గ్రామకార్యదర్శి పర్యవేక్షణలో వారి పాలన సాగింది. తెలంగాణ వచ్చాక కేసీఆర్ తొలి ప్రభుత్వ హయాంలోనూ సర్పంచుల ఎన్నికలను గడువులోగా నిర్వహించలేదు. ఆ సందర్భంలో ప్రత్యేక అధికారులతో పాలన కొనసాగించారు.

గూడూరు లక్ష్మినర్సింహారెడ్డి
తెలంగాణ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో క్లిష్టమైన పరిస్థితుల్లో గ్రామాలలో పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కుంటుపడుతుందని భావించి మూడు పర్యాయాలు సర్పంచుల పదవీ కాలాన్ని పొడిగిస్తూ పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించారు. "మార్పు కావాలి" అనే నినాదంతో ముందుకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాటు తమ పదవీ కాలాన్ని పెంచాలని రాష్ట్ర సర్పంచుల సంఘం ద్వారా వినమ్రంగా విన్నవిస్తున్నాం. కరోనా కష్టకాలంలోనూ ప్రాణాలొడ్డి పనిచేశాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తాము అప్పులు చేసి చేసిన అభివృద్ధి పనులతో రాష్ట్రంలోని పల్లెలు, తండాలు, గ్రామాలు ఎంతో పురోగతి సాధించాయి. ఇప్పటికీ ఇంకా చేసిన పనులకు బిల్లులు పెండింగులో ఉన్నాయి. విపత్కరమైన పరిస్థితులలో పనిచేసి,సరైన సమయంలో ప్రోత్సహకాలు అందక విలువైన సమయాన్ని కోల్పోయాం. ఇప్పుడు ప్రత్యేక అధికారుల పాలన పెట్టి గ్రామీణ వ్యవస్థను దెబ్బతీయొద్దని కోరుతున్నాం.

ఆచి.. తూచి...

(మొదటిపేజీ తరువాయి)

నేతల వ్యక్తిగత చరిత్ర, ప్రజలతో ఉన్న సంబంధాలు, క్యాడర్‌తో మమేకమవుతున్న విధానం, వీటితోపాటు 'అంగబలం, అర్థబలా'న్ని ప్రామాణికంగా తీసుకోనున్నారు. వీటన్నింటినీ పరిశీలించాక సీనియర్లతో చర్చించి, మేధోమథనం చేసిన తర్వాతే అభ్యర్థులను ఖరారు చేయనున్నారు.

ఖమ్మం, చేవెళ్ల ఎంపీ స్థానాలకు సిట్టింగులు నామా నాగేశ్వరరావు, రంజిత్‌రెడ్డి, కరీంనగర్‌కు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కేసీఆర్ ఇప్పటికే అభ్యర్థులుగా ఖరారు చేసిన సంగతి విదితమే. కాగా నిజామాబాద్ స్థానం నుంచి మరోసారి పోటీ చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. ఆ మేరకు ఆమె క్షేత్రస్థాయిలో కార్యాచరణను మొదలు పెట్టినట్టు తెలిసింది. కానీ 'కుటుంబ పాలన' అనే ముద్ర పార్టీపై పడిన నేపథ్యంలో ఈసారి కవితకు టిక్కెట్ ఇచ్చే ఛాన్స్ లేకపోవచ్చని తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి. ఆమెకు బదులుగా సీనియర్ నేత, ఆర్టీసీ మాజీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను బరిలోకి దింపాలని కేసీఆర్ భావిస్తున్నట్టు వినికిడి. పార్టీలో సీనియర్‌గా ఉండటమేగాక, పలుమార్లు ఎమ్మెల్యేగా సేవలందించిన బాజిరెడ్డికి... వివాదరహితుడుగా, సౌమ్యుడిగా పేరుంది.

ఆయన్ను నిలబెడితే పాజిటివ్ ఓటు పడటంతోపాటు మున్నురు కాపు సామాజిక వర్గానికి చెందిన బీజేపీ సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు చెక్ పెట్టొచ్చని (బాజిరెడ్డి కూడా అదే సామాజిక వర్గానికి చెందినవారు కాబట్టి) గులాబీ బాస్ కేసీఆర్ భావిస్తున్నారు. దీంతోపాటు పెద్దపల్లి, మహబూబాబాద్ స్థానాల్లో సిట్టింగులను మారుస్తారనే చర్చ కొనసాగుతోంది. పెద్దపల్లి టిక్కెట్ కోసం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మహబూబాబాద్ సీటు కోసం మాజీ ఎంపీ సీతారాం నాయక్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. అయితే సిట్టింగులను మారుస్తారనేది కేవలం ఊహాగానాలేననీ, ఈ విషయంలో కేసీఆర్ ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని పలువురు బీఆర్ఎస్ నేతలు అభిప్రాయపడ్డారు.

బట్టలిప్పి నిలబెడతాం..

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల పేరుతో హామీల అమలును వాయిదా వేయాలని కాంగ్రెస్ చూస్తోందని తెలిపారు. ఎంపీ ఎన్నికలకు ముందే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో నూరు అబద్ధాలు చెప్పి మోడీ ప్రధాని అయ్యారని, ఇక్కడ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని విమర్శించారు. 'మనం అబద్ధాలు చెప్పాల్సిన పని లేదు.. మనం చేసిన అభివృద్ధి, వాళ్లు ఇచ్చిన హామీలు..అమలుపై మాట్లాడండి' అని నాయకులకు దిశానిర్దేశనం చేశారు. 1.8శాతం ప్రజలు మాత్రమే మనపై చూపిన అలకతో అధికారం కోల్పోయామని, అందులోనూ 14 సీట్లలో స్వల్ప ఓట్ల తేడాతోనే చేజార్చుకున్నామని తెలిపారు. 2004లో ఇదే కరీంనగర్ ప్రజలు 2లక్షల మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించారని, ఆయన చేపట్టిన ప్రతి ఉద్యమానికీ ఊపిరిలూది ప్రతి సందర్భంలోనూ అండగా నిలిచారన్నారు.

రాబోయే ఎంపీ ఎన్నికల్లోపు కాంగ్రెస్, బీజేపీల వైఫల్యాలు, వారి డొల్లమాటలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత తమ వారియర్స్‌పైనే ఉందని చెప్పుకొచ్చారు.

కాంగ్రెస్ హామీల్లో మహిళలకు రూ.2500, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రతి ఒక్క మహిళకూ రూ.2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ రాష్ట్ర వ్యాప్తంగా 18ఏండ్లు నిండిన కోటీ 56లక్షల మంది మహిళలకు అమలు చేయాల్సిందేనని, ఇవ్వకపోతే వారి తరుపున బీఆర్ఎస్ కొట్లాడేందుకు సిద్ధం కావాలన్నారు. అసెంబ్లీలో తాను, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి మాట్లాడితే నీళ్లు నమిలారని, ముగ్గురు బీఆర్ఎస్ సైనికుల ప్రశ్నలకే తడబడితే ఇక తమ కమాండర్ కేసీఆర్ అసెంబ్లీలో అడుగుపెడితే కాంగ్రెస్ వాళ్ల పరిస్థితి ఏంటో ఆలోచించాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్ సహా పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మెన్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తల ఎత్తుకొని నిలబడ్డాం

(మొదటిపేజీ తరువాయి)

తలెత్తుకొని నిలబడగలిగామని ఆయన వ్యాఖ్యానించారు. అయితే దీనిపై తాము సంతృప్తి చెందడం లేదని, కేరళను పూర్తిగా అవినీతి రహిత రాష్ట్రంగా మార్చడమే తమ లక్ష్యమని తెలిపారు.

కొన్ని ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా కేరళలోని ప్రభుత్వ శాఖలు కానీ, సంస్థలు కానీ పనులు లేదా ప్రాజెక్టులు పూర్తి చేసినందుకు ఎవరి నుండి కమీషన్లు తీసుకోవని పినరయి చెప్పారు. 'అందుకే మేము తల ఎత్తుకొని నిలబడ్డాం. అందుకే అవినీతి విషయంలో ఎవరి ముందూ తల దించాల్సిన అవసరం రాలేదు. అది మా మంత్రిమండలి, లెఫ్ట్ ఫ్రంట్ ఘనత' అని బుధవారం జరిగిన రెవెన్యూ భవన్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన తెలిపారు. మనశ్శాంతి కోల్పోవడానికి ధనదాహమే ప్రధాన కారణమని పినరయి విజయన్ అన్నారు.

ఎన్ని కేసులైనా పెట్టుకోండి..

(మొదటిపేజీ తరువాయి)

దాడి వంటి చర్యలకు పాల్పడిన రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, కన్హయ కుమార్ తదితరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ముఖ్యమంత్రి బిశ్వ శర్మ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తెలియజేశారు. కుట్రకు పాల్పడడం, చట్టవిరుద్ధంగా సమావేశం కావడం, అల్లర్లకు దిగడం వంటి నేరాలకు సంబంధించి ఐపీసీలోని పలు సెక్షన్ల కింద వారిపై కేసులు పెట్టారు.

సీఎం సెక్యూరిటీలో సమూల మార్పులు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నట్టు తెలిసింది. సీఎం నివాసంతో పాటు సచివాలయంలోని సీఎం కార్యాలయం వద్ద కూడా పాత సెక్యూరిటీ సిబ్బంది స్థానంలో కొత్తవారిని నియమిస్తున్నట్టు సమాచారం. అదే సమయంలో సీఎం కాన్వాయిలో వాడే రెండు ల్యాండ్ క్రూజర్ వాహనాలతో పాటు మరో నాలుగు ఫార్చ్యూనర్ వాహనాలకు ఇదివరకు ఉన్న తెలుపు, సిల్వర్ రంగులను తీసేసి పూర్తిగా నలుపు రంగులోకి మార్చారు. ఏది ఏమైనప్పటికీ ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందిలో కఠినంగా శిక్షణ పొందిన వారిని నియమిస్తున్నట్టు తెలిసింది.

రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని ప్రతి క్రీడాకారుడు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని జాబితాను రూపొందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. వారి అర్హతలను బట్టి ఆర్థికసాయం, ఉద్యోగావకాశాలను కల్పించాలని క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రానికి చెందిన అర్జున అవార్డు గ్రహీతలు, ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన విజేతలు బుధవారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ప్రతి క్రీడాకారుడిని పలకరించి వారి విజయాలు, భవిష్యత్తు టోర్నీలను సీఎం అడిగి తెలుసుకున్నారు. విజేతలందరినీ శాలువాలతో సత్కరించి, వారి విజయాలకు గుర్తుగా పుష్పగుచ్ఛాలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా విజేతలందరూ వారి పతకాలను, అవార్డులను ముఖ్యమంత్రికి చూపించారు. సీఎంను కలిసిన వారిలో హుసాముద్దీన్ (బాక్సింగ్, కామన్వెల్త్ గేమ్స్ కాంస్య పతక విజేత), ఈషా సింగ్ (షూటింగ్, ఆసియా క్రీడలు 2023 బంగారు పతక విజేత), నిఖత్ జరీన్ (బాక్సింగ్‌లో కాంస్య పతకం), కినాన్ చెనై డారియస్ (షూటింగ్‌లో బంగారు పతక విజేత), అగసర నందిని (అథ్లెటిక్స్‌లో కాంస్య పతక విజేత), ఎన్ సిక్కిరెడ్డి (బ్యాడ్మింటన్ క్రీడాకారిణి), పి గాయత్రి గోపీచంద్ (బ్యాడ్మింటన్ క్రీడాకారిణి), పారా అథ్లెట్, పారా గేమ్స్‌లో గోల్డ్ మెడలిస్ట్ జీవన్‌జీ దీప్తి ఉన్నారు.

పెండింగ్ డిఏ ఇవ్వండి

- టీఎస్‌జెన్‌కో సీఎమ్‌డీకి 1535 యూనియన్ విజ్ఞప్తి

నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డిఏను వెంటనే చెల్లించాలని 1535 యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎమ్ఏ వజీర్, డీ రాధాకృష్ణ టీఎస్‌జెన్‌కో సీఎమ్‌డీ ఎస్ఏఎమ్ రిజ్వీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన్ని కలిసి వినతిపత్రం సమర్పించారు. విద్యుత్ ఉద్యోగులకు 2.88 శాతం డిఏను 2023 జులై 1వ తేదీ నుంచి మంజూరు చేస్తూ, నవంబర్ నెలలో చెల్లించాలని ఆదేశాలు ఇచ్చారనీ, అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా అప్పుడు ఇవ్వలేదని గుర్తుచేశారు.

ఉప్పల్‌లో స్పిన్ సవాల్

వైట్‌బాల్ ధనాధన్‌కు కాస్త విరామం. ఐదు రోజుల రసవత్తర సవాల్‌కు రంగం సిద్ధమైంది. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ ఐదు టెస్టుల సిరీస్‌కు సై అంటున్నాయి. గురువారం నుంచి హైదరాబాద్ వేదికగా తొలి టెస్టులో తలపడనున్నాయి. విదేశీ పర్యటనల్లో పేస్ సవాల్‌ను స్వీకరించి అదరగొట్టిన టీమ్ ఇండియా.. సొంతగడ్డపై ప్రత్యర్థులకు స్పిన్ పరీక్ష పెట్టనుంది. 2011 నవంబర్ తర్వాత తొలిసారి కోహ్లి, పుజార, రహానె లేకుండా భారత్ టెస్టు మ్యాచ్ ఆడుతుండగా..ఇంగ్లాండ్ తొలి టెస్టులో ఏకంగా ముగ్గురు స్పిన్నర్లతోనే బరిలోకి దింపుతూ స్పిన్ సవాల్‌పై ఆసక్తి రేపుతోంది. భారత గడ్డపై టెస్టు సిరీస్ సాధించిన చివరి జట్టుగా ఇంగ్లాండ్ ఆత్మవిశ్వాసంతో కనిపిస్తుండగా.. సొంతగడ్డపై ఎదురులేని జైత్రయాత్రతో టీమ్ ఇండియా క్లీన్‌స్వీప్ కన్నేసింది. భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టు పోరు నేటి నుంచి.

- నేటి నుంచి భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టు
- మాయజాలంపైనే ఇరు జట్ల ఫోకస్

ఉ॥ 9.30 నుంచి జియో సినిమాలో..

నవతెలంగాణ-హైదరాబాద్



కుర్రాళ్లపై ఫోకస్


విరాట్ కోహ్లి, చతేశ్వర్ పుజార, అజింక్య రహానె.. గత దశాబ్ద కాలంగా భారత టెస్టులో కీలక ఆటగాళ్లు. 2011 నవంబర్ తర్వాత ఈ ముగ్గురు లేకుండా భారత్ ఆడుతున్న తొలి టెస్టు ఉప్పల్‌లోనే. కోహ్లి లోటు జట్టుపై కనిపిస్తున్నా.. యువ ఆటగాళ్లకు ఇది చక్కటి అవకాశం. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ ఈ ఫార్మాట్‌లో తమదైన ముద్ర వేయాలని తపిస్తున్నారు. జైస్వాల్ విదేశీ గడ్డపై మోత మోగించగా.. గిల్‌కు అంత మంచి రికార్డు లేదు. తాజా సిరీస్‌లో పరుగుల వేటలో పోటీపడేందుకు జైస్వాల్, గిల్ ఎదురుచూస్తున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ భీకర ఫామ్‌లో ఉన్నాడు. యశస్వితో కలిసి రోహిత్ దంచికొడితే ఇంగ్లాండ్ బజ్‌బాల్ వ్యూహం వారిపైనే ప్రయోగించినట్టు అవనుంది. శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ మిడిల్ ఆర్డర్‌లో కీలకం కానున్నారు. స్పిన్‌పై అలవోకగా ఆడే అయ్యర్ ఇంగ్లాండ్ ముగ్గురు స్పిన్నర్లను ఎలా ఎదుర్కొంటాడో చూడాలి. తెలుగబ్బాయి కె.ఎస్ భరత్ వికెట్ కీపర్‌గా తుది జట్టులో నిలువనున్నాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్‌తో కలిసి జశ్‌ప్రీత్ బుమ్రా కొత్త బంతిని పంచుకోనున్నాడు. రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లు స్పిన్ మాయ చూసుకోనున్నారు.

మాయ చేయగలరా?

ఇంగ్లాండ్ బలం పేస్. ఆ జట్టు భారత్‌తో సిరీస్‌లో స్పిన్‌ను నమ్ముకుంటోంది. స్పిన్ పిచ్‌లపై నాణ్యమైన భారత స్పిన్ త్రయంతో పోటీపడగల సత్తా, సామర్థ్యం ఇంగ్లీశ్ మాయగాళ్లకు ఉందా? అనేది ప్రశ్నార్థకం. ముగ్గురు స్పిన్నర్లతో ఇంగ్లాండ్ జట్టును ప్రకటించటం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 2016-17 సిరీస్‌లో భారత స్పిన్నర్లతో పోల్చితే ప్రతి వికెట్‌కు 18 పరుగులు ఎక్కువ సమర్పించుకున్నాడు ఇంగ్లాండ్ స్పిన్నర్లు. స్పిన్ స్వర్గధామ పిచ్‌లపై జరిగిన 2020-21 సిరీస్‌లో ఈ వ్యత్యాసం 12 పరుగులు. బజ్‌బాల్ ఆటతో ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్ భారత బ్యాటింగ్ లైనప్‌కు సమవుజ్జీగా నిలిచినా.. ఆతిథ్య టీమ్ ఇండియా స్పిన్ త్రయంను అందుకునే నాణ్యమైన స్పిన్నర్లు ప్రత్యర్థి శిబిరంలో కనిపించటం కష్టమే. అయినా, ఇంగ్లాండ్ ముగ్గురు స్పిన్నర్లను జట్టులోకి ఎంచుకుని ఆసక్తి రేపింది. జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఒలీ పోప్, జానీ బెయిర్‌స్టో సహా బెన్ స్టోక్స్ ఇంగ్లాండ్‌కు కీలకం కానున్నారు.

పిచ్, వాతావరణం

ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఆతిథ్య జట్లను విజయం కోసం ఉసిగొల్పుతున్నాయి. టెస్టు క్రికెట్ ఎక్కడ జరిగినా బౌలర్లకు అనుకూలంగా పిచ్‌లు తయారు చేస్తున్నారు. భారత్ అందుకు మినహాయింపు కాదు. ఇక్కడ పిచ్‌లు స్పిన్‌కు స్వర్గధామం. గతంలో ఉప్పల్ పిచ్ పేసర్లకు సైతం చక్కగా సహకరించింది. కానీ ఈ మ్యాచ్‌కు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. రెండో రోజు నుంచే స్పిన్ మాయజాలం స్పష్టంగా కనిపించే అవకాశం ఉంది. ఉప్పల్ పిచ్ స్పిన్‌ను సహకరించనుంది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకోనుంది. టెస్టు మ్యాచ్‌కు ఎటువంటి వర్షం సూచనలు లేవు. మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు సైతం సాధారణంగా ఉండనున్నాయి.



తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, కె.ఎస్ భరత్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, రవిచంద్రన్ అశ్విన్, జశ్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

ఇంగ్లాండ్ : జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), రెహాన్ అహ్మద్, మార్క్‌వుడ్, టామ్ హార్ట్లీ, జాక్ లీచ్.



ఇది సాహసోపేత నిర్ణయమని చెప్పను. మెక్‌కలమ్, నేను పిచ్‌ను చూశాక ముగ్గురు స్పిన్నర్లను ఎంచుకున్నాం. ఈ పిచ్‌పై స్పిన్ త్రయంతో కూడిన కూర్పుతో ఆశించిన ఫలితం సాధించగలమని అనుకున్నాం. అబుదాబిలో జట్టు శిక్షణ శిబిరం బాగా ఉపకరించింది. సిరీస్ విజయంపై దీమాగా ఉన్నాం. మా ఉత్తమ ప్రదర్శన చేసేందుకు శ్రమిస్తాం.

\- బెన్ స్టోక్స్, ఇంగ్లాండ్ కెప్టెన్



భారత్‌కు సొంతగడ్డపై తిరుగులేని రికార్డుందని అతి విశ్వాసంతో లేవు. ఇక్కడి పిచ్‌లపై మంచి క్రికెట్ ఆడితేనే పైచేయి సాధిస్తాం. ఆ సంగతి మాకు తెలుసు. చివరగా ఇక్కడ టెస్టు సిరీస్ నెగ్గిన జట్టు ఇంగ్లాండ్. సొంతగడ్డపై భారత్‌ను ఓడించలేరని చెప్పటం లేదు. స్థాయికి తగ్గ ఆటతీరు కనబరచకపోతే కచ్చితంగా ఇరకాటంలో పడతాం. సిరీస్ విజయమే లక్ష్యంగా, మా ప్రణాళికలతో బరిలోకి దిగుతున్నాం.

\- రోహిత్ శర్మ, భారత కెప్టెన్

బజ్‌బాల్ ఫలించేనా?!

ఇంగ్లాండ్ టెస్టు క్రికెట్‌లో జపిస్తున్న మంత్ర బజ్‌బాల్. వైట్‌బాల్ ఫార్మాట్‌లో ఇయాన్ మోర్గాన్ ఇంగ్లాండ్ క్రికెట్‌లో గుణాత్మక మార్పు తీసుకొచ్చాడు. భయమెరుగని బ్రాండ్ క్రికెట్‌ను పరిచయం చేశాడు. కివీస్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెక్‌కలమ్ శైలి స్ఫూర్తితో మోర్గాన్ సరికొత్త దారిలో నడిచాడు. బెన్ స్టోక్స్ సారథ్యంలోని ఇంగ్లాండ్ జట్టుకు చీఫ్ కోచ్‌గా వచ్చిన బ్రెండన్ మెక్‌కలమ్.. ఐదు రోజుల ఆటలో బజ్‌బాల్‌ను ప్రవేశపెట్టాడు. నయా దూకుడు వైట్‌బాల్ ఫార్మాట్‌లో ప్రపంచకప్‌ను అందించగా.. మరి టెస్టుల్లోనూ బజ్‌బాల్ ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్ అందిస్తుందా? అని క్రికెట్ విశ్లేషకులు చర్చిస్తున్నారు.

బజ్‌బాల్ అంటే.. దూకుడు తారాస్థాయికి చేరటం. టెస్టుల్లో ఇంగ్లాండ్ అదే ఆట ఆడుతోంది. ఎటువంటి ఆలోచనలు, భయం లేకుండా తొలుత ప్రత్యర్థిపై పంజా విసురుతోంది. ఈ క్రమంలో కిందపడినా.. బెంగపడటం లేదు. మళ్లీ లేచి పంజా విసిరేందుకు చూస్తోంది. కానీ ఎక్కడా జాగ్రత్త వహిస్తూ ఆడుదామనే వ్యూహమే కనిపించదు. ఇటీవల ఆస్ట్రేలియాతో యాషెస్ సిరీస్‌లో బజ్‌బాల్ దూకుడుతో 0-2తో వెనుకంజ వేసినా..బజ్‌బాల్‌ను వదల్లేదు. ఆ ఫార్ములాతోనే సిరీస్‌ను 2-2తో డ్రా చేసింది. బెన్‌స్టోక్స్, మెక్‌కలమ్ జోడీ బజ్‌బాల్ ఆటతో 18 టెస్టులు ఆడారు. ఇందులో ఇంగ్లాండ్ 13 టెస్టుల్లో విజయాలు సాధించింది. నాలుగు పరాజయాలు, ఓ డ్రా ఉన్నాయి. న్యూజిలాండ్‌పై 3-0తో, దక్షిణాఫ్రికాపై 2-1తో టెస్టు సిరీస్‌లు సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ ఎంచుకుంటే తొలి రోజే భారీ స్కోర్లు బాదటం, 60 ఓవర్ల ఆట అనంతరమే ఇన్నింగ్స్ డిక్లరేషన్ ఇవ్వటం ఇంగ్లాండ్‌కే సాధ్యమైంది. ఇక ఛేదనలోనూ బజ్‌బాల్ ప్రకంపనలు రేపింది. ఛేదనలో ఇంగ్లాండ్ ఏకంగా 250 ప్లస్ లక్ష్యాలను ఐదుసార్లు విజయవంతంగా ముగించింది.

ఇంగ్లాండ్ బ్యాటింగ్ జోరు బజ్‌బాల్ ప్రభావం ఏంటో చూపిస్తుంది. జనవరి 2022 తర్వాత టెస్టుల్లో ఇంగ్లాండ్ రన్‌రేట్ 4.82. సగటున ప్రతి ఓవర్‌కు 4.82 పరుగులు సాధిస్తూ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. 3.48 రన్‌రేటుతో భారత్ నాల్గో స్థానంలో నిలిచింది. బజ్‌బాల్ వేగం అందుకునేందుకు రోహిత్‌సేన.. ధనాధన్ దూకుడు చూపించాల్సి ఉంటుంది. ఇంగ్లాండ్‌లో సంప్రదాయ బ్యాటర్ జో రూట్. వైట్‌బాల్ ఫార్మాట్‌లోనే టెస్టు క్రికెట్ ఆడతాడనే విమర్శ అతడిపై ఉండేది. కానీ బజ్‌బాల్ రాకతో జో రూట్ స్ట్రయిక్‌రేట్ 54.65 నుంచి 75.63కు చేరుకుంది. ర్యాంప్, అప్పర్‌కట్, రివర్స్ స్వీప్ షాట్లను జో రూట్ టెస్టుల్లో అలవోకగా ఆడేస్తున్నాడు. ఇంగ్లాండ్ టెస్టు జట్టులో బజ్‌బాల్ తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పు ఇది. ఇప్పుడు ఇదే ఫార్ములాతో భారత్‌తో సిరీస్‌లో ప్రయోగించేందుకు ఇంగ్లాండ్ రంగం సిద్ధం చేసుకుంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్‌లపై ఫలించిన బజ్‌బాల్.. భారత్‌పైనా విజయాన్ని అందిస్తుందనే దీమా ఇంగ్లాండ్ నాయకత్వంలో కనిపిస్తోంది.

గంట మోగనుంది!



టెస్టు క్రికెట్‌లో ప్రతి సెషన్‌ను గంట కొట్టి ఆరంభించటం చారిత్రక లార్డ్స్‌లో, ఈడెన్‌గార్డెన్స్‌లో చూస్తుంటాం. ఇప్పుడు ఆ గంట సంప్రదాయం హైదరాబాద్‌కూ వచ్చేసింది. భారత్, ఇంగ్లాండ్ టెస్టు సందర్భంగా హెచ్‌సీఏ 'గంట'ను ప్రవేశపెట్టనుంది. క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ గంట కొట్టి నేడు తొలి టెస్టు ఆటను లాంఛనంగా ప్రారంభించనున్నారు.

సెమీస్‌లో బోపన్న జోడీ

- మెద్వదేవ్, జ్వెరెవ్ సైతం
- ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్



మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌లో భారత ఆటగాడు రోహన్ బోపన్న గ్రాండ్ విక్టరీ దిశగా దూసుకెళ్తున్నాడు. పురుషుల డబుల్స్ విభాగంలో ఆస్ట్రేలియా భాగస్వామి మాథ్యూ ఎబ్డెన్ జతగా సెమీఫైనల్లోకి ప్రవేశించాడు. క్వార్టర్‌ఫైనల్లో ఆరో సీడ్ అర్జెంటీనా జోడీ మాక్సిమో, మోల్టెనిపై 6-4, 7-6(7-5)తో బోపన్న, ఎబ్డెన్‌లు వరుస సెట్లలో విజయం సాధించారు. సెమీస్‌లో అన్‌సీడెడ్ చైనా, చెక్ జోడీతో రెండో సీడ్ బోపన్న జంట పోటీపడనున్నారు. పురుషుల సింగిల్స్‌లో రష్యా స్టార్ డానిల్ మెద్వదేవ్, జర్మనీ కెరటం అలెగ్జాండర్ జ్వెరెవ్‌లు సెమీస్‌లో అడుగుపెట్టారు. 7-6(7-4), 2-6, 6-3, 5-7, 6-4తో హర్కాజ్‌పై మెద్వదేవ్ గెలుపొందగా.. 6-1, 6-3, 6-7(2-7), 6-4తో అల్కరాజ్‌పై జ్వెరెవ్ విజయం సాధించాడు. మహిళల సింగిల్స్‌లో క్విన్వెన్ జెంగ్ 6-7(4-7), 6-3, 6-1తో అనాపై, డయాన 6-3, 6-4తో లిండా నోస్కోవాపై విజయాలు సాధించి సెమీఫైనల్లో ప్రవేశించారు.

టీ20 మేటి ప్లేయర్ సూర్య



దుబాయ్ : పొట్టి ఫార్మాట్ హీరో సూర్యకుమార్ యాదవ్ వరుసగా రెండో ఏడాది ఐసీసీ అవార్డు గెల్చుకున్నాడు. టీ20ల్లో అసమాన ప్రదర్శన చేసిన సూర్యకుమార్ యాదవ్ ఐసీసీ 2023 టీ20 ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం దక్కించుకున్నాడు. భారత మిడిల్ ఆర్డర్‌కు వెన్నుముకగా మారిన సూర్య.. 150కి పైగా స్ట్రయిక్‌రేట్, 50కి పైగా సగటుతో దంచికొట్టాడు. ప్రస్తుతం స్పోర్ట్స్ హెర్నియా గాయానికి శస్త్రచికిత్స అనంతరం రిహాబిలిటేషన్‌లో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

తీరు మారని టైటాన్స్

29-54తో తలైవాస్ చేతిలో ఓటమి

హైదరాబాద్ : ప్రొ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్ పరాజయ పరంపర కొనసాగుతుంది. గురువారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో తమిళ్‌తలైవాస్ చేతిలో 29-54తో దారుణ ఓటమి చవిచూసింది. కెప్టెన్ పవన్ షెరావత్ 10 పాయింట్లతో మెరిసినా.. సహచరులు నిరాశపరిచారు. 24 ట్యాకిల్ పాయింట్లతో టైటాన్స్‌ను చిత్తు చేసిన తలైవాస్.. కూత పాయింట్లలోనూ పైచేయి సాధించింది. సీజన్లో 16 మ్యాచుల్లో తెలుగు టైటాన్స్‌కు ఇది 14వ పరాజయం. మరో మ్యాచ్‌లో హర్యానా స్టీలర్స్‌పై దబంగ్ ఢిల్లీ 35-32తో గెలుపొందింది.



నవచిత్రం

సరికొత్త ప్రేమకథా చిత్రం



మోక్ష, కృష్ణవంశీ

కృష్ణ వంశీ హీరోగా పరిచయం అవుతున్న సరికొత్త ప్రేమకథా చిత్రం 'అలనాటి రామచంద్రుడు'. చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్ పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. మోక్ష హీరోయిన్‌గా నటిస్తున్నారు. బుధవారం టీజర్‌ని లాంచ్ చేశారు. నిర్మాత దిల్ రాజు ముఖ్య అతిథిగా హాజరైన ఈ టీజర్ లాంచ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది.

దిల్ రాజు మాట్లాడుతూ,'దర్శకుడు, నిర్మాత ఇలా అందరూ కొత్త టీంతో చేస్తున్న ఈ ప్రయత్నం బావుంది. టీజర్ చాలా ఆసక్తికరంగా ఉంది. మాటలు చాలా బావున్నాయి. మనసుని హత్తుకునేలా ఉన్నాయి. హీరో, హీరోయిన్ చక్కగా నటించారు. సినిమా కూడా అద్భుతంగా వుండి, ప్రేక్షకుల ఆదరించాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు.

'మా సినిమాలో సిద్దు అనే నిజాయితీ గల వ్యక్తి. తన ప్రేమని చెప్పడానికి ఒక నిర్ణయం తీసుకుంటాడు. అప్పుడు తను ఎదుర్కున్న సమస్యలు ఏమిటి? తన ప్రేమని ఎలా చేరుకున్నాడనేది కథ' అని దర్శకుడు చిలుకూరి ఆకాష్ రెడ్డి చెప్పారు. నిర్మాత శ్రీరామ్ జడపోలు మాట్లాడుతూ, 'దర్శకుడు ఆకాష్ ఈ కథ చెప్పినపుడు చాలా నచ్చింది. మనసుని ఆకట్టుకునే మాటలు రాశారు. మంచి కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం' అని తెలిపారు.

తెలుగులోనూ భారీ విజయం ఖాయం



శివకార్తికేయన్

శివ కార్తికేయన్ హీరోగా నటించిన ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'అయలాన్'. రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్. ఆర్. రవికుమార్ దర్శకత్వం వహించారు.

ఈ చిత్రాన్ని కెజెఆర్ స్టూడియోస్ పతాకంపై కోటపాడి జె. రాజేష్ నిర్మించగా, ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించారు. ఈ నెల 12న సంక్రాంతి కానుకగా తమిళనాడులో విడుదలైంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 26న గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ద్వారా మహేశ్వర్ రెడ్డి విడుదల చేస్తున్నారు. సినిమా విడుదల సందర్భంగా మీడియాతో శివకార్తికేయన్ ముచ్చటించారు.

'ఇందులో 4500 వి.ఎఫ్.ఎక్స్ షాట్స్ ఉన్నాయి. రోబో, 2.ఓ సినిమాల్లో కంటే ఎక్కువ విజువల్ ఎఫెక్ట్స్ ఉన్న చిత్రం ఇది. ఇది యూనివర్సల్ కాన్సెప్ట్ ఉన్న చిత్రం. హ్యూమన్ ఏలియన్ మధ్య ఇంటరాక్షన్ అన్ని ప్రాంతాల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుంది. మా సినిమా తమిళనాడులో భారీ విజయం సాధించింది. తెలుగులో కూడా సూపర్ హిట్ అవుతుందని నమ్మకం ఉంది. రెహమాన్‌తో నా ఫస్ట్ సినిమా ఇది. ఇందులో ఆయన డాన్స్ కూడా చేశారు. ఇది డ్యాన్స్ మాస్టర్ శాండీ వల్ల కుదిరింది. 'అయలాన్' సినిమాలా ఉండదు... మీరు థీమ్ పార్క్‌లోకి వెళ్లినట్టు ఉంటుంది. జాలీ రైడ్‌లా ఉంటుంది. రెండున్నర గంటలు హాయిగా చూడొచ్చు. దీనికి సీక్వెల్ ఐడియా కూడా ఉంది. కమల్ హాసన్ నిర్మాణంలో సాయి పల్లవితో చేస్తున్న సినిమా వేసవిలో రిలీజ్ కావచ్చు' అని శివకార్తికేయన్ చెప్పారు.

ఆ అంచనాలకు మించి..



కమల్‌హాసన్

కమల్ హాసన్, మణిరత్నం కాంబో 'నాయకుడు' తర్వాత 36 సంవత్సరాలకు పాన్ ఇండియా మూవీ 'థగ్ లైఫ్' కోసం రీ యూనియన్ అయ్యారు. ఇప్పటికే ఈ చిత్ర టైటిల్ అనౌన్స్ మెంట్ వీడియో నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది. బుధవారం సినిమా చిత్రీకరణ ప్రారంభమైంది. చిత్రీకరణ ప్రారంభమైనట్లు తెలియజేస్తూ ఒక ప్రత్యేక వీడియోను మేకర్స్ పంచుకున్నారు. ఈ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్‌లో హీరో దుల్కర్ సల్మాన్, జయంరవి, గౌతం కార్తిక్, జోజు జార్జ్, త్రిష, ఐశ్వర్య లక్ష్మీ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

కమల్ హాసన్, మణిరత్నం కల్ట్ క్లాసిక్ కాంబోలో వస్తున్న చిత్రం కావడం, అలాగే పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ 'విక్రమ్' తర్వాత కమల్ హాసన్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో 'థగ్ లైఫ్' పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. కమల్ హాసన్, మణిరత్నం, ఆర్ మహేంద్రన్, శివ అనంత్‌లు తమ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ రెడ్ జెయింట్ మూవీస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, సినిమాటోగ్రాఫర్: రవి కె చంద్రన్, యాక్షన్: అన్బరివ్, ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: శర్మిష్ఠ రాయ్.

ముఖ్య గమనిక ఏంటంటే?



విరాన్ ముత్తం శెట్టి, లావణ్య

అల్లు అర్జున్ కజిన్ విరాన్ ముత్తం శెట్టి హీరోగా నటిస్తున్న సినిమా 'ముఖ్య గమనిక'. సీనియర్ సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. లావణ్య హీరోయిన్‌గా నటిస్తోంది. శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం.1గా రాజశేఖర్, సాయికృష్ణ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ 'ఆ కన్ను చూపుల్లోనా..'కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక తాజాగా రిలీజైన టీజర్ యూట్యూబ్‌లో 12లక్షలకి పైగా వ్యూస్ సాధించింది. దీంతో ప్రేక్షకుల్లో సినిమాపై మరింత ఇంట్రెస్ట్ క్రియేటైంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకుని, శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఫిబ్రవరి మొదటి వారంలో గ్రాండ్‌గా ట్రైలర్‌ని రిలీజ్ చేసి, మూడో వారంలో సినిమాని రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్మాత రాజశేఖర్ మాట్లాడుతూ, 'మా చిత్ర ప్రమోషనల్ కంటెంట్‌కి వస్తోన్న రెస్పాన్స్ పట్ల చాలా హ్యాపీగా ఉన్నాం. ఫస్ట్‌సింగిల్‌ను దర్శకుడు బాబీ, టీజర్‌ను దర్శకుడు మారుతి విడుదల చేశారు. త్వరలో మరో సెలబ్రిటీ ట్రైలర్‌ను లాంచ్ చేయనున్నారు. అతి త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చెప్పారు.

భిన్న ప్రయోగాత్మక చిత్రం



బొమ్మకు శివ

"105 మినిట్స్' ఒక మంచి ప్రయోగాత్మక చిత్రం . ఈనెల 26న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా కచ్చితంగా అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉంది' అని నిర్మాత బొమ్మకు శివ అన్నారు. హన్సిక ప్రధాన పాత్రలో నటించిన చిత్రం '105 మినిట్స్'.

ఈ సినిమా విడుదల సందర్భంగా నిర్మాత బొమ్మకు శివ మీడియాతో మాట్లాడుతూ, 'దర్శకుడు రాజు దుస్సా నాతో ఒన్ ఇయర్ నుంచి ట్రావెల్ చేస్తున్నారు. ఈ కథ విన్నప్పటి నుంచి కథ మీద ఇంట్రెస్ట్ బాగా ఎక్కువైంది. ఫస్ట్ సినిమా చేస్తే ఈ కథతోనే చేయాలనుకున్నాను. మా కథ విని హన్సిక పాజిటివ్‌గా రియాక్ట్ అయి నటించడం హ్యాపీగా ఉంది. ఒక కొత్త జోనర్‌లో కొత్త ఎక్స్‌పెరిమెంటల్ మూవీతో రావాలనుకున్నాం. అందుకే '105 మినిట్స్' కథని ఎంచుకున్నాం. ఈ కథ విన్నప్పుడు సింగిల్ ఆర్టిస్ట్ సింగిల్ టేక్ అనే కాన్సెప్ట్ చాలా కొత్తగా అనిపించింది. అయితే సినిమా మొత్తం ఒకటే క్యారెక్టర్ కానీ ఇంకో వాయిస్ వినిపిస్తుంది ఆ వాయిస్ కూడా పాన్ ఇండియా లెవెల్‌లో ఉన్న యాక్టర్ హిందీలో మంచి నటుడు. ఆయన వాయిస్ వినిపిస్తూ ఉంటుంది. ఆయన ఎవరు అనేది సినిమాలో చూడాలి. మైత్రి వాళ్లకి సినిమా ఇచ్చాం. వాళ్ళు డిస్ట్రిబ్యూషన్ అండ్ రిలీజ్ గ్రాండ్‌గా ప్లాన్ చేశారు. దీన్ని తొలుత వరల్డ్ వైడ్ తెలుగులో రిలీజ్ చేస్తున్నాం. మంత్‌కి ఒక లాంగ్వేజ్ చొప్పున నెక్స్ట్ ఫైవ్ మంత్స్ పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ చేస్తాం. మా తొలి ప్రయత్నంగా చేసిన ఈ ప్రయోగాత్మక చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు.

వాస్తవ సంఘటనల ఆధారంగా..

సుహాస్ హీరోగా నటిస్తున్న సినిమా 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు'. ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. దుశ్యంత్ కటికినేని దర్శకుడు. ఈ సినిమా ఫిబ్రవరి 2న ప్రేక్షకుల ముందుకురానుంది.

ఈ నేపథ్యంలో నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ దుశ్యంత్ కటికనేని మాట్లాడుతూ, 'ఈ ట్రైలర్ మీకు బాగా నచ్చిందని మీ హ్యాపీనెస్, రెస్పాన్స్ చూస్తుంటే అర్థమవుతోంది. కొన్ని రియలిస్టిక్ ఇన్సిడెంట్స్ ఆధారంగా ఈ సినిమాను రూపొందించాం. లవ్ స్టోరీతో పాటు ఇంటెన్స్ డ్రామా ఉంటుంది. ఊరిలో జరిగే కథ కాబట్టి కులాల ప్రస్తావన ఉంటుంది. అయితే ఎవరినీ కించపరిచే అంశాలు మూవీలో ఉండవు' అని తెలిపారు.

'బేబి సినిమాకు "అంబాజీపేట మ్యారేజి బ్యాండు'తో పోలికలు పెట్టుకోవద్దు. ఇవి రెండు వేర్వేరు జోనర్ మూవీస్. ఏ మూవీ సక్సెస్ ఆ మూవీకే ఉంటుంది. మా ప్రతి సినిమాకు అల్లు అర్జున్ సపోర్ట్ ఉంటుంది. మా సంస్థలో చాలా మూవీస్ రాబోతున్నాయి. అరవింద్ పేరు నిలబెట్టేలా ప్రతి సినిమాకు కష్టపడతాం' అని నిర్మాత ధీరజ్ మొగిలినేని చెప్పారు. హీరో సుహాస్ మాట్లాడుతూ, 'ఇది నా కెరీర్‌లో ఎంతో స్పెషల్ మూవీ. రెండు సార్లు గుండు చేయించుకున్నా. బ్యాండ్ కొట్టడం నేర్చుకున్నా. కథ మీద నమ్మకంతోనే అంతగా కనెక్ట్ అయి వర్క్ చేశాం. సినిమా చూస్తున్నప్పుడు మీరు చాలా సందర్భాల్లో మీ లైఫ్‌లో జరిగిన సందర్భాలను రిలేట్ చేసుకుంటారు. సినిమా బాగా ఆదరిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.



దేశ సైనికులకు అంకితం



దేశ భక్తిని చాటే చిత్రంగా 'రామ్' (ర్యాపిడ్ యాక్షన్ మిషన్) రాబోతోంది. దీపిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఓఎస్ఎం విజన్‌తో కలిసి ప్రొడక్షన్ నెం.1గా ఈ సినిమాను రూపొందించారు. మిహిరామ్ వైనతేయ దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. ఆయనే ఈ మూవీకి కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్ కూడా అందించారు. దీపికాంజలి వడ్లమాని నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో సూర్య అయ్యలసోమయాజుల హీరోగా పరిచయం అవుతున్నారు. ధన్యా బాలకృష్ణ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రం రిపబ్లిక్ డే సందర్భంగా ఈనెల 26న విడుదల కాబోతోంది. మంగళవారం నిర్వహించిన ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న నిర్మాతలు వివేక్ కూచిభొట్ల, నిర్మాత బెక్కెం వేణు గోపాల్ చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు. హీరో సూర్య అయ్యలసోమయాజుల మాట్లాడుతూ, 'రామ్ అంటే భక్తి సినిమా కాదు. దేశ భక్తి సినిమా. ప్రతీ డైలాగ్ తూటాలా ఉంటుంది. క్లైమాక్స్ రోమాలు నిక్క బొడుచుకునేలా ఉంటుంది' అని అన్నారు. 'చాలా రోజుల తరువాత దేశ భక్తిని చాటే చిత్రంలో నటించాను' అని సాయి కుమార్ చెప్పారు.

దర్శకుడు మిహిరాం మాట్లాడుతూ, 'దేశ భక్తిని చాటి చెప్పే చిత్రమే కానీ.. బోర్డర్‌లో ఉండే సైనికుల గురించి చెప్పేది కాదు. దేశసరిహద్దు లోపల టెర్రర్ అటాక్ బారి నుంచి మనల్ని కాపాడే అన్ సంగ్ హీరోల గురించి చూపించాను' అని తెలిపారు.

నిర్మాత దీపికాంజలి మాట్లాడుతూ, 'ఈ సినిమాకు తెగే ప్రతీ టికెట్‌లో రూ.5/- లు నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు ఇస్తాం. మన దేశ సైనికులకు ఈ సినిమాను అంకితం చేస్తున్నాం' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

రౌండ్ టేబుల్ సమావేశానికి రావాలి

- అన్ని పార్టీలకు భారత్ జాగృతి ఆహ్వానం
- అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుపై
- 26న రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలన్న అంశంపై ఈ నెల 26న భారత్ జాగృతి ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్‌లోని ఖాజా మాన్షన్‌లో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశానికి రావాల్సిందిగా ఆయా రాజకీయ పార్టీలను జాగృతి నాయకులు ఆహ్వానించారు. భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో జరగనున్న రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనాల్సిందిగా కోరుతూ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌తో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులకు జాగృతి నేతలు ఆహ్వానాన్ని అందించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, ప్రొఫెసర్లు కూడా పాల్గొననున్నారు.

28న మధ్య ప్రదేశ్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

ఓబీసీ ఫ్రంట్ చేపట్టబోయే "పేడిత్ అధికార్ యాత్ర"ను ఎమ్మెల్సీ కవిత ప్రారంభించనున్నారు. ఈ నెల 28వ తేదీన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనున్నారు. మధ్యప్రదేశ్ ఓబీసీ హక్కుల ఫ్రంట్ ఆధ్వర్యంలో జరగబోయే యాత్రకు ఆమె ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఫ్రంట్ వ్యవస్థాపకులు, ప్రముఖ బీసీ నాయకుడు దామోదర్ సింగ్ యాదవ్ చేపట్టబోయే "పేడిత్ అధికార్ యాత్ర"ను ఆ రాష్ట్రంలోని దాతియా పట్టణంలో ఎమ్మెల్సీ కవిత ప్రారంభిస్తారు. ఓబీసీ హక్కుల కోసం పోరాటం చేస్తున్న దామోదర్ సింగ్ యాదవ్‌కు మద్దతుగా ఎమ్మెల్సీ కవిత అక్కడి ప్రజానికాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనేక సంవత్సరాలుగా ఓబీసీల హక్కులు, డిమాండ్ల సాధన కోసం మధ్యప్రదేశ్ దామోదర్ సింగ్ యాదవ్ పోరాడుతున్నారు.

ఈబేలో వెయ్యి మందిపై వేటు

న్యూఢిల్లీ : ఇ- కామర్స్ సంస్థ ఈబేలో 1000 మంది ఉద్యోగులను ఇంటికి పంపించనుంది. పొదుపు చర్యల్లో భాగంగా సంస్థలోని 9 శాతం ఉద్యోగులపై వేటు వేయాలని నిర్ణయించింది. ఈ గ్లోబల్ కంపెనీ గడిచిన త్రైమాసికంలో భారీ లాభాలను ఆర్జించినప్పటికీ.. సిబ్బందికి ఉద్వాసన పలకడం గమనార్హం. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 130 కోట్ల డాలర్లు (దాదాపు రూ.10వేల కోట్ల) లాభాలను సాధించింది. కంపెనీలో పనిచేసే మొత్తం ఉద్యోగులు, ఖర్చులు తమ వ్యాపార పెరుగుదల కంటే అధికంగా ఉన్నాయని ఈబే సిఇఒ జేమీ లనోన్ తెలిపారు. ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమ కార్యకలాపాల్లో సంస్థాగత మార్పులు చేపట్టాలని నిర్దేశించిందీతో ప్రపచంవ్యాప్తంగా కస్టమర్లకు మెరుగైన సేవలు అందించే క్రమంలో సంస్థాగత మార్పులు చేపట్టామని నిర్దేశించుకున్నామన్నారు. ఇటీవల కాలంలో ఉద్యోగాల తొలగింపు వార్తలు సాధారమయ్యాయి. అమెరికా టెక్ కంపెనీలు మెటా, ట్విటర్, గూగుల్ వంటివి ఉద్యోగులను పెద్ద సంఖ్యలో తొలగిస్తున్న విషయం తెలిసిందే. వెయ్యి మందిని తొలగిస్తున్నట్లు ఈ నెలలోనే గూగుల్ ప్రకటించింది. రాబోయే నెలల్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగులకు ఉద్వాసనపలికే అవకాశం ఉందని ఇయానోన్ పేర్కొన్నారు.

ఎయిరిండియాకు రూ.కోటి జరిమానా

న్యూఢిల్లీ : టాటా గ్రూపునకు చెందిన ఎయిరిండియాకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) భారీ షాక్ ఇచ్చింది. భద్రతాపరమైన నిబంధనలు పాటించనందున రూ.1.10 కోట్ల జరిమానా విధించింది. సుదూర ప్రాంతాలు, కీలక మార్గాల్లో ప్రయాణించే ఎయిరిండియా విమానాల్లో భద్రతాపరమైన నిబంధనలు పాటించడం లేదని సంస్థ ఉద్యోగి ఒకరు డిజిసిఎకు రిపోర్ట్ చేశారు. లీజుకు తీసుకున్న విమానాల నిర్వహణ కూడా సరిగా చేపట్టడం లేదని డిజిసిఎ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై విచారించిన డిజిసిఎ దర్యాప్తులో నిర్ధారించి... జరిమానా విధించడంతో పాటు షోకాజ్ నోటీసును జారీ చేసింది.

అమెజాన్‌కు ఫ్రాన్స్ షాక్

పారిస్ : ఉద్యోగులపై మితిమీరిన నిఘా ఉంచిందనే ఆరోపణలపై అమెజాన్‌కు ఫ్రాన్స్ డేటా ప్రొటెక్షన్ ఏజెన్సీ భారీ జరిమానా విధించింది. 32 మిలియన్ యూరోలు (సుమారు రూ.290 కోట్లు) చెల్లించాలని ఆదేశించింది. యూరోపియన్ యూనియన్ జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ ప్రకారం ఉద్యోగుల వ్యక్తిగత డేటా సేకరణ, వినియోగంపై అక్కడి రెగ్యులేటరీల అనుమతి తప్పనిసరి. నిబంధనలకు విరుద్ధంగా అమెజాన్ డేటాను సేకరించినట్లు దర్యాప్తులో తేలడంతో జరిమానా విధించింది. ఫ్రాన్స్‌లో అమెజాన్‌కు దాదాపు 20 వేల మంది పని చేస్తున్నారు.

ఢిల్లీలో కార్‌గేటెడ్ ఎక్స్‌పో

న్యూఢిల్లీ : భారతదేశంలోని అతిపెద్ద కారుగేటేడ్ ప్యాకేజింగ్ ఎక్స్‌పోను న్యూ ఢిల్లీలో మార్చి 7-9 తేదిల్లో నిర్వహించనున్నారు. దీన్ని ఇండియన్ పేపర్ కారుగేటేడ్ అండ్ ప్యాకేజింగ్ మెషినరీ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐసిపిఎంఎ), ఫ్యూచరెక్స్ గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్నాయి. కారుగేటేడ్ ప్యాకేజింగ్ మెషినరీ రంగంలో ప్రముఖ తయారీదారులు తమ తాజా ఉత్పత్తులను, అత్యాధునిక యంత్రాలను ప్రత్యక్ష ప్రదర్శనలలో ప్రదర్శించనున్నారని ఐసిపిఎంఎ ప్రెసిడెంట్ హితేష్ నాగ్‌పాల్ తెలిపారు.

నిధుల సమీకరణపై సలాసర్ టెక్నో దృష్టి

హైదరాబాద్: వ్యాపార వృద్ధిని వేగవంతం చేసేందుకు నిధుల సమీకరణపై దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు సలాసర్ టెక్నో ఇంజనీరింగ్ లిమిటెడ్ పేర్కొంది. ఈక్విటీ షేర్లు, కన్వర్టబుల్ లేదా నాన్-కన్వర్టబుల్ సెక్యూరిటీలు, డెట్ సెక్యూరిటీలతో సహా ఇతర మార్గాల ద్వారా నిధులు పొందాలని యోచిస్తున్నట్లు పేర్కొంది. ఇందుకోసం రెగ్యులేటరీ, చట్టాలకు లోబడి అనుమతించిన మార్గాలను అనుసరించనున్నట్లు తెలిపింది.

మార్చిలో క్రెడాయ్ ప్రాపర్టీ షో

హైదరాబాద్‌లో రియాల్టీకి డోకా లేదు

వచ్చే రెండేళ్లలో కొత్తగా 1.3 లక్షల నివాసాలు

క్రెడాయ్ ప్రతినిధుల వెల్లడి

నవతెలంగాణ - బిజినెస్ బ్యూరో

వచ్చే నెలల్లో పెద్ద ఎత్తున ప్రాపర్టీ షోను నిర్వహించడానికి క్రెడాయ్ నిర్ణయించింది. మార్చి 8 నుంచి 10వ తేది వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2024ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. ఒకే చోట నగరంలోని అత్యధిక సంఖ్యలో బిల్డర్ల వద్ద ఉత్తమమైన నివాస గృహాలను ఎంచుకోవడానికి ఈ 13వ ఎడిషన్ ప్రాపర్టీ షోలో వీలుంటుదని తెలిపాయి. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ ప్రెసిడెంట్ ఎలెక్ట్ వి రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బి జగన్నాథ రావు, ప్రాపర్టీ షో కన్వీనర్ కొత్తపల్లి రాంబాబు, ఇతర సీనియర్లతో కలిసి మాట్లాడారు. "గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, కోకాపేట్, పుప్పాలగూడ, నార్సింగి, తెల్లాపూర్, కొంపల్లి, శామీర్‌పేట్ వంటి కొన్ని సూక్ష్మ మార్కెట్లు గణనీయమైన వృద్ధిని సాధిస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ దేశంలోని రియల్ ఎస్టేట్ పెట్టుబడులలో అత్యుత్తమ రిటర్న్‌లను అందిస్తోంది. ఇక్కడ ఇల్లు కొనుగోలు చేయడానికి ఇది ఉత్తమమైన మార్గం. ఇక్కడ గృహ కొనుగోలుదారులు తమ అవసరాలు, ఎంచుకున్న ప్రదేశం, బడ్జెట్ ఆధారంగా తమ కలల ఇంటిని కనుగొనగలిగే అవకాశం ఉంది. ఇక్కడ, కొనుగోలుదారులు నేరుగా డెవలపర్‌లు మరియు బిల్డర్‌లను కలుసుకోవచ్చు. నగరం అంతటా జరుగుతున్న అభివృద్ధి, పరిశ్రమల అభివద్ధి, హౌసింగ్ , కమర్షియల్ రియల్ ఎస్టేట్ కోసం డిమాండ్ దృష్ట్యా అత్యంత విశ్వసనీయమైన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టలపై దష్టి సారించి ప్రాపర్టీ షోను రూపొందించాము." అని వారు తెలిపారు.

ఏడాదికేడాదితో పోల్చితే నవంబర్ 2023లో ప్రాపర్టీ డీల్‌లలో 25 శాతం పెరుగుదల ఉందని వి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఆ నెలలో 6,268 ఆస్తి ఒప్పందాలు జరిగాయని.. ఇది గణనీయమైన స్టాంప్ డ్యూటీ ఆదాయానికి తోడ్పడిందని.. ఈ ఆస్తుల మొత్తం విలువ ఆకట్టుకునే రీతిలో రూ. 3.741 కోట్లు కు చేరుకుందన్నారు. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు డోకా లేదన్నారు. పెట్టుబడిపై ఆశాజనకమైన రాబడి పెరుగుతోందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో నగరంలో వృద్ధి జోరు కొనసాగుతుందని, కొత్త ప్రభుత్వం రూ. 40,000 కోట్లకు పైగా తాజా పెట్టుబడులను ఆకర్షించిందన్నారు.

రైతులకు బీజేపీ ద్రోహం

- రూ.లక్ష కోట్లు వ్యవసాయ నిధులు వెనక్కి పంపటంపై ఎస్‌కేఎం ఆగ్రహం
- మోడీ పాలనలో 1,00,474 మంది రైతులు ఆత్మహత్య
- కార్పొరేట్లకు రూ.14.56 లక్షల కోట్లు మాఫీ
- బీజేపీని శిక్షించాలని పిలుపు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రూ.లక్ష కోట్ల నిధులను వెనక్కి (సరెండర్) పంపినందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖపై సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆగ్రహం వ్యక్తంచేసింది. బీజేపీని 'శిక్షించాలి' అని ప్రజలకు పిలుపునిచ్చింది. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మంత్రిత్వ శాఖకు కేటాయించిన నిధులను సరెండర్ చేయడంతో రైతులకు ద్రోహం చేసిందని విమర్శించింది. ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం 2014-2022లో లక్ష మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపింది. ఈ మేరకు ఎస్‌కేఎం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. 2022-23 సంవత్సరానికి సంబంధించి అకౌంట్స్ ఎట్ ఎ గ్లాన్స్ అనే శీర్షికతో కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన నివేదికలో వ్యవసాయ మంత్రిత్వ శాఖ 2018-19 నుంచి గత ఐదేండ్లలో రూ.1,05,543.71 కోట్లు సరెండర్ చేసిందని వెల్లడించింది. పేర్కొన్న నివేదిక ప్రకారం, 2018-19లో వ్యవసాయ మంత్రిత్వ శాఖకు మొత్తం కేటాయింపులు రూ.54 వేల కోట్లు. ఆ ఏడాది రూ.21,043.75 కోట్లు సరెండర్ చేసింది. 2019-20లో రూ.34,517.7 కోట్లు, 2020-21లో రూ.23,824.53 కోట్లు, 2021-22లో రూ.5,152.6 కోట్లు, 2022-23లో రూ.21,005.13 కోట్లు సరెండర్ చేసింది" అని తెలిపింది. వ్యవసాయం, పశుసంవర్ధక, ఆహార ప్రాసెసింగ్‌పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా అటువంటి నిధుల సరెండర్ ప్రభావం ఈశాన్య రాష్ట్రాలు, షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక, షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళికపై ప్రతికూల ప్రభావం చూపుతుందని సూచించిందని తెలిపింది.

కార్పొరేట్లకు రూ.14.56 లక్షల కోట్లు మాఫీ, రైతుకు ఒక్క రూపాయి కూడా మాఫీ లేదు

'2014 లోక్‌సభ ఎన్నికల్లో రైతులకు రుణభారం నుంచి విముక్తి కల్పిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. మోడీ ప్రభుత్వం గత పదేండ్ల కాలంలో పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థల బకాయిలను రూ.14.56 లక్షల కోట్లు మాఫీ చేసింది. కానీ రైతు రుణంలో ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదు' అని పేర్కొంది.

మోడీ పాలనలో 1,00,474 మంది రైతులు ఆత్మహత్య

'నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) నివేదిక ప్రకారం నరేంద్ర మోడీ పాలన (2014-2022)లో 1,00,474 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మోడీ ప్రభుత్వానికి అప్పజెప్పిన సొమ్మును రైతుల కోసం వినియోగించి ఉంటే చాలా మంది ప్రాణాలు కాపాడి ఉండేవారు' అని పేర్కొంది.

వ్యవసాయాన్ని కార్పొరేట్‌లకు అప్పగించడమే అసలు ఉద్దేశం

'లాభసాటి ధరలు, వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి, నీటిపారుదల విస్తరణ, పరిశోధన, మద్దతు ధర కోసం కేటాయింపులను పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కానీ కేంద్రం అందుకు విరుద్ధంగా చేసిన అరకొర కేటాయింపుల్లో కూడా సగం నిధులు వెనక్కి తీసుకుంటోంది. వ్యవసాయాన్ని కార్పొరేట్‌లకు అప్పగించడమే దీని వెనుక ఉన్న అసలు ఉద్దేశం" అని విమర్శించింది. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్పొరేట్ దోపిడీని అంతం చేయడానికి, వ్యవసాయాన్ని రక్షించడానికి, దేశాన్ని రక్షించడానికి పోరాటానికి మద్దతు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

డీఎస్సీ అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయండి

- మంత్రి శ్రీధర్‌బాబుకు డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ అనుబంధ నోటిఫికేషన్‌ను వెంటనే జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంత్రి శ్రీధర్‌బాబును బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వం 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిందని గుర్తు చేశారు. మరో 15 వేల ఉపాధ్యాయ పోస్టులను కలిపి అనుబంధ నోటిఫికేషన్‌ను ప్రకటించాలని కోరారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చేలోపు నోటిఫికేషన్‌ను ఇవ్వాలనీ, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియతో ముడిపెట్టకుండా చూడాలని తెలిపారు. ఆన్‌లైన్ విధానంలో కాకుండా ఆఫ్‌లైన్‌లో రాతపరీక్షలను నిర్వహించాలని సూచించారు. గతంలో దరఖాస్తు చేయని మరోసారి అవకాశం కల్పించాలని తెలిపారు. త్వరలోనే డీఎస్సీపై నిర్ణయం వెలువడుతుందని మంత్రి సమాధానమిచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం నాయకులు హరీశ్, శ్రీనునాయక్, కోటేశ్, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఇర్ఫాన్, స్వప్న, కవిత తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి 18 ఏండ్ల బాలికలకు రక్తపరీక్షలు

- అవసరమైన వారందరికీ మందుల అందజేత : మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లో 13 ఏండ్ల నుంచి 18 ఏండ్ల మధ్య వయస్సు కలిగిన బాలికలందరికీ రక్తపరీక్షలు నిర్వహిస్తామనీ, వారిలో రక్తహీనత కలిగిన వారికి మందులను అందజేస్తామని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో అనీమియా ముక్త్ భారత్ (రక్తహీనత లేని భారతదేశం) ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రితో పాటు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ వెంకటి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో 51 వేల మందిలో రక్తహీనత ఉందనీ, దాన్ని వచ్చే ఏడాదికి 20 వేలకు తగ్గించే లక్ష్యం పెట్టుకున్నట్టు తెలిపారు.

పంచాయతీ ఎన్నికల్లోపు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

- మంత్రి పొన్నంకు ప్రజా తెలంగాణ నేతల వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కుల గణన నిర్ణీత సమయంలోపు పూర్తి చేసి పంచాయతీ ఎన్నికల్లోపు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రజా తెలంగాణ నేతలు విజ్ఞప్తి చేశారు. బుధవారం సోమాజిగూడ లోని మంత్రి నివాసం లో ఆయనను కలిసి వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన బీసీ డిక్లరేషన్ ని అమలు చేయాలని పేర్కొన్నారు. బీసీ సబ్ ప్లాన్ ను ప్రకటించిన విధంగా రూ.20 వేల కోట్లతో 2024 - 25 బడ్జెట్ లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో ప్రజా తెలంగాణ నేతలు ప్రొఫెసర్లు సింహాద్రి, మురళి మనోహర్ , తిరుమలి , సమ్మయ్య ఉన్నారు.

ఇథనాల్ పరిశ్రమ పనుల అడ్డగింత

- రాజీవ్ రహదారిపై గుగ్గిల్ల గ్రామస్తుల రాస్తారోకో

నవతెలంగాణ-బెజ్జంకి

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిల్ల గ్రామ శివారులో జరుగుతున్న ఇథనాల్ పరిశ్రమ పనులను బుధవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. విద్యుత్ సరఫరా కోసం నిర్మించ తలపెట్టిన దిమ్మ నిర్మాణాలు అడ్డుకొని నిర్మాణ సామగ్రిని ట్రాక్టర్‌లో తరలించుకుపోయారు. అనంతరం ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ అనుమతులను ప్రభుత్వం రద్దు చేయాలనే డిమాండ్‌తో బెజ్జంకి క్రాసింగ్ గ్రామ స్టేజ్ వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులతో మాట్లాడి విరమింపజేశారు.

మతరాజకీయాలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

- ఎంసీపీఐ(యూ) ప్రధాన కార్యదర్శి : మద్దికాయల అశోక్ ఓంకార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతరాజకీయాలు చేస్తున్నదని ఎంసీపీఐ(యూ) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ విమర్శించారు. మత రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి ఓంకార్ భవన్ ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా కార్పొరేట్, పెట్టుబడిదారీ ఆర్థిక విధానాలతోపాటు మతోన్మాద విధానాలను బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్నదని చెప్పారు. ప్రజలపై ఆర్థిక భారాలను మోపుతూ మూఢ విశ్వాసాలతో ప్రజలను మానసిక వికలాంగులను చేస్తున్నదని విమర్శించారు. మతం అంటే వ్యక్తిగత విశ్వాసం అనే దాన్నుంచి మతం అంటే రాజకీయం అనే స్థాయికి బీజేపీ ఎదిగిందని అన్నారు. దీంతో ప్రజాస్వామ్యానికి, లౌకికవాదానికి ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో విధి విధానాలను చర్చించేందుకు వచ్చేనెల రెండు నుంచి ఐదు వరకు తమిళనాడులోని కన్యాకుమారిలో ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సమావేశాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ మతోన్మాద, ఫాసిస్టు విధానాలపై ఈనెల 30న రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేస్తామని చెప్పారు. వచ్చేనెల 14న తాంద్ర కుమార్ ద్వితీయ వర్ధంతిని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. అదేనెల 16న గ్రామీణ బంద్ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. జబ్బర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వల్లేపు ఉపేందర్‌రెడ్డి, వనం సుధాకర్, వస్కుల మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

'రెరా'ను మరింత విస్తృతం చేయాలి

- హిమాచల్ ప్రదేశ్ చైర్మెన్ శ్రీకాంత్ బాల్ది

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



రియల్ ఎస్టేట్ రంగాన్ని క్రమబద్ధీకరించడంతోపాటు పారదర్శకత, జవాబుదారితనం కల్పిస్తూ, మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని హిమాచల్ ప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటి చైర్మెన్ డాక్టర్ శ్రీకాంత్ బాల్ది అన్నారు. తెలంగాణలో అత్యంత వేగంగా, సమర్థవంతంగా ఈ చట్టం అమలవుతున్నదని ప్రశంసించారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా బుధవారంనాడాయన తెలంగాణ 'రెరా' కార్యాలయాన్ని సందర్శించారు. టీఎస్ రెరా చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ ఆయనకు స్వాగతం పలికి, పలు అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రెరా అమలు, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్, ఏజెంట్స్ రిజిస్ట్రేషన్, నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమాలను ఆయన హిమాచల్ ప్రదేశ్ రెరా చైర్మెన్‌కు వివరించారు. ఇరు రాష్ట్రాల్లో రెరా అమలు అనుభవాలను పంచుకున్నారు. తెలంగాణలో మధ్యవర్తిత్వం, రాజీమార్గం ద్వారా ఫిర్యాదుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను శ్రీకాంత్ బాల్ది ప్రసంసించారు. రాష్ట్రంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, మౌలికవసరులు పెద్దఎత్తున ఉన్నాయనీ, 'రెరా' దాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. క్రెడాయ్, నారెడ్కో, హెచ్‌ఆర్‌ఏ భాగస్వామ్యంతో నిర్వహించిన అవగాహనా కార్యక్రమాల వివరాలను ఈ సందర్భంగా సత్యనారాయణ వివరించారు. హైదరాబాద్‌తో పాటు కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం తదితర నగరాల్లో కార్యకలాపాలను విస్తరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెరా సభ్యులు కే శ్రీనివాసరావు, అధికారులు లతీఫ్ ఉల్-రెహమాన్, సత్తయ్య, రవీందర్, అంజయ్య, జగదీష్, లీగల్ అధికారులు మనిశ్విని, సౌజన్య, నవీన్ కుమార్, పరిపాలనాధికారి గంగాధర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఐఓసీకి అదిరిపోయే లాభాలు

క్యూ3లో రూ.8,063 కోట్లు

న్యూఢిల్లీ : ప్రముఖ చమురు కంపెనీ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) అత్యంత ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన తృతీయ త్రైమాసికం (క్యూ3)లో రూ.8,063.39 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.448 కోట్ల లాభాలు నమోదు చేసింది. దీంతో పోల్చితే అత్యంత ప్రగతిని కనబర్చింది. అంతర్జాతీయ మార్కెట్‌లో తగ్గిన చమురు ధరలకు తోడు మార్కెటింగ్ మార్జిన్లు పెరగడం ఐఒసికి కలిసి వచ్చింది. క్రితం క్యూ3లో కంపెనీ రెవెన్యూ స్వల్పంగా రూ.2.24 లక్షల కోట్లకు తగ్గింది. 2022-23 ఇదే డిసెంబర్ త్రైమాసికంలో రూ.2.29 లక్షల కోట్ల రెవెన్యూ ప్రకటించింది.

2023-24 ఏప్రిల్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన కాలంలో ఐఒసి నికర లాభాలు రూ.34,781 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో ఏకంగా రూ.1,817 కోట్ల నష్టాలు చవి చూసింది. 2021-22 తర్వాత తొలిసారి తొమ్మిది నెలల ఫలితాల్లో అత్యధిక నికర లాభాలు సాధించినట్లయ్యింది. గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో 2.33 కోట్ల టన్నుల పెట్రోలియం ఉత్పత్తులను ఐఒసి విక్రయించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో 1.82 కోట్ల టన్నుల ఉత్పత్తుల అమ్మకాలు నమోదు చేసింది. క్యూ3లో ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు సాధించడంతో బుధవారం బిఎస్ఇలో ఐఒసి షేర్ 4.46 శాతం పెరిగి రూ.145.20 వద్ద ముగిసింది.

నిరాశపర్చిన టెక్ మహీంద్రా

ప్రముఖ ఐటీ కంపెనీ టెక్ మహీంద్రా లాభాలు భారీగా తగ్గాయి. 2023-24 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం(క్యూ)లో 60 శాతం పతనంతో రూ.510 కోట్ల లాభాలతో సరిపెట్టుకుంది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.1,296 కోట్ల లాభాలు సాధించింది. ఇదే సమయంలో రూ.13,734 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ3లో 4.6 శాతం తగ్గి రూ.13,101 కోట్లుగా చోటు చేసుకుంది. బిఎస్ఇలో టెక్ మహీంద్రా షేర్ 3.09 శాతం తగ్గి రూ.1,407.75 వద్ద ముగిసింది.

కెనరా బ్యాంక్ లాభాల్లో 27శాతం వృద్ధి

ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్ 2023 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 26.86 శాతం వృద్ధితో రూ.3,656 కోట్ల నికర లాభాలు సాధించింది. ముఖ్యంగా రుణాల జారీలో పెరుగుదల ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలకు దోహదం చేసింది. గడిచిన త్రైమాసికంలో కంపెనీ నికర వడ్డీ ఆదాయం 9.5 శాతం పెరిగి రూ.9,417 కోట్లకు చేరింది. అదే సమయంలో ఇతర ఆదాయాలు 7.75 శాతం వృద్ధితో రూ.4,295 కోట్లుగా నమోదయ్యింది. దేశీయ డిపాజిట్లు 8.07 శాతం పెరిగి రూ.11.67 లక్షల కోట్లకు చేరగా.. రుణాల జారీ 12.56 శాతం వృద్ధితో రూ.9 లక్షల కోట్లుగా నమోదయ్యింది. 2023 డిసెంబర్ ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 4.39 శాతానికి తగ్గాయి. ఇవి 2022 డిసెంబర్ నాటికి 5 శాతంగా ఉన్నాయి. నికర నిర్థక ఆస్తులు 1.96 శాతం నుంచి 1.32 శాతానికి తగ్గాయి.

బజాజ్ ఆటో రెవెన్యూ రూ.12,114 కోట్లు

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ బజాజ్ ఆటో 2023-24 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 30 శాతం వృద్ధితో రూ.12,114 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.9,315 కోట్ల రెవెన్యూ ప్రకటించింది. ఇదే సమయంలో 1,491 కోట్లుగా ఉన్న నికర లాభాలు.. గడిచిన క్యూ3లో 37 శాతం వృద్ధితో రూ.2,042 కోట్ల లాభాలు సాధించింది. పండగ సీజన్ అమ్మకాలకు తోడు ఎగుమతుల్లోనూ రాణించడంతో మెరుగైన ఫలితాలు సాధించినట్లు ఆ కంపెనీ తెలిపింది.

కార్మిక కష్టంపై దళారీ కన్ను..!

పైసలిస్తేనే ఫైళ్లు ముందుకు..

- లేబర్ ఆఫీసుల్లో తీరని జాప్యం
- యాక్సిడెంట్ కేసుకు రూ.2 లక్షల వసూళ్లు?
- కార్మిక సంక్షేమ బోర్డు రద్దు ఫలితమే..!

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కార్మికుల కష్టంపై 'దళారీ' కన్నుపడింది. కార్మిక శాఖ పరిధిలో శ్రమజీవులకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ వెసులుబాట్లను కల్పిస్తోంది. సహజ మరణం, ప్రమాద మరణం, చనిపోతే దహన ఖర్చులు, ప్రసూతి సహాయం, కూతురికి వివాహ కానుక, వికలాంగుల ఉపశమనం, ఆస్పత్రి ఖర్చులు.. ఇలా రకరకాల సౌకర్యాలను కార్మికులు పొందుతున్నారు. అయితే వీటిలో ఏది కావాలన్నా దళారీని ఆశ్రయిస్తేనే పనయ్యే పరిస్థితి ఉంది. 2014 సెప్టెంబర్‌లో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటైంది. తెలంగాణ బిల్డింగ్, ఇతర నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటైన ఈ బోర్డులో కార్మిక సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఉండేవారు. ఈ బోర్డు నాడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా 8.85 లక్షల కార్మికులను లబ్దిదారులుగా నమోదు చేసింది. 2018లో కార్మిక సంఘాల ప్రతినిధులను ఈ బోర్డు నుంచి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తొలగించింది. అంతే నాటి నుంచి అధికారులు, దళారీలతో కలిసి ఆడిందే ఆట.. అన్నట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. దళారీలు తెచ్చిన ఫైళ్లకు వెంటనే మోక్షం లభిస్తున్నా.. నేరుగా వచ్చిన ఫైళ్లను ఏండ్ల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారని బాధితులు అంటున్నారు. మూడు, నాలుగేండ్ల క్రితం నాటి క్లెయిమ్‌లు కూడా ఇంకా క్లియర్ కానివి ఉన్నాయంటే అతిశయోక్తి కాదు.



. ఏండ్ల తరబడి పెండింగ్..

జిల్లాల్లోని సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయాల్లో ఏండ్ల తరబడి ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. క్లియరయిన ఫైళ్ల వివరాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపుతున్న అధికారులు పెండింగ్ ఫైళ్ల విషయాన్ని మాత్రం గోప్యంగా ఉంచుతున్నారు. ఏ కారణంతో ఫైళ్లు పెండింగ్‌లో ఉంచారో.. చూపించకుండా రోజుల తరబడి కార్మికశాఖ కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం పరిపాటైంది. అదే దళారీలను వెంట తీసుకెళ్తే వెంటనే ఫైళ్లు క్లియర్ అవుతుండటం గమనార్హం. కార్మిక సంఘాల అంచనా ప్రకారం ఖమ్మం జిల్లాలో ఖమ్మం-1, 2, మధిర, సత్తుపల్లి సర్కిళ్లలో సుమారు 4వేలకు పైగా ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఖమ్మంలో అత్యధికంగా 2500, మధిరలో 1500 వరకు వివిధ కేటగిరీల ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని కార్మిక ప్రతినిధులు అంటున్నారు

ముట్ట చెప్పితేనే ముందుకు..

ఖమ్మం జిల్లాలో గతేడాది మొత్తమ్మీద 5,109 ఫైళ్లు క్లియరయ్యాయి. వీటిలో వివాహ కానుకల క్లెయిమ్‌లు 1158, ప్రసూతి ప్రయోజనాలు 3058, సాధారణ మరణాల ఉపశమనం 817, ప్రమాద మరణాలు 61, శాశ్వత వైకల్యం 8, డిస్ట్రెస్ రిలీఫ్ 7 ఫైళ్ల చొప్పున క్లియర్ అయ్యాయి. వీటిలో అధికం దళారీల ప్రమేయంతోనే ముందుకు కదిలినట్టు ఆరోపణలున్నాయి. దళారీలు నేరుగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ (ఏఎల్‌వో)లకే ముడుపులు ముట్టజెప్పి పనులు చేయిస్తున్నారని కార్మిక ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ప్రమాద మరణాలకు రూ.6.30 లక్షల ఆర్థిక సహాయం లభిస్తుండగా దీనిలో సుమారు రూ.2 లక్షలు, సాధారణ మరణానికి లభించే రూ.1.30 లక్షల్లో రూ.30వేలు, ప్రసూతి, వివాహ కానుకల కింద లభించే బెనిఫిట్స్‌లో రూ.5వేల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. గతంలో ఖమ్మం జిల్లా కార్మిక విభాగంలో పనిచేసిన జూనియర్ అసిస్టెంట్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన దాఖలాలూ ఉన్నాయి. వరంగల్ జిల్లా సహాయ కార్మిక కమిషనర్ రమేష్‌బాబు ఖమ్మం జిల్లాకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఇతర బాధ్యతలు ఉండటంతో ఆయన నెలలో రెండు, మూడు సార్లు మాత్రమే జిల్లాకు వస్తున్నారు. దాంతో ఇక్కడ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. డీసీఎల్ వచ్చినప్పుడు పెండింగ్ ఫైళ్లపై కార్మిక ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. వారంలో క్లియర్ చేస్తామని ఆయన చెబుతున్నారే తప్ప పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు ఉండటం లేదని కార్మిక సంఘాల ఆరోపణ. 2020-21 నాటి ఫైళ్లను కూడా ఎలాంటి రిమార్క్స్ చెప్పకుండా పెండింగ్‌లో ఉంచారని అంటున్నారు.

పైసలు ఇవ్వకపోతే కొర్రీలు.. - ముదాం శ్రీనివాస్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ఖమ్మం జిల్లా కార్యదర్శి (సీఐటీయూ)

కార్మిక శాఖ కార్యాలయంలో పైసలు ఇవ్వకపోతే ఫైల్ కదిలేలా లేదు. రకరకాల కొర్రీలు పెట్టి బాధితులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. నిర్మాణ రంగ కార్మికులు సిమెంట్, మట్టి పనులు చేస్తుండటంతో బొటన వేలు రేఖలు చెరుగుతున్నాయి. దీన్ని కూడా సాకుగా చూపుతున్నారు. ప్రత్యామ్నాయంగా ఐరీష్ కెమెరా ఏర్పాటు చేయాలి. కార్మిక సంక్షేమ బోర్డులో కార్మిక ప్రతినిధులకు చోటు కల్పించాలి. శాశ్వత జిల్లా అధికారిని కేటాయించాలి. దళారీల నియంత్రణకు నిఘా ఏర్పాటు చేయాలి. కార్మిక శాఖలో అవినీతికి చేతులు చాస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటేనే బాధితులకు న్యాయం జరుగుతుంది. పెండింగ్ ఫైళ్ల వివరాలను బయటకు వెల్లడించి, వాటిని వెంటనే క్లియర్ చేయాలి. చిన్నచిన్న రిమార్క్స్ ఉంటే వాటిని సరిచేసుకునే వెసులుబాటు కల్పించి, కార్మికులు, కుటుంబాలకు రావాల్సిన బెనిఫిట్స్‌లో కమీషన్ల పేరుతో ఎలాంటి కోతలు పెట్టకుండా చూడాలి.